నవచేతన పబ్లిషింగ్ హౌస్
దశాబ్దకాలం వెదజల్లిన విజ్ఞానం, సాహిత్యం
2015
11
Anniversary
NBH
www.navachethanabooks.in
Navachethana Vignana Samithi
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ(నాగోల్), హైదరాబాద్-68. ఫోన్:040-29884453/54

www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★★★

బాస్మతి ధరలు 'ఢమాల్'
05
అందరి దృష్టి ముంబయిపైనే

సంపుటి 09, సంచిక: 47 | బుధవారం | 14-01-2026 | ఖమ్మం
Published from: **Khammam, Hyderabad, Karimnagar, Mahabubnagar**
పేజీలు: 12+8 | వెల రూ. 5.00

## గ్రామ పంచాయతీలకు రూ.277 కోట్లు విడుదల



ప్రజాపక్షం/హైదరాబాద్

గ్రామపంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లకు రాష్ట్ర ప్రభుత్వం తరపున శుభాకాంక్షలు తెలియజేస్తూ రూ. 277 కోట్ల నిధుల విడుదలకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఆర్థిక శాఖ అధికారులు పంచాయతీలకు రూ.277 కోట్ల నిధులను వెంటనే విడుదల చేశారు. ప్రజాభవన్‌లో మంగళవారం ఆర్థిక శాఖ అధికారుల ముఖ్యసమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆర్థికశాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సర్పంచ్‌లకు, వార్డు మెంబర్లకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.




05

### ఇకపై 10 నిమిషాల్లో డెలివరీ లేదు

కేంద్రం జోక్యంతో వెనక్కి తగ్గిన ఈ–కామర్స్ సంస్థలు




18వ సిపిఐ శతాబ్ది ఉత్సవ ముగింపు సభ

03

### బహిరంగ సభ ప్రదర్శకులకు సూచనలు

## నిధులు రాబోతున్నాయ్

- 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదలకు కేంద్రం గ్రీన్ సిగ్నల్
- పెండింగ్‌లో ఉన్న సుమారు రూ.2,500 కోట్లు ఇచ్చేందుకు కేంద్ర సర్కార్ ఆమోదం
- ఈ నెలాఖరు లోపు రూ.1,000 కోట్లు విడుదల చేయనున్నట్లు వర్గాలు వెల్లడి

ప్రజాపక్షం/హైదరాబాద్



తెలంగాణ రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదలకు ఎట్టకేలకు మోక్షం లభించింది. రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో, పెండింగ్‌లో ఉన్న సుమారు రూ. 2,500 కోట్ల నిధులను విడుదల చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్కతో పాటు అధికారుల నిరంతర కృషి, కేంద్ర ప్రభుత్వంతో జరిగిన సంప్రదింపుల ఫలితంగా నిధుల విడుదలకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గ్రామ పంచాయతీలకు రావాల్సిన సుమారు రూ. 2,500 కోట్ల పెండింగ్ నిధులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ నెలాఖరు లోపు కనీసం రూ.1,000 కోట్లను విడుదల చేయనున్నట్లు, మిగిలిన నిధులను వచ్చే నెలలో విడుదల చేసేందుకు కేంద్రం అంగీకరించినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. నిధుల విడుదల నేపథ్యంలో మంత్రి సీతక్క తరువాయి 2లో



## గగన తలంలో రంగురంగుల పతంగులు

- ఏడవ అంతర్జాతీయ కైట్, స్వీట్ ఫెస్టివల్ ప్రారంభం
- పర్యాటక రంగం ద్వారా ఉపాధి కల్పనే ప్రభుత్వ లక్ష్యం : మంత్రి జూపల్లి

ప్రజాపక్షం/హైదరాబాద్

సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో అంతర్జాతీయ పతంగుల, మిఠాయిల పండుగ మంగళవారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు.. రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి ఈ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ, శతాబ్దాల చరిత్ర కలిగిన పతంగుల పండుగ, మన సంస్కృతి, సంప్రదాయాల సంరక్షణ కోసం ప్రభుత్వం ఇలాంటి ఉత్సవాలను నిర్వహిస్తోందని తెలిపారు. ఈ వేడుకల్లో భాగంగా వివిధ దేశాల, రాష్ట్రాల నుండి తరలివచ్చి తరువాయి 2లో

మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో

## 52,43,023 మంది ఓటర్లు

- 25,62,369 మంది పురుషులు, 26,80,014 మంది మహిళలు,
- తుది ఓటర్ల జాబితా విడుదల చేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం
- మున్సిపల్ ఎన్నికలకు శరవేగంగా అడుగులు

ప్రజాపక్షం/హైదరాబాద్



రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలకు నగారా మోగే సమయం దగ్గర పడుతుండటంతో రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రక్రియను వేగవంతం చేసింది. ఎన్నికల ప్రక్రియ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని పర్యవేక్షణలో ఎన్నికల కసరత్తు వేగంగా జరుగుతోంది. రాష్ట్ర ఎన్నికల సంఘం తాజాగా పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి తుది ఓటర్ల జాబితాను విడుదల చేసింది. ఈ జాబితా ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో మహిళా ఓటర్లదే పైచేయిగా ఉంది. ఎన్నికలు జరగనున్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లలో మొత్తం 52,43,023 మంది ఓటర్లు ఉన్నట్లు వెల్లడించింది. ఈ ఓటర్లలో 25,62,369 మంది పురుషులు, 26,80,014 మంది తరువాయి 2లో

## ఐఎఎస్ పట్ల అమర్యాదకర 'కథనాలు గర్హనీయం'

సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి, జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్

ఇటీవల ఒక ఐఎఎస్ అధికారిణి వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించేలా ప్రసారం చేసిన కథనాలను సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి, రిటైర్డ్ లోకాయుక్తా (గోవా) జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి ఖండించారు. సోషల్ మీడియా అయినా సరే, ప్రధాన స్రవంతిలోని మీడియా అయినా సరే ప్రచార సాధనాలు ఏవైనా, బాధ్యత లేకుండా భావ ప్రకటన స్వేచ్ఛను వినియోగిస్తే నియంత్రణ కూడా అదే స్థాయిలో ప్రతిస్పందిస్తుందని, ఇది కూడా అత్యంత ప్రమాదకరమని పేర్కొన్నారు. రాజ్యాంగం హామీ ఇచ్చిన భావ ప్రకటన స్వేచ్ఛ అత్యంత విలువైనదని, సమాజానికి ప్రాణవాయువు లాంటిదని, అయితే రాజ్యాంగం పరిమితుల్లేని స్వేచ్ఛకు హామీనివ్వలేదని తరువాయి 2లో





## రూ.60 కోట్ల సిఎంఆర్ ధాన్యం మాయం

- రాష్ట్రవ్యాప్తంగా విజిలెన్స్ ఆకస్మిక దాడులు
- 14 రైస్ మిల్లులపై కేసులు నమోదు
- అక్రమాలకు పాల్పడిన మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయనున్నట్లు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వెల్లడి

ప్రజాపక్షం/హైదరాబాద్

కస్టమ్ మిల్డ్ రైస్ (సిఎంఆర్)కు చెందిన రూ.60 కోట్ల ధాన్యం మాయమైనట్లు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిజి శిఖాగోయల్ తెలిపారు. విజిలెన్స్ అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా రైస్ మిల్లులపై ఆకస్మిక దాడులు చేయడంతో ఈ భాగోతం వెలుగు చూసిందిదని శిఖాగోయల్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణలోని 9 జిల్లాల్లో 19 రైస్ మిల్లులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించగా, రూ.60 కోట్ల విలువైన 2.62 లక్షల క్వింటాళ్ల బియ్యం మాయం అయినట్లు గుర్తించామన్నారు. ఈ ప్రత్యేక తనిఖీలకు వరంగల్, కరీంనగర్, హైదరాబాద్ రూరల్, హైదరాబాద్ సిటీ–I, హైదరాబాద్ సిటీ–II, నల్గొండ, ఆర్.సి.పురం యూనిట్ల నుంచి 8 విజిలెన్స్ బృందాలు రంగంలోకి దిగాయన్నారు. మహబూబాబాద్, పెద్దపల్లి, రంగారెడ్డి, వికారాబాద్, నారాయణపేట, సూర్యాపేట, నల్గొండ, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. తనిఖీల్లో భాగంగా పరిశీలించిన 19 రైస్ మిల్లుల్లో 14 మిల్లులు ప్రభుత్వ ధాన్యం తరువాయి 2లో

ధాన్యం కొనుగోళ్లలో

## రాష్ట్రం రికార్డు

- ఖరీఫ్ సీజన్‌లో 70.82 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు
- మొత్తం ధాన్యం విలువ రూ.16,912 కోట్లు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటన



ప్రజాపక్షం/హైదరాబాద్

రాష్ట్రంలో గతంలో ఎప్పుడూ లేని విధంగా 2025–26 ఖరీఫ్ సీజన్‌లో 70.82 లక్షల మెట్రిక్ టన్నులను ధాన్యం కొనుగోలు చేసి, తెలంగాణ రాష్ట్రం రికార్డ్‌ను సృష్టించిందని నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యం విలువ మొత్తం రూ16,912 కోట్లు పైచిలుకు అని, ఇందులో ఇప్పటి వరకు రూ 16,602 కోట్లను చెల్లించామని వెల్లడించారు. గతంలో కొనుగోలు చేసిన 70.2 లక్షల మెట్రిక్ టన్నుల రికార్డ్‌ను ఈ ఖరీఫ్ సీజన్ అధిగమించిందని, ఇదొక చారిత్రక మైలురాయిగా అభివర్ణించారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ, నీటిపారుదల శాఖాలు తరువాయి 2లో

## రెండేళ్లలో 9,572 ఉద్యోగాలు

- వైద్య, ఆరోగ్య శాఖలో భర్తీ చేశాం
- తెలంగాణను ఆరోగ్య రాష్ట్రంగా మార్చేందుకు కృతనిశ్చయంతో ప్రభుత్వం
- త్వరలోనే నూతన హెల్త్ పాలసీ రూపొందించి అమలు చేస్తాం
- మంత్రి దామోదర్ రాజనర్సింహ

ల్యాబ్ టెక్నీషియన్ ఉద్యోగాలకు ఎంపికైన 1257 మందికి నియామక పత్రాల అందజేత




ప్రజాపక్షం/హైదరాబాద్

ఆరోగ్యశాఖలో గతంలో ఎన్నడూ లేని విధంగా రెండేళ్లలోనే 9,572 ఉద్యోగాలు భర్తీ చేశామని వైద్యా ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. ఒకేసారి 1,257 మంది ల్యాబ్ టెక్నీషియన్లకు (గ్రేడ్ 2) నియామక పత్రాలను అందజేసే బృహత్తర కార్యక్రమం మంగళవారం కోఠిలోని ఉస్మానియా మెడికల్ కాలేజి గ్రౌండ్స్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపి అనిల్ కుమార్ యాదవ్‌లతో కలిసి అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ రాష్ట్రంలో వైద్య ఆరోగ్య శాఖ చరిత్రలో తరువాయి 12లో



## గ్రీన్‌లాండ్ స్వాధీనానికి కాంగ్రెస్‌లో బిల్లు

ఆమోదానికి అవకాశాలు తక్కువే!

**వాషింగ్టన్:** గ్రీన్‌లాండ్ దీవిని అమెరికా భూభాగంలో విలీనం చేసుకునేందుకు వీలుగా రిపబ్లికన్‌పార్టీకి చెందిన కాంగ్రెస్ సభ్యుడు రాండీఫైన్ ఒక బిల్లు ప్రవేశపెట్టారు. ఈ బిల్లును ఆమోదించడం వల్ల వ్యూహాత్మకంగా ఆ దీవి అమెరికా అధీనంలోకి వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్కిటిక్‌లోకి శత్రుదేశాలు ప్రవేశించకుండా నిలవరించేందుకు ఈ బిల్లు తరువాయి 12లో

## ఇరాన్‌తో వ్యాపారం చేస్తే 25% అదనపు సుంకాలు

- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటన
- తక్షణం అమలులోకి వస్తాయని సోషల్‌మీడియా ద్వారా వెల్లడి
- కొత్త అపరాద సుంకాలను తీవ్రంగా ఖండించిన చైనా



**వాషింగ్టన్ :** ఇరాన్‌తో వ్యాపారం చేసే దేశాలపై 25 శాతం అదనపు సుంకాలు విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఈ సుంకాలు త క్షణం అమలులోకి వస్తాయని సోషల్ మీడియా ద్వారా ప్రకటించారు. రష్యా,చైనా,బ్రెజిల్,టర్కీ,భారత్,యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఇరాక్ దేశాలు ప్రధానంగా ఇరాన్‌తో వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తున్నాయి. ట్రంప్ కొత్తగా విధించిన ఆ అపరాధ సుంకాలను చైనా తీవ్రంగా ఖండించింది. తక్షణం ఆ సుంకాలను వెనక్కు తీసుకోవాలని కోరింది. చైనా విదేశీమంత్రిత్వశాఖ అధికార తరువాయి 12లో

### భారత్‌కు మళ్లీ ఎదురుదెబ్బ

**న్యూఢిల్లీ:** ట్రంప్ అనుసరిస్తున్న విధానాలకారణంగా భారతదేశ వ్యాపారులకు రోజుకో సమస్య ఎదురవుతోంది. ఇరాన్‌తో వ్యాపారం చేసే దేశాలపై 25 శాతం సుంకాలు విధించి వీటిని తక్షణం అమలు చేస్తున్నట్లు ట్రంప్ ప్రకటించడంతో భారత్‌కు చెందిన టీ, బియ్యం, చక్కెర వ్యాపారులు సమస్యల్లో పడ్డారు. ఇప్పటికే భారత్‌పై 50 శాతం సుంకాలు విధించడంవల్ల అమెరికాకు భారత్ తరువాయి 12లో

## కుంభమేళా కంటే ఘనంగా..



28వ తేదీ నుండి 31 వరకు సమ్మక్క– సారలమ్మ మహాజాతర

- ఈ ఏడాది మూడు కోట్ల మంది భక్తులు హాజరయ్యే అవకాశం
- జాతర ఏర్పాట్లకు మొత్తం రూ.250 కోట్లు మంజూరు
- మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీతక్క వెల్లడి

ప్రజాపక్షం/హైదరాబాద్ :

మేడారం సమ్మక్క–సారలమ్మ జాతరను కుంభమేళా కంటే ఘనంగా నిర్వహించాలని, మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, దనసరి అనసూయ( సీతక్క) అధికారులను ఆదేశించారు. ఈ నెల 28వ తేదీ నుండి 31వ తేదీ వరకు 4 రోజుల పాటు జరిగే ఈ జాతరకు దాదాపు మూడు కోట్లమంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున సంబంధిత శాఖల అధికారులందరూ సమన్వయంతో పనిచేసి భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చ ర్యలు చేపట్టాలని దిశా నిర్దేశం చేశారు. మేడారం జాతరకు సంబంధించి మంగళవారం మంత్రులు డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ రావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అరవింద్ కుమార్, సవ్యసాచి ఘోష్, అడిషనల్ డిజిలు విజయ్ కుమార్, స్వాతి లక్రా, వివిధ శాఖ కార్యదర్శులు, ములుగు కలెక్టర్ తరువాయి 2లో

### ఇరాన్‌పై సైనిక చర్య

# ఆలోచన మానుకున్న ట్రంప్

**ప్రభుత్వ అనుకూల ప్రదర్శనలు**
**2000 మందిపైగా మరణించారని ధృవీకరణ**
**నేడు ఒక నిరసన ప్రదర్శకుడికి ఉరిశిక్ష**

**వాషింగ్టన్:** ఇరాన్‌లో అల్లర్లు సర్దుమణుతున్న పరిస్థితి కనిపించడంతో ఆ దేశంపై సైనిక చర్య ఆలోచనను తాత్కాలికంగా ట్రంప్ స్తంభింపజేశారు. ప్రభుత్వ వ్యతిరేక అల్లర్లు,హింసాత్మక ఘటనలు తగ్గుముఖం పట్టినప్పటికీ అక్కడక్కడ జరుగుతున్న నిరసనలు మూడోవారంలోకి ప్రవేశించాయి. దేశంలో సోమవారం రాత్రి అనేక నగరాలు,పట్టణాలలో ఎలాంటి అల్లర్లూ లేకుండా ప్రశాంతంగా గడిచిందని ఇరాన్‌కు చెందిన ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్స్ అధికారులు ప్రకటించారు. 108 గంటలుగా దేశంలో ఇంటర్నెట్ బ్లాకౌట్ కొనసాగుతున్నప్పటికీ కొన్ని అంతర్జాతీయ ఫోన్స్‌కాల్స్‌ను మాత్రం పునరుద్ధరించారు. ఈ పరిస్థితులమధ్య అల్లర్లను పూర్తిగా అణచివేసేందుకు బుధవారం (జనవరి 14)నాడు ఎర్ఫాన్ సుల్తానీ అనేక నిరసన ప్రదర్శకుణ్ణి ఇరాన్ ప్రభుత్వం ఉరితీసేందుకు ఏర్పాట్లు చేసింది. అమెరికా తమ దేశంలో జోక్యం చేసుకోవడానికి తాజాగా ఎలాంటి చర్యలు తీసుకున్నాగానీ ఎదుర్కోవడానికి ఇరాన్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆ దేశ విదేశీమంత్రి అబ్బాస్ అరాఘ్చి మరోసారి ఉద్ఘాటించారు. గడచిన 16 రోజులుగా జరిగిన హింసాత్మక అల్లర్లలో 2000 మంది పైగా మరణించారని ఇరాన్ భద్రతా అధికారి ఒకరు రాయిటర్ వార్తాసంస్థకు ధృవీకరించారు. వీరిలో 133 మంది భద్రతా సిబ్బంది కూడా ఉన్నారు. దేశంలో భారీసంఖ్యలో మరణాలు సంభవించాయని మొదటిసారి ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియన్ అంగీకరించారు. ఈ మరణాల వెనుక విదేశీ ఉగ్రవాదులు ఉన్నారని ఇరాన్ అధికారులు అన్నారు. ఐతే అమెరికా కేంద్రంగా పనిచేస్తున్న హక్కుల సంఘం మాత్రం ప్రభుత్వ అణచివేత చర్యల్లో దాదాపు 6000 మంది మరణించారని, వేలాదిమందిని ప్రభుత్వం అరెస్టు చేసిందని సందేహించింది. ఐతే 600 మంది మరణించారని, వేలాదిమందిని ప్రభుత్వం అరెస్టు చేసిందని పిటిఐ వార్తాసంస్థ ప్రకటించింది. దేశంలో అన్ని ప్రాంతాలలో ప్రభుత్వ అనుకూల ప్రదర్శనలు పెరిగాయి. రాజధాని టెహ్రాన్‌లో వేలాదిమందితో జరిగిన ప్రభుత్వ అనుకూల ప్రదర్శనల్లోదేశాధ్యక్షుడు పెజెష్కియన్, విదేశీమంత్రి అబ్బాస్ ఆరాఘ్చి కూడా భాగస్వామ్యమయ్యారు. ఇరాన్ భవిష్యత్తును ఇరాన్ ప్రజలే నిర్ణయించుకుంటారని, నిర్ణయించేది విదేశాలు కాదని ప్రదర్శకులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఇరాన్ సర్వాధినేత అయెతొల్లా అలీ ఖమేని ఒక ప్రకటన చేస్తూ, ప్రభుత్వ అనుకూల ప్రదర్శనల ద్వారా ట్రంప్ ఎత్తుగడలకు అడ్డుకట్ట పడిందన్నారు. ఇరాన్‌ను అస్థిరీకరించేందుకు అమెరికా జోక్యం చేసుకుందని విమర్శించారు. ఇరాన్‌లో అశాంతికి అమెరికా దేశామే కారణమ ని, ఇరాన్ ప్రజలకు మద్దతు ఇవ్వాలన్నారు. అంతర్జాతీయ ఫోన్ కాల్స్‌ను పునరుద్ధరించారు. ఈ పరిస్థితుల మధ్య ఇరాన్‌పై సైనిక చర్య చేపట్టాలన్న ఆలోచనలను ట్రంప్ నిలిపివేశారు. ఇరాన్‌తో వ్యాపారం చేసే దేశాలపై 25 శాతం సుంకాల భారం మోపారు. ఇరాన్‌లో జోక్యం చేసుకునేందుకు అమెరికా చేస్తున్న ప్రయత్నాలను రష్యా ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. ఫ్రాన్స్,బ్రిటన్,స్పెయిన్ దేశాలు మాత్రం ఇరాన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్పం దించాయి. స్పెయిన్ ప్రభుత్వం ఇరాన్ రాయబారిని పిలిపించి ఆ దేశంలో అల్లర్లు, పరిణామాలపట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. కాగా అమెరికా ప్రభుత్వం సమాచారం ప్రకారం, ఇరాన్ పైకి ఎలాంటి ప్రకటనలు చేస్తున్నప్పటికీ ప్రైవేటుగా ఆ ప్రభుత్వ ఆలోచనలు భిన్నంగా ఉన్నాయి. రెండు దేశాలమధ్యా సంబంధాలు,చర్చలకు సన్నాహాలు జరుగుతున్నాయి.

# మెర్కోసుర్ ఒప్పందానికి ప్రతిఘటన

### ఫ్రెంచ్ పార్లమెంటు వద్ద వందలమంది రైతుల నిరసన




పారిస్: మెర్కోసుర్ ఒప్పంద ఫలితంగా చాలా తక్కువ ధరలకు వ్యవసాయ ఉత్పత్తులు యూరప్‌లోకి దిగుమతయ్యే పరిస్థితులు రావడంతో తీవ్ర ఆందోళన చెందుతున్న ఫ్రాన్స్ రైతులు కొద్ది రోజులుగా తమ నిరసన ఉద్యమాన్ని ఉద్ధృతం చేశారు. వరుసగా రెండోసారి మంగళవారం ఫ్రాన్స్ రైతులు పారిస్‌లో ఫ్రాన్స్‌లో ట్రాక్టర్లతో నిరసన ర్యాలీ నిర్వహించారు. 350కిపైగా ట్రాక్టర్లతో రైతులు పారిస్ వీధుల్లో ప్రదర్శన జరిపారు. ఫ్రెంచ్ పార్లమెంటు వెలుపల వందలమంది రైతులు నిరసన ప్రదర్శన జరిపారు. జనవరి 20వ తేదీన స్ట్రాట్స్‌బర్గ్ లోని యూరోపియన్ పార్లమెటు వెలుపల కూడా ప్రదర్శనకు రైతులు సిద్ధమవుతున్నారు. ఇలాంటి సంక్షోభం ఫ్రాన్స్ రైతులకు చరిత్రలో రాలేదని, తాము పూర్తి భద్రత కోరుతున్నామని రైతు ప్రతినిధులు పేర్కొన్నారు.

దక్షిణ అమెరికా నుండి అతి తక్కువ ధరలకు వ్యవసాయ ఉత్పత్తులు ఫ్రాన్స్‌దేశంలోకి దిగుమతి జరిగితే దేశీయ రైతులకు రక్షణ కొరవడుతుందని వారు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. యూరప్‌లో ఫ్రాన్స్ రైతులే అన్ని దేశాలకు వ్యవసాయ ఉత్పత్తులను సమకూర్చే అతిపెద్ద సరఫరా దారులు కావడంతో మెర్కోసర్ ఒప్పందం కారణంగా వారంతా తీవ్ర అభద్రతకు గురవుతున్నారు. ఇకమీదట తమ ఆదాయాలను కోల్పోతామని ఆందోళన చెందుతున్నారు. ఫ్రాన్స్‌లో అతిపెద్దదైన వ్యవసాయ రైతుల సంఘ ఎఫ్ఎన్ఎస్ఇఎ ఈ నిరసన ప్రదర్శనలకు సారథ్యం వహించింది. దీనికిముందుగానే రెండు చిన్న చిన్న రైతు సంఘాలు పారిస్‌లో ఈఫిల్ టవర్ వద్ద ఆకస్మిక నిరసన ప్రదర్శనలు జరిపాయి. కో–ఆర్డినేషన్ రూరలే, ఆర్క్ డే ట్రయోంఫే రైతు సంఘాలు గడచిన గురువారం భారీ ఎత్తున నిరసన ప్రదర్శనలు జరిపాయి. మంగళవారం కూడా ఒక రైతు సంఘం వీధుల్లో నిరసన ప్రదర్శనలు చేస్తుంటే, మరో రైతు సంఘం పార్లమెంటు వద్ద ప్రదర్శనలు జరిపింది. ఫ్రాన్స్ ప్రధాన రైతుసంఘం ఎఫ్ఎన్ఎస్ఇఎ ఉపాధ్యక్షుడు డామియన్ గ్రెఫిన్ మాట్లాడుతూ, ఫ్రాన్స్ రైతులు సంపూర్ణంగా చేస్తున్న ఉత్పత్తులను తిరిగి తక్కువ ధరలకు దిగుమతి చేసుకుంటున్నారని, ప్రస్తుతం ఇక్కడ అమలులో ఉన్న ప్రామాణికతలు ఈ ఒప్పందం ఎంతమాత్రం గౌరవించే పరిస్థితి లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

**ఏమిటీ మెర్కోసుర్ ఒప్పందం?**

దక్షిణ అమెరికాతో మెర్కోసుర్ ఒప్పదం చేసుకునే విషయంపై యూరప్ దేశాలు దాదాపు రెండు దశాబ్దాలుపైగా చర్చలు కొనసాగిస్తున్నాయి. ఎట్టకేలకు ఈ ఒప్పందాన్ని యూరప్ దేశాలు ఖరారు చేశాయి. ఈ ఒప్పందం కింద తగ్గించిన సుంకాలవల్ల ఎగుమతిదారులు ప్రయోజనం పొందుతారు. యూరోపియన్ యూనియన్ నుండి మెర్కోసుర్ దేశాలకు 2040 నాటికి ఎగుమతులు 50 బిలియన్ డాలర్లకు చేరుకుంటాయి. మెర్కోసుర్ నుండి యూరప్‌కు ఎగుమతులు 9 బిలియన్ డాలర్లకు వృద్ధి చెందుతాయి. ఈ ఒప్పందం కింద ఆర్థిక ప్రయోజనాలతోపాటు అంతర్జాతీయ ప్రయోజనాలను, ఉమ్మడి ప్రయోజనాలను కూడా ఇచ్చిపుచ్చుకుంటాయి.

ప్రస్తుతం అతర్జాతీయస్థాయిలో తీవ్ర అనిశ్చిత పరిస్థితి నెలకుని ఉన్న తరుణంలో ఈ ఒప్పందంపై యూరోపియన్ పార్లమెంటు ఇంకా తన అభిప్రాయాన్ని తీర్మానం ద్వారా కరాఖండీగా చెప్పకపోయినప్పటికీ ఒప్పందం ఆమోదం పొందింది. మూడువారాలక్రితం యూరోపియన్ యూనియన్ ఈ మెర్క్యూసర్ ఒప్పందంపై చర్చలు జరిపింది. బ్రెజిల్,అర్జెంటీనా,పరాగ్వే,ఉరుగ్వేదేశాలు 1991లో చేసుకున్న ఒప్పందం ప్రకారం దక్షిణఅమెరికా వాణిజ్యకూటమి ''మెర్కోసుర్''ను ఏర్పాటు చేసుకుంది. బొలీవియా,వెనిజులాతోపాటుచిలీ,కొలంబియా,ఈక్వెడార్,గుయానా,పనామా,పెరూ,సూరినామ్ దేశాలు కూడా దీనికి అసోసియేట్స్‌గా ఉన్నాయి. మెక్సికో,న్యూజిలాండ్‌లు పరిశీలక దేశాలుగా ఉన్నాయి. 2016లో ఈ మెర్కోసుర్ నుండి వెనిజులా వైదొలగింది. ప్రధానగా లాటిన్ అమెరికాకు ఒక ప్రాంతీయ మార్కెట్‌ను ఏర్పాటు చేయడం కోసం 1960లో ఒక స్వేచ్ఛా వాణిజ్య సంస్థగా ఈ మెర్కోసుర్ ఆవిర్భవించింది. దక్షిణ అమెరికాలో ఆర్థిక అభివృద్ధిని వేగవంతం చేసేందుకు 2023లో బ్రెజిల్ అధ్యక్షుడు లులా డసిల్వా మెర్కోసుర్–యూరోపియన్ యూనియన్ మధ్య ఒప్పందంకోసం కొత్త ఒత్తిడి తెచ్చారు.

ఫ్రాన్స్ వ్యతిరేకించినప్పటికీ గడచిన శుక్రవారం (జనవరి 9) యూరోపియన్ దేశాలు ఈ ఒప్పందాన్ని అంగీకరించి ఆమోదించాయి. ఫ్రాన్స్‌లో రైతులు,ప్రతిపక్షాలు ప్రభుత్వంపై తీవ్రమైన ఒత్తిడి తీసుకురావడంతో ఫ్రెంచ్ ప్రభుత్వం ఈ ఒప్పందాన్ని వ్యతిరేకించింది. యూరోపియన్ పార్లమెంటు వెలుపల కూడా ఈ నెల ఇరవయ్యో తేదీన కూడా రైతులు నిరసన ప్రదర్శనకు సిద్ధపడుతున్నారు.

## రాబోతున్నాయ్

(మొదటి పేజీ తరువాయి)

ఆదేశాల మేరకు రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలు వెంటనే నిధులను వినియోగించుకునేలా పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయం అన్ని జిల్లాలకు మెమో జారీ చేస్తూ, నిధుల వినియోగంలో డిజిటల్ ప్రక్రియను తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించింది. 15వ ఆర్థిక సంఘం నిధుల కోసం ప్రతి గ్రామ పంచాయతీ ప్రత్యేక బ్యాంకు ఖాతాను నిర్వహించాల్సి ఉంటుంది. ఆ ఖాతా ను పబ్లిక్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (పిఎఫ్ఎంఎస్) పోర్టల్‌లో నమోదు చేసి యూనిక్ ఏజెన్సీ కోడ్ పొందాలి. అదే విధంగా ఈ గ్రామ్‌స్వరాజ్ పోర్టల్‌లో కూడా బ్యాంకు ఖాతా వివరాలను నమోదు చేయాల్సి ఉంటుంది. నిధుల వినియోగానికి సంబంధించి మేకర్, చెకర్‌లుగా వ్యవహరించే వారి డిజిటల్ సంతకాలను ఈగ్రామ్ స్వరాజ్‌లో నమోదు చేసి, సంబంధిత ఎంపిడిఒ ద్వారా ఆమోదం పొందాల్సి ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు. గ్రామ పంచాయతీల్లో ఉపసర్పంచ్ మేకర్‌గా, సర్పంచ్ చెకర్‌గా వ్యవహరిస్తారని ప్రభుత్వం మరోసారి స్పష్టం చేసింది. ఈ ప్రక్రియకు క్లాస్ – 3 డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్లు తప్పనిసరి కాగా, సైనింగ్, ఎన్‌క్రిప్షన్ సౌకర్యంతో పాటు యుఎస్‌బి టోకెన్ ఉండాలని ఆదేశాల్లో స్పష్టం చేశారు. ఈ మొత్తం ప్రక్రియ పూర్తయిన తర్వాతే 15వ ఆర్థిక సంఘం నిధులను వినియోగించుకునే అవకాశం ఉంటుందని పంచాయతీరాజ్ శాఖ తెలిపింది. ఈ నేపథ్యంలో అన్ని జిల్లా పంచాయతీ అధికారులు అవసరమైన డిజిటల్ సంతకాలను జిఇఎం పోర్టల్, ఈప్రోక్యూర్‌మెంట్ లేదా ఇతర టెండర్ విధానాల ద్వారా వెంటనే సేకరించి, నమోదు ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేసి నిధుల వినియోగానికి సిద్ధం కావాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్ శృతి ఓజా ఆదేశాలు జారీ చేశారు.

## మంది ఓటర్లు

(మొదటి పేజీ తరువాయి)

మహిళలు, 640 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు ఉన్నారు. పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో పురుషుల కంటే మహిళా ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉండటం విశేషం. రాష్ట్రవ్యాప్తంగా 177 మున్సిపాలిటీలు, 6 మున్సిపల్ కార్పొరేషన్లు ఉండగా, వీటిలోని 2,996 వార్డుల ఓటర్ల జాబితాను ఎస్ఈసి ఫైనల్ చేసింది. అత్యధిక ఓటర్లు ఉన్న కార్పొరేషన్‌గా నిజామాబాద్ నిలిచింది. అక్కడ 3,48,051 మంది ఓటర్లు ఉన్నారు. ఇక కొత్తగూడెం కార్పొరేషన్‌లో అత్యల్పంగా 1,34,774 మంది ఓటర్లు ఉన్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది. మున్సిపాలిటీ స్థాయిలో చూస్తే ఆదిలాబాద్ మున్సిపాలిటీలో అత్యధికంగా 1,43,655 మంది ఓటర్లు ఉండగా, అమరచింత మున్సిపాలిటీలో అత్యల్పంగా 9,147 మంది ఓటర్లు ఉన్నారు. ఇదిలా ఉండగా, పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల కోసం పురపాలక శాఖ కసరత్తును ముమ్మరం చేసింది. రిజర్వేషన్లు ఖరారైన అనంతరం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు అధికారులు చెప్పారు. జనాభా ప్రాతిపదికన వార్డులు, డివిజన్లు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు రిజర్వేషన్లను ఖరారు చేయనున్నారు. రాష్ట్రంలో గడువు ముగిసిన 117 మున్సిపాలిటీలు, 6 కార్పొరేషన్ల ఎన్నికలకు సన్నాహాలు పూర్తి చేసే దిశగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

*మంగళవారం టీపోల్ యాప్, వెబ్‌సైట్‌లో పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా అప్‌లోడ్ చేశారు.

*ఈనెల 16న ఫోటోలతో కూడిన తుది ఓటర్ల జాబితా, వార్డుల వారీగా పోలింగ్ కేంద్రాల పూర్తి వివరాల వెల్లడించనున్నారు.

*రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియ పూర్తయిన తర్వాత, ఈనెల 20న మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది.

*ప్రస్తుతం అధికారులు జనాభా ప్రాతిపదికన వార్డులు, డివిజన్ల వారీగా రిజర్వేషన్లను ఖరారు చేసే పనిలో నిమగ్నమయ్యారు.

*ఈ ప్రక్రియ ముగియగానే ఎన్నికల షెడ్యూల్ వెలువడనుంది.

*ఓటర్లు ఓటు వివరాలను సరిచూసుకోవాలనుకుంటే, రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్ లేదా టీపోల్ యాప్‌ను సందర్శించవచ్చు.

## కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా జాతీయ విత్తన ముసాయిదా బిల్లు



**ప్రజాపక్షం/హైదరాబాద్:** అమెరికాలో ఉండే విత్తన కంపెనీలు అక్కడే టెస్ట్ చేసుకొని అక్కడి నుంచే సర్టిఫికెట్ తెచ్చుకుని, ఇక్కడి రైతులకు సరఫరా చేసేందుకు ప్రయత్నిస్తున్నాయని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం.కోదండరెడ్డి అన్నారు. ఇటీవల తీసుకొచ్చిన జాతీయ విత్తన ముసాయిదా బిల్లు కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా ఉందని, ఈ బిల్లును వచ్చే పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో కేంద్రం ప్రవేశపెట్టనుందన్నారు. హైదరాబాద్‌లోని వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కోదండరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పత్తిసాగు విస్తీర్ణం బాగా పెరిగిందన్నారు. రైతులు గ్లైపోసైట్ కలుపు మందు లు ఎక్కువ వినియోగిస్తున్నారని, ఈ మందును ఎక్కువ చల్లడంతో మట్టి విషతుల్యమై, దీనిని ఎవరైన పట్టుకుంటే ప్రమాదమని ఆందోళన వ్యక్తం చేశారు. మల్టీ నేషనల్ కంపెనీకి చెందిన హెచ్‌టి బిటి పత్తి విత్తనాన్ని కేంద్ర ప్రభుత్వం నిషేధించిందని తెలిపారు. జెన్యూ మార్పిడి విత్తనాలు విస్తారంగా అమ్ముకోవాలని, అప్పట్లో మల్టీ నేషనల్ కంపెనీలు ప్రయత్నించాయని గుర్తుచేశారు. 2006లో తెలంగాణలో వంకాయ మీద జెన్యూ మార్పిడి అమ్మడానికి ప్రయత్నించాయని, ఆ కంపెనీలు రైతులను ఎసి బస్‌లలో తీసుకుపోయి, వారికి అనుకూలగా మాట్లాడించుకున్నారని ఆరోపించారు. జెన్యుమార్పిడిని విక్రయించడాన్ని తామంతా అడ్డుకున్నామన్నారు. హెచ్‌టిబిటి విత్తనాలు కలుపు మందు, గ్లైపోసైట్ మందుతో కలుపు చనిపోతుందని తెలిపారు.

### దేశం సరైన దిశ, వేగంతోనే...

# వీక్షిత్ భారత్ లక్ష్యాన్ని సాధిస్తుంది

**చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ ఉద్ఘాటన**

**న్యూఢిల్లీ :** దేశం సరైన దిశ, వేగంతో 'వీక్షిత్ భారత్' (అభివృద్ధి చెందిన భారతదేశం) లక్ష్యాన్ని సాధిస్తుందని, ఈ విలువలు దేశాలను, వ్యక్తులను ఒకేలా నడిపిస్తాయని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సిడిఎస్) జనరల్ అనిల్ చౌహాన్ నొక్కి చెప్పారు. మంగళవారం ఆయన ఢిల్లీ కంటోన్మెంట్‌లోని నేషనల్ కాడెట్ కార్ప్స్ (ఎన్‌సిసి)గణతంత్ర దినోత్సవ శిబిరంలో కాడెట్లను ఉద్దేశించి ప్రసంగించారు. సాయుధ బలగాలను ఆయన అత్యంత గొప్ప వృత్తులలో ఒకటి అని సిడిఎస్ అభివర్ణించారు. యువత దేశానికి సేవ చేయాలని ఆయన కోరారు. 'మీ మార్గం, గమ్యం సమలేఖనం కావాలని నేను చెప్పినప్పుడు మీరు సరైన గమ్యాన్ని చేరుకోవడానికి, మీరు సరైన గమ్యాన్ని సాధించడానికి ఈరోజు మనం చేయాల్సిన ఎంపిక ఇది. మీ గమ్యాన్ని సాధించడానికి మీరు తీసుకునే ప్రత్యేక ఎంపికలో జాతీయత అంశం కూడా ఇమిడి ఉండాలి' అని జనరల్ చౌహాన్ చెప్పారు. ఈ దేశ యువత 'వికసిత్ భారత్' మార్గానికి సారథ్యం వహించాలని చౌహాన్ కోరారు. ఆయన తన ప్రసంగంలో వేగం ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. 'ఇది మీరు మాత్రమే కాదు, దేశం చాలా క్లిష్టమైన జంక్షన్ ఉన్నదని నేనూ నమ్ముతున్నాను. మనం కూడా ఒక గమ్యాన్ని కోరుకుంటున్నాం. 2047 సంవత్సరం నాటికి మనం అభివృద్ధి చెందిన దేశంగా సశక్త్ (సామర్థ్యం), సురక్షిత, సమృద్ధి (సంపన్న) దేశంగా మారాలని కోరుకుంటున్నాం. 2047లో వీక్షిత్ భారత్ ఇది మన అమృత కాలం (స్వర్ణయుగం) అని నేను నమ్ముతున్నాను. మనం ఒక దేశంగా మన గమ్యాన్ని సాధిస్తాం ప్రేరణ పొంది దేశం కోసం ఏదైనా చేయడానికి సిద్ధంగా ఉన్న యువత సహాయంతోనే ఇది సాధించగలుగుతాం, 2047నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మారడానికి మనకు చాలా తక్కువ సమయం ఉంది' అని ఆయన అన్నారు. తన సొంత కెరీర్ మార్గాన్ని గుర్తుచేసుకున్న జనరల్ అనిల్ చౌహాన్ మాట్లాడుతూ 'దాదాపు 5 దశాబ్దాల క్రితం నేను ఈ ఎంపిక చేసుకున్నాను. సాయుధ దళాలలో చేరాను. మీకు అదే చెప్పడానికి నేను ఇక్కడ ఉన్నాను. ఇది ఒక వృత్తి. అది ఈ దేశ ప్రజల గౌరవాన్ని పొందుతుంది. ఈ వృత్తి యువత ఉన్నత తరగతిలో చేరడానికి దోహదపడుతుంది' అని అనిల్ చౌహాన్ చెప్పారు.యంతోనే ఇది సాధించగలుగుతాం, 2047నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మారడానికి మనకు చాలా తక్కువ సమయం ఉంది' అని ఆయన అన్నారు. తన సొంత కెరీర్ మార్గాన్ని గుర్తుచేసుకున్న జనరల్ అనిల్ చౌహాన్ మాట్లాడుతూ దాదాపు 5 దశాబ్దాల క్రితం నేను ఈ ఎంపిక చేసుకున్నాను. సాయుధ దళాలలో చేరాను. మీకు అదే చెప్పడానికి నేను ఇక్కడ ఉన్నాను. ఇది ఒక వృత్తి. అది ఈ దేశ ప్రజల గౌరవాన్ని

## గత ఏడాది లక్ష వీసాలు రద్దు చేసిన అమెరికా

**న్యూయార్క్:** గత ఏడాది అమెరికా వివిధ దేశాలకు చెందిన 1,00,000 వీసాలను రద్దుచేసింది. వీటిల్లో 8,000 మంది విద్యార్థుల వీసా పర్మిట్టు కూడా ఉన్నాయి. అమెరికాలో నేరాలను నియంత్రించడానికి వలస ప్రజలపై విస్తారంగా చేపట్టిన అణచివేత చర్యల్లో బాగంగా ఈ వీసాలను రద్దు చేశారు. ''మేం ఈ చర్యలు కొనసాగిస్తాం, అమెరికాను సురక్షితంగా ఉంచుకోవడంకోసం ఈ చర్యలు తప్పవు'' అని విదేశీమంత్రిత్వశాఖ మంగళవారం సోషల్ మీడియా ద్వారా తెలియజేసింది. ''విదేశీమంత్రిత్వశాఖ ఇప్పు డు 8,000 మంది విద్యార్థి వీసాలతోపాటు 1,00,000 వీసాలను రద్దుచేసింది, వీటిల్లో ఇంకా మరో 2,500 స్పెషలైజ్డ్ వీసాలు కూడా ఉన్నాయి, నేర కార్యకలాపాలలో ఉండి అమెరికా చట్టాలను ఎదుర్కొంటున్నవారు ఉన్నారని అమెరికా విదేశీవిభాగం ముఖ్య అధికార ఉప ప్రతినిధి టామ్మీ పిగ్గోట్ చెప్పారు. ఒక్క సంవత్సరం కూడా పూర్తికాకముందే ట్రంప్ యంత్రాంగం లక్ష వీసాలను రద్దుచేసిందన్నారు. వేలాది మంది విదేశీ జాతీయులు అనేక నేరాల్లో నిందితులుగా ఉన్నారు, వారందరి వీసాలన్నీ రద్దయ్యాయని పిగ్గోట్ చెప్పారు. వీరంతా దొంగతనాలు చేసినవారు, మాదక ద్రవ్యాలు, మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తూ పట్టుబడినవారి వీసాలను కూడా రద్దుచేశామన్నారు. 2024లో కేవలం 40,000 వీసాలు మాత్రమే ఈ విధంగా విదేశీ మంత్రిత్వశాఖ రద్దు చేయగా, 2025లో ఈ సంఖ్య రెట్టింపు కంటే ఎక్కువగా ఉందని ఫాక్స్ న్యూస్ నివేదిక వెల్లడించింది.



## రంగురంగుల పతంగులు

(మొదటి పేజీ తరువాయి)

ఎగురవేస్తున్న రంగురంగుల పతంగులు ఆకాశాన్ని మురిపిస్తున్నాయని పేర్కొన్నారు. తన చిన్నతనంలో పతంగులు ఎగురవేసిన మధుర జ్ఞాపకాలను ఆయన ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. పర్యాటక రంగ అభివృద్ధి ద్వారా రాష్ట్ర ఆదాయాన్ని పెంచడంతో పాటు, నిరుద్యోగులకు ఉపాధి కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన వివిధ రాష్ట్రాల మిఠాయిల స్టాళ్లను మంత్రి జూపల్లి సందర్శించి, రుచులను ఆస్వాదించారు. స్వీట్ ఫెస్టివల్ లో భాగంగా జాతీయ, అంతర్జాతీయ మిఠాయిలు, తెలంగాణ పిండి వంటలతో కూడిన 60 స్టాళ్లు అందుబాటులో ఉన్నాయి. 120 హ్యాండ్లూమ్, హ్యాండీ క్రాఫ్ట్స్ స్టాల్స్ ఏర్పాటు చేశారు. 19 దేశాల నుంచి 40 మంది అంతర్జాతీయ కైట్ ఫ్లైయర్స్, 15 రాష్ట్రాల నుంచి 55 దేశవాళీ కైట్‌క్లబ్‌ల సభ్యులు పాల్గొన్నారు. ఫెస్టివల్‌లో వీక్షకులకు ఉచిత ప్రవేశం కల్పిస్తున్నారు. ఈనెల 16 నుంచి 18 వరకు హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్ జరగనుంది. ఈ కార్యక్రమంలో పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండి క్రాంతి వల్లూరి, భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ నర్సింహ రెడ్డి, హెరిటేజ్ డైరెక్టర్ అర్జున్ రావులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రం రికార్డు

(మొదటి పేజీ తరువాయి)

సమన్వయం చేయడం తో పాటు తెలంగాణ రైతాంగం భాగస్వామ్యం తో ఈ రికార్డును సాధించిందని ఆయన మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ధాన్య సంపదకు ప్రతీకగా నిలిచే సంక్రాంతి పర్వదినం జరుపుకుంటున్న తెలంగాణా రాష్ట్ర రై తాంగానికి, రాష్ట్ర ప్రజలకు ముఖ్యంగా పర్వదినాన్ని పురస్కరించుకుని రంగవల్లులు అద్దుతున్న మహిళా మణులకు ఉత్తమ్ కుమార్ రెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. వ్యవసాయ రంగం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అనుకూల విధానాలకు ధాన్యం కొనుగోలు అద్దం పడుతుందన్నారు. ప్రభుత్వం కొనుగోలు చేసిన 70.82 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యంలో 32.45 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దొడ్డు రకం కాగా, 38.37 లక్షల మెట్రిక్ టన్నులు సన్నాలని వివరించారు. తెలంగాణా రాష్ట్రంలో సాధించిన దిగుబడికి గాను రాష్ట్ర వ్యాప్తంగా 13.97 లక్షల మంది రైతులకు మద్దతు ధర అందించమన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ 500ల బోనస్‌ను సన్నాలు పండించిన రైతాంగాం ఖాతాలలో జమ చేశామని, ఇప్పటి వరకు రూ 1,425 కోట్లు చెల్లించినట్లు ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో రికార్డు స్థాయిలో ధాన్యం దిగుబడి అయిన నేపథ్యంలో కొనుగోలు ప్రక్రియను ప్రభుత్వం ఒక సవాల్ గా స్వీకరించి 8,448 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిందని, అధికార యంత్రాంగాన్ని క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షించడంతో ధాన్యం కొనుగోలు ప్రక్రియ విజయవంతంగా ముగిసిందని ఉత్తమ్ తెలిపారు.

## కుంభమేళ కంటే ఘనంగా..

(మొదటి పేజీ తరువాయి)

దివాకర తదితర అధికారులు పాల్గొన్నారు. మేడారం మహాజాతర విజయవంతం చేయడం ప్రతి అధికారి బాధ్యతగా తీసుకుని చిన్న లోపం కూడ లేకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సూచించారు. గత 2024 మేడారం జాతరకు కోటిన్నర మంది హాజరుకాగా, ఈ ఏడాది 3కోట్ల మంది భక్తులు హాజరైయ్యే అవకాశం ఉండడంతో రూ.150 కోట్ల నిధులను మంజూరు చేసి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్ సహా పలు రాష్ట్రాల నుంచి లక్షలాదిగా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున, అందుకు అనుగుణంగా వసతి, పార్కింగ్, రవాణా సౌకర్యాలను విస్తృతంగా ఏర్పాటు చేయాలని తెలిపారు. పార్కింగ్ విషయంలో విఐపిలు–సామాన్య భక్తులు అనే తేడా లేకుండా, అందరికీ సమాన సౌకర్యాలు కల్పించాలని స్పష్టం చేశారు.

**రూ.251 కోట్లుతో మేడారంలో జాతర ఏర్పాట్లు, పునరుద్దరణ పనులు :మంత్రి సీతక్క**

మంత్రి దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడు తూ, ఈ సారి జాతర ఏర్పాట్లకు రూ.150 కోట్లతో పాటు గద్దెల పునరుద్దరణ పనులకు రూ. 101 కోట్లు మొత్తం 251 కోట్లను ముఖ్యమంత్రి మంజూరు చేశారని వివరించారు. జాతరకు వచ్చే ప్రతీ భక్తులకు సాఫీగా దర్శనం లభించేలా ప్రాధాన్యతనిస్తున్నమన్నారు. ఇందుకు గాను ప్రతీ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. జాతర సందర్భంగా గురు, శుక్ర వారాల్లోనే ప్రతి రోజు కనీసం 40 లక్షల మంది భక్తులు ఉంటారని, అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు.

**జాతర ఏర్పాట్లపై ప్రతి రోజు నివేదిక అందజేయాలి : సిఎస్**

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు మాట్లాడుతూ, జాతర నిర్వహణ ఏర్పాట్లపై రాష్ట్ర ముఖ్యమంత్రి నిరంతరం పర్యవేక్షిస్తున్నందున అన్ని శాఖల ఉన్నతాధికారులు జాతర పనులకు సకాలంలో పూర్తయ్యేలా ప్రత్యేక దృష్టి సాధించాలని పేర్కొన్నారు. జాతర సందర్భంగా భక్తులకు చేసిన ఏర్పాట్లు, రవాణా, ఇతర సౌకర్యాలు, భక్తులు పాటించాల్సిన సూచనలపై విస్తృత స్థాయిలో సమాచారాన్ని అందించాలని తెలిపారు. మేడారానికి వచ్చే ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ నియంత్రణకు గాను డ్రోన్‌లను ఉపయోగించుకోవాలని సూచించారు.. అదేవిధంగా, జాతర సమాచారాన్ని, నియమ నిబంధనలను తెలియచేసే ప్రత్యేక యాప్‌ను/ క్యూ.ఆర్ కోడ్ రూపొందించి విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. మేడారం జాతరపై ములుగు జిల్లా యంత్రాంగం రూపొందించిన ప్రత్యేక లోగో, యాప్, వీడియోలను మంత్రులు సీతక్క, లక్ష్మణ్ కుమార్, సి.ఎస్ రామకృష్ణ రావులు ఆవిష్కరించారు.

## ధాన్యం మాయం

(మొదటి పేజీ తరువాయి)

మళ్లింపు, కొరత, దుర్వినియోగానికి పాల్పడినట్లు వెలుగులోకి వచ్చిందన్నారు. మిగతా 5 మిల్లులకు నోటీసులు జారీ చేసి పర్యవేక్షణలో ఉంచామన్నారు. తనిఖీల్లో 1.90 లక్షల క్వింటాళ్లకు పైగా ప్రభుత్వ ధాన్యంతో పాటు 1.72 లక్షల బ్యాగుల సిఎంఆర్ స్టాక్ మాయమైనట్లు గుర్తించగా, దీని విలువ రూ. 60 కోట్లకు మించి ఉంటుందని అంచనా వేశారు. నారాయణపేట జిల్లాలో రెండు రైస్ మిల్లుల్లో రూ.15.91 కోట్ల విలువైన పాడీ కొరత, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలో రూ.19.73 కోట్ల మేర స్టాక్ మాయం, సూర్యాపేట జిల్లాలో రూ.19.32 కోట్ల విలువైన ప్రభుత్వ పాడీ మళ్లింపు, పెద్దపల్లి జిల్లాలో రూ.11.38 కోట్ల విలువైన బియ్యం కొరత, మహబూబాబాద్ జిల్లాలో రూ.4.86 కోట్ల మళ్లింపు, రంగారెడ్డి జిల్లాలో రూ. 0.88 కోట్ల విలువైన సిఎంఆర్ స్టాక్ అక్రమాలు వెలుగు చూశాయి.

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం పూసాల గ్రామానికి చెందిన జనకిరామ ఇండస్ట్రీస్ రైస్ మిల్లును సివిల్ సప్లయ్స్ శాఖ షోకాజ్ నోటీసుతో మూసివేశారు. ఇదివరకే ఇదే తరహా అక్రమాలకు పాల్పడిన మంథని మారుతి ఇండస్ట్రీస్ కేసులో క్రిమినల్ చర్యలు పూర్తయ్యాయి.

**కేసులు.. లైసెన్సుల రద్దుకు సిఫారసు..**

అక్రమాలకు పాల్పడిన మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయనున్నట్లు విజిలెన్స్ తెలిపింది. ప్రభుత్వ నష్టాల రికవరీ, లైసెన్సుల రద్దు, బ్లాక్‌లిస్టింగ్, చట్టపరమైన చర్యల కోసం అన్ని ప్రభావిత జిల్లాల్లో సివిల్ సప్లయ్స్ శాఖకు రిక్విజిషన్లు పంపించారు. పేదల కోసం ఉద్దేశించిన పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ ఆహార ధాన్యాలపై ఎలాంటి అక్రమాలను సహించబోమని విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ స్పష్టం చేసింది. జీరో టాలరెన్స్ పాలసీతో మరిన్ని తనిఖీలు కొనసాగుతాయని వెల్లడించింది. ప్రభుత్వ నిధులు, వనరుల దుర్వినియోగంపై సమాచారం ఉన్నవారు టోల్ ఫ్రీ నంబర్ 14432 కు తెలియజేయాలని విజిలెన్స్ శాఖ ప్రజలను కోరింది.

## గర్హనీయం

(మొదటి పేజీ తరువాయి)

ఓ ప్రకటనలో ఆయన స్పష్టం చేశారు. స్వీయ నియంత్రణ, సమాజం పట్ల బాధ్యతగా ప్రవర్తించడం చేతగాకపోతే మీ భావ ప్రకటనా స్వేచ్ఛను మరొకరు నియంత్రించకుండా మీకు మీరే ఆ బాధ్యతల నుంచి తప్పుకుంటే మంచిదని ఆయన సూచించారు. 'తమ బాధ్యతను అత్యంత సమర్థవంతంగా నిర్వహించే యువ అధికారిణిల పట్ల అసభ్యంగా, బాధ్యతా రహితంగా భావ ప్రకటన స్వేచ్ఛ పేరుతో అమర్యాదగా, వారి వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేవిధంగా రాయడం, మాట్లాడడం అత్యం త గర్హనీయం. పురుషాధిక్యత భావజాలంతో కూడిన ప్రమాదకరమైన దుశ్చర్య' అని తప్పుబట్టారు.

## 18న సిపిఐ శతాబ్ది ఉత్సవ ముగింపు సభ

## బహిరంగ సభ ప్రదర్శకులకు సూచనలు

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా ఖమ్మంలో ఈనెల 18న మధ్యాహ్నం 3 గంటలకు ఎస్ఆర్ అండ్ బిజిఎన్ఆర్ కళాశాల మైదానంలో బహిరంగ సభ జరగనుంది. ఈ బహిరంగ సభకు సంబంధించి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు చేసిన సూచనలు ఈవిధంగా ఉన్నాయి.

1. ప్రదర్శన కచ్చితంగా మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమవుతుంది.
2. బహిరంగ సభ మధ్యాహ్నం 3 గంటలకు కళాశాల మైదానంలో ప్రారంభమవుతుంది.
3. అంతకు ముందే కళా రూపాల ప్రదర్శన ప్రారంభమవుతుంది.
4. జనసేవాదళ్ (ఖాకి ప్యాంట్, రెడ్ షర్ట్, రెడ్ టోపీ, షూస్) వాలంటీర్ల కవాతు పెవిలియన్ మైదానం నుంచి ప్రారంభమవుతుంది.
5. పాలేరు, ఎఫ్‌సిఐ బైపాస్ ద్వారా వచ్చే వాహనాల ద్వారా దిగిన వారు నయాబజార్ కళాశాల వద్ద నుండి ప్రదర్శనగా బహిరంగ సభా స్థలికి చేరుకోవాలి.
6. రెండవ ప్రదర్శన వైరా రోడ్డులోని శ్రీశ్రీ విగ్రహం వద్ద నుంచి ప్రారంభమవుతుంది. వైరా రోడ్డు ద్వారా వచ్చే వాహనాల వారు ఈ ప్రదర్శన ద్వారా సభా స్థలికి చేరుకోవాలి.
7. తెలంగాణ జిల్లాలు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన జనసేవాదళ్ వాలంటీర్లు జనవరి 18న ఉదయం 11 గంటలకు పెవిలియన్ మైదానంకు చేరుకోవాలి.
8. రైళ్ల ద్వారా వచ్చేవారందరూ నయాబజార్ కళాశాల నుండి ప్రారంభమయ్యే ప్రదర్శనలో పాల్గొనాలి. ఉమ్మడి నల్గొండ, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, మహబూబ్ నగర్, హైదరాబాద్ జిల్లాలు, ఖమ్మం జిల్లా పాలేరు నియోజక వర్గం నుంచి వాహనాల్లో వచ్చిన ప్రజలు నయాబజార్ కళాశాల మైదానంకు చేరుకుని అక్కడి ప్రదర్శనలో పాల్గొనాలి.
9. మొదటి ప్రదర్శనకు సిపిఐ ఏపి రాష్ట్ర కార్యదర్శి జి. ఈశ్వరయ్య, సిపిఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శులు తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు, ఈటి నర్సింహా, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ నేతృత్వం వహిస్తారు.
10. శ్రీశ్రీ విగ్రహం నుండి ప్రారంభమయ్యే ప్రదర్శనకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, వైరా, సత్తుపల్లి, మధిర నియోజక వర్గాలు, ఆంధ్రప్రదేశ్ నుండి వాహనాల్లో వచ్చే వారందరూ శ్రీశ్రీ విగ్రహం వద్దకు చేరుకోవాలి.
11. ఈ ప్రదర్శనకు సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్‌పాషా, ఖమ్మం జిల్లా సహయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డిలు నేతృత్వం వహిస్తారు. ఈ ప్రదర్శనలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర సమితి సభ్యులతో పాటు భద్రాద్రి కొత్తగూడెం ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొనాలి.
12. వాహనాలు కార్యకర్తలను దింపిన తర్వాత మొదటి ప్రదర్శనకు సంబంధించిన వాహనాలు పెద్ద తండా వద్ద, వైరా వైపు నుంచి వచ్చే వాహనాలు ఎస్ఆర్ గార్డెన్స్ వద్ద, ఖాళీ స్థలాల్లో పార్కింగ్ చేయాలి.
13. తెలంగాణ జిల్లాల నుంచి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి వచ్చే కళాకారులు, డప్పు దళాలు, కోలాటం, ఇతర కళాకారులు జనవరి 18న మధ్యాహ్నం పెవిలియన్ మైదానంకు చేరుకోవాలి. జనసేవాదళ్ ప్రదర్శన తర్వాత కళాకారుల ప్రదర్శన ఉంటుంది.

కవిత కాంగ్రెస్‌లో చేరతారన్న

## ప్రచారం అవాస్తవం

టిపిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** మాజీ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత కాంగ్రెస్ పార్టీలో చేరతారన్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ స్పష్టం చేశారు. బిఆర్ఎస్‌కు గతం తప్ప భవిష్యత్ లేదని, బిజెపికి రాష్ట్రంలో సత్తా చూపే స్థితి అంత కన్న లేదని ఆయన పేర్కొన్నారు. మంగళవారం మహేశ్ కుమార్ మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. మాజీ ఎమ్మెల్సీ కె.కవిత వ్యాఖ్యాలకు బిఆర్ఎస్ నేతల నుంచి సమాధానమే లేదని దీంతో ప్రజలంతా పెద్ద ఎత్తున అవినీతి జరిగినట్లు నమ్ముతున్నారని మహేశ్ కుమార్ పేర్కొన్నారు. బిజెపి హిందూ సెంటిమెంట్ తో ఎన్నిసార్లు ప్రజలను మద్దతు పొందేందుకు దేవుళ్లను రాజకీయాల్లోకి లాగి లబ్ది పొందాలని చూస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో 90 శాతం హిందువులేనని తామంతా దేవుళ్లను పూజిస్తామని, దేవుళ్లను దేవుళ్ళగానే చూడాలని కానీ బిజెపి భగవంతుడిని రాజకీయాల్లోకి లాగి ఓటు బ్యాంకు పెంచుకునేందుకు యత్నిస్తోందన్నారు. తమ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల అవసరాలకు తగ్గట్లు పాలన కొనసాగిస్తోందని, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలో అమలు చేయడం లేదని గుర్తు చేశారు. మంత్రుల శాఖల విషయంలో ముఖ్యమంత్రి జోక్యం లేదన్నారు. మొదటిసారి హైదరాబాద్ బయట కాబినెట్ సమావేశం పెట్టడం శుభ పరిణామమని మహేశ్ కుమార్ పేర్కొన్నారు. జిల్లాలను తీసెయ్యాలన్న ఆలోచన లేదని, అయితే బిఆర్ఎస్ హాయంలో జిల్లాల విభజన పూర్తిగా అశాస్త్రీయంగా జరిగిందని, దీంతో కమిటీ వేసి శాస్త్రీయంగా మార్పులు చేర్పులు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భావిస్తున్నారని మహేశ్ కుమార్ చెప్పారు. మున్సిపల్ ఎన్నికల్లో రెబల్స్ లేకుండా చర్యలు తీసుకుంటామని, పార్టీ మారిన నియోజక వర్గాల్లో పార్టీ నాయకులకు ఇబ్బంది లేకుండా చూస్తామని వెల్లడించారు.

ప్రజల దృష్టిని మరల్చడానికి

## ప్రభుత్వం డ్రామాలు

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.రామారావు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** పాలనా వైఫల్యాల నుండి ప్రజల దృష్టిని మరల్చడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తరచూ అటెన్షన్ డైవర్షన్ డ్రామాలు ఆడుతోందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి.రామారావు మండిపడ్డారు. అధికార పక్షానికి సన్నిహితంగా ఉండే ఒక టివి ఛానెల్ ఒక మంత్రిపై వేసిన వార్తా కథనాన్ని కేవలం ఉటంకించినందుకు అనేక ఇతర ఛానెళ్లు, డిజిటల్ మీడియా హ్యాండిళ్లపై దర్యాప్తు చేసేందుకు ఏకంగా సిట్‌ను ఏర్పాటు చేయడం విడ్డూరమని ఆయన మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నిజంగానే ప్రత్యేక దర్యాప్తు చేయాల్సి వస్తే కాంగ్రెస్ పార్టీ అన్యాయాలు, అక్రమాలపైన చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఎఐసిసి కార్యదర్శి , రేవంత్ సన్నిహితుడు సంపత్ కుమార్ ఒక నేషనల్ హైవే కాంట్రాక్టర్‌ను మారణాయుధాలతో బెదిరించి రూ. 8 కోట్లు డిమాండ్ చేసినా ఎటువంటి చర్యలు లేవని ఆరోపించారు.



అన్ని వర్గాల ప్రజలు, వృత్తుల సమస్యల పరిష్కారానికి

## సిపిఐ అనేక పోరాటాలు

సమస్యలను తమ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు చట్టసభలలో ప్రస్తావిస్తున్నారు : పల్లా వెంకటరెడ్డి

**'తెలంగాణ రాష్ట్ర గీత పని వారల సంఘం క్యాలెండర్ -2026' ఆవిష్కరణ**

**ప్రజాపక్షం/హైదరాబాద్:** అన్ని వర్గాల ప్రజలు, వృత్తుల సమస్యల పరిష్కారానికి భారత కమ్యూనిస్టు పార్టీ అనేక పోరాటాలు చేస్తూనే, ఆ సమస్యలను తమ ఎంఎల్ఎ, ఎంఎల్‌సిలు చట్టసభలలో ప్రస్తావిస్తున్నారని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట రెడ్డి అన్నారు. శాసనసభ సమావేశాలు ఎక్కువ రోజులు జరిగితే మరిన్ని ప్రజా సమస్యలను చట్టసభల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు అవకాశం ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణ సాయుధ పోరాట కాలంలో 'దున్నేవాడిదే భూమి' అనే నినాదానికి ఎంత ప్రాధాన్యత ఉన్నదో స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు బొమ్మగాని ధర్మభిక్షం నినదించిన 'గీసే వాడిదే చెట్టు' అనే నినాదానికి అంతే ప్రాధాన్యత ఉన్నదని, ఇప్పటికీ ప్రజల మనసులో ఉండిపోయిందని గుర్తు చేశారు. 'తెలంగాణ రాష్ట్ర గీత పనివారల సంఘం రూపొందించిన 'నూతన సంవత్సర క్యాలెండర్–2026'ను సిపిఐ సీనియర్ నాయకుడు చాడ వెంకట రెడ్డి, సిపిఐ ఎంఎల్‌సి నెల్లికంటి సత్యంతో కలిసి పల్లా వెంకట రెడ్డి ఆవిష్కరించారు. మఖ్దూంభవన్‌లోని రాజ్‌బహదూర్ గౌర్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర గీత పని వారల సంఘం అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పల్లా వెంకట రెడ్డి మాట్లాడుతూ బొమ్మగాని ధర్మభిక్షం తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశ వ్యాప్తంగా గీత పనివారల సంఘాన్ని విస్తరించారని, అనేక ఉద్యమాలను చేపట్టారని, తద్వారా అనేక హక్కులను సాధించారని గుర్తు చేశారు. నీరా శీతల పానియంగా మారాలన్న బొమ్మగాని ధర్మభిక్షం కోరిక అమలులోకి వచ్చినప్పటికీ, మరింతగా క్షేత్రస్థాయిలోకి వెళ్లాల్సి ఉందన్నారు. అధికారం కోల్పోతే కనుమరుగైన రాజకీయ పార్టీలు ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో అధికారంలో లేక పోయినప్పటికీ పెద్ద ఎత్తున ఎంఎల్ఎలు గెలువకపోయినప్పటికీ నిత్యం ప్రజల కోసం పోరాటం చేయడం వల్లనే సిపిఐ వందేళ్లను పూర్తి చేసుకుని నిలబడిందని వివరించారు. ఖమ్మంలో ఈ నెల 18న జరగనున్న సిపిఐ శతవసంతాల భారీ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

చాడ వెంకట రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, స్వాతంత్ర్య సమరయోధుడు బొమ్మగాని ధర్మభిక్షం తెలంగాణ రాష్ట్ర గీత పనివారల సంఘాన్ని స్థాపించి అనేక పోరాటాల ద్వారా హక్కులను సాధించారని గుర్తు చేశారు. ఈ సంఘం సహకార సంఘాల ఏర్పాటును, ఎక్స్‌గ్రేషియాను చెల్లించడాన్ని సాధించిందన్నారు. నెల్లికంటి సత్యం మాట్లాడుతూ బొమ్మగాని ధర్మభిక్షం గీత కార్మికులను సమీకరించి, అనేక పోరాటాలు చేపట్టారని, అదే ఒరవడిలోనే గీత పనివారల సంఘం పని చేస్తుందని, ఈ సంఘానికి చారిత్రాత్మక పోరాట చరిత్ర ఉన్నదని అన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం వద్ద అనేక సమస్యలు పె ండింగ్‌లో ఉన్నాయని,వాటిని సాధించుకునేందుకు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ప్రపంచీకరణ,సరళీకరణ విధానాలతో గీత, చేనేత, గొర్ల తదితర వృత్తులను ధ్వంసం చేసేందుకు ప్రయత్నాలు కొనసగుతున్నాయని విమర్శించారు.

బొమ్మగాని ప్రభాకర్ మాట్లాడుతూ ఈనెల 18న ఖమ్మంలో జరిగే సిపిఐ శతవసంతాల ముగింపు సభలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పెండింగ్‌లో ఉన్న రూ.12 కోట్ల ఎక్స్‌గ్రేషియా బకాయిలు, గీత వృత్తిదారులకు నామమాత్రంగానే కిట్స్ అందజేస్తున్నారని, ఏజెన్సీ ప్రాంతాల్లో గతంలో గీత కార్మికులకు ఉన్న సొసైటీలను 1/70 చట్టం కింద రద్దు చేసిన హక్కులను తిరిగి పునరుద్ధరించాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్, తెలంగాణ రాష్ట్ర పనివారల సంఘం ఉపాధ్యక్షులు కెవిఎల్, పండ్ల రాములు గౌడ్, ప్రధాన కార్యదర్శి డి.జి.సాయిలు గౌడ్, కోఆర్డినేటింగ్ సెక్రెటరీ బొమ్మగాని నాగభూషణం, ఎస్‌టియుటిఎస్ రాష్ట్ర అధ్యక్షులు జి.సదానందం గౌడ్, ప్రధాన కార్యదర్శి జుట్టు గజేందర్, తెలంగాణ రాష్ట్ర పనివారల సంఘం నాయకులు మారగోని ప్రవీణ్ గౌడ్, పర్వతాలు గౌడ్, యాదయ్య, పోలగాని రవికిషోర్, సుధాకర్, డి.జి.నరేంద్ర ప్రసాద్, కె. శ్రీశైలం గౌడ్, గద్దమీది హరినాథ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


**హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ**
hmda Growing Global
స్వర్ణ జయంతి కాంప్లెక్స్, అమీర్‌పేట్, హైదరాబాద్ - 500038.

బహిరంగ ప్రకటన - సవరణ

**లేఖ సంఖ్య: 3098/RDPs/Plg/HMDA/2025/P, తేదీ: 09.01.2026**

బైరాగిగూడ నుండి నార్సింగి (శంకర్‌పల్లి హైదరాబాద్ రోడ్డు) వరకు మరియు మంచిరేవుల (కారిడార్ నెం. 131) వరకు కలిపే ప్రతిపాదిత మిస్సింగ్ లింక్ రోడ్డు - సవరణ.
రంగారెడ్డి జిల్లా, గండిపేట మండలం, మంచిరేవుల గ్రామానికి చెందిన సర్వే నెం.293 కి బదులుగా సర్వే నెం.298 అని **ది హిందూ మరియు ప్రజాపక్షం (హైదరాబాద్ ఎడిషన్లు)** పత్రికలలో **12.11.2025**న ప్రచురించిన ప్రకటనకు **సవరణ.** పై వివరాలు http://hmda.gov.in// వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి.

DIPR R.O. No. : 13675-PP/CL/ADVT/1/2025-26, Date: 13-01-2026 సం/- మెట్రోపాలిటన్ కమిషనర్

**తెలంగాణ ప్రభుత్వం, అటవీ శాఖ.**

షార్ట్ ఇ-టెండర్ నోటీస్

2025-26 కాలంలో (1) పనికోసం ప్రచురించబడిన ఫైల్ నెం. 2178/S6/2025, తేదీ 13.01.2026 అంటే, Compt. No. 335 &336 మాంబాపూర్ అర్బన్ ఫారెస్ట్ పార్క్ గుమ్మడిదల బీట్ మరియు సెక్షన్, సంగారెడ్డి రేంజ్, సంగారెడ్డి జిల్లా, చార్మినార్ సర్కిల్, హైదరాబాద్ వద్ద గెజిబో యొక్క నిర్మాణం tender ID: 669517 ద్వారా ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారమ్‌లో పని వివరాలను @www.tender.telangana.gov.in.కు లాగిన్ అయ్యి చూడవచ్చు.

| క్ర.సం. | పని పేరు | అంచనా మొత్తం రూ.లలో |
|---|---|---|
| 1 | సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి రేంజ్, గుమ్మడిదల బీట్ మరియు సెక్షన్, మాంబాపూర్ అర్బన్ ఫారెస్ట్ పార్క్ Compt No. 335 & 336 వద్ద గెజిబో యొక్క నిర్మాణం | రూ.14,10,710/- |
| 2 | టెండర్ డాక్యుమెంట్ యొక్క డౌన్‌లోడ్ మరియు బిడ్ డాక్యుమెంట్ సమర్పణ | 14.01.2026&10:30 AM To 23.01.2026 @ 3: 00 PM |
| 3 | టెక్నికల్ బిడ్ ప్రారంభ తేదీ | 23.01.2026 @ 4.00PM |
| 4 | ధర బిడ్ ప్రారంభ తేదీ | 23.01.2026 @ 4.30PM |

**కార్యాలయం అడ్రస్ :-** జిల్లా అటవీ అధికారి, సంగారెడ్డి, మల్కాపూర్ X రోడ్ దగ్గర, రాంచంద్రారెడ్డి కాలనీ, సంగారెడ్డి-502001 (కాంటాక్ట్ నెం. 8142412347).

సం/- డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసర్, సంగారెడ్డి.

DIPR R.O. No. : 13688-PP/CL/ADVT/1/2025-26, Date: 13-01-2026

**గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్**
GHMC
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-19, ఆర్‌జెఎన్ఆర్, జిహెచ్ఎంసి.

EOI No./EE/Cir-19/CRZ/GHMC/2025-26 తేది: 13.01.2026

| క్ర.సం. | పని పరిధి |
|---|---|
| 1 | హైదరాబాద్, జిహెచ్ఎంసి, జంగంమెట్ సర్కిల్-24 లోని ఖాద్రీ-ఇ-చమాన్ వార్డులో జంగంమెట్ సర్కిల్ కార్యాలయ భవనానికి ఫర్నీచర్ అందించడం. |

మరిన్ని వివరాలు https://www.ghmc.gov.in టెండర్ నోటిఫికేషన్స్‌లో చూడవచ్చు. ఇఓఐ ప్రారంభం: 16.01.2026న మ.3.00గం.ల నుండి, **బిడ్ దాఖలుకు ఆఖరి తేది:** 19.01.2026న మ.3.00గం.ల వరకు. **సంప్రదించవలసిన చిరునామా:** ఒ/ఒ. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, రాజేంద్రనగర్ సర్కిల్-11, ఆర్‌జెఎన్ఆర్, జిహెచ్ఎంసి. ఫోన్ నెం. 9989930608. ఇమెయిల్ ఐడి: eec11.ghmc2@gmail.com.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, రాజేంద్రనగర్ సర్కిల్-19, జిహెచ్ఎంసి.

DIPR R.O. No. : 13710-PP/CL/ADVT/1/2025-26, Date: 13-01-2026


**ఎగరాలి ఎగరాలి మన ఎర్రజెండా – ఎదురుబెదురూ లేక..**

# చలో ఖమ్మం

**2026 జనవరి 18**
**సిపిఐ శతవార్షికోత్సవ సభకు**

# జాతీయోద్యమంలోంచి ప్రభవించిన ఆంధ్రా సిపిఐ

భారత కమ్యూనిస్టు పార్టీలో ఆంధ్రా యూనిట్ ఆదినుంచీ ముఖ్యమైన భాగంగా ఉంది. 19వ శతాబ్దం చివరి దశాబ్దాల్లో సామాజిక – మత సంస్కరణ ఉద్యమాలు, రెండోవైపున జాతీయోద్యమం ఆంధ్ర ప్రాంతంలో బలంగా సాగాయి. అప్పటికి ఆంధ్ర రాష్ట్రం లేదు. ఆంధ్ర ప్రాంతం బ్రిటీషు వారి ఏలుబడిలోని మద్రాసు స్టేట్‌లో భాగంగా ఉండేది. ఆంధ్ర ప్రజలకు విజయవాడ రాజకీయ, సాంస్కృతిక కేంద్రం. మద్రాసు ప్రెసిడెన్సీలో సింగారవేలు చెట్టియార్ కమ్యూనిస్టు భావజాలం వ్యాప్తిచేశారు. 1925 డిసెంబరులో కాన్పూర్‌లో సిపిఐ ఆవిర్భావ సభకు అధ్యక్షుడు వారే. ఆయన 1923లో 'లేబర్ కిసాన్ గెజిట్' పత్రిక ప్రారంభించారు. భారతదేశంలో తొలిసారి మేడే జరిపిందీ, ఎర్రజెండా ఎగురవేసిందీ ఆయనే. ఆ తర్వాత దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటు చేసేందుకు అమీర్ హైదర్‌ఖాన్ మద్రాసు వచ్చారు. ఆయన అక్కడ విద్యార్థులుగా ఉన్న కంభంపాటి సత్యనారాయణ (సీనియర్), పుచ్చలపల్లి సుందరయ్యలను కలుసుకున్నారు. ఆంధ్రలో సిపిఐ వ్యవస్థాపక సభ్యుల్లో వారున్నారు. 1932లో వారు ''యంగ్ వర్కర్స్ లీగ్'' ఏర్పాటు చేశారు. అమీర్ హైదర్‌ఖాన్ అరెస్టు అయినారు. 1934లో లీగ్ నిషేధానికి గురైంది.

1920, 1930 దశాబ్దాల్లో ఆంధ్రలో అక్టోబర్ సోషలిస్టు విప్లవ ప్రభావం ప్రవేశించింది. 1932లో జి.వి.కృష్ణారావు లెనిన్‌పై ఆంగ్లంలో పుస్తకం ప్రచురించారు. 1930వ దశకంలో ఆంధ్ర ప్రాంతంలో వామపక్ష భావజాలంతో ఏర్పడిన పలు సంస్థల్లో ముఖ్యమైనది సిపిఐ ఆంధ్రశాఖ. సహాయ నిరాకరణోద్యమం, శాసనోల్లంఘన ఉద్యమం, బెనారస్ యూనివర్సిటీలో చదువుకుంటున్న తెలుగు విద్యార్థులు, విప్లవ టెర్రరిజం నుంచి ఉత్తేజం పొందినవారు, అక్టోబర్ విప్లవానికి ఆకర్షితులైనవారు, జైళ్ల నుంచి విడుదలైన యువకులు – ఇలా వివిధ స్రవంతుల నుంచి కమ్యూనిస్టు పార్టీలోకి వచ్చారు. వారిని సమీకరించేందుకు సుందరయ్య చొరవ తీసుకున్నారు. ఆంధ్రలో కమ్యూనిస్టు ఉద్యమ వ్యవస్థాపకులు ప్రధానంగా జాతీయోద్యమం నుంచి వచ్చారు. సుందరయ్య, కంభంపాటి (సీనియర్), పుత్సల సత్యనారాయణ, తుమ్మల వెంకట్రామయ్య, మద్దుకూరి చంద్రశేఖరరావు, చలసాని వాసుదేవరావు, డాక్టర్ చెలికాని రామారావు, ఉప్పల లక్ష్మీ నారాయణ, ప్రతాప రామసుబ్బయ్య, పెండ్యాల లోకనాథం, పందిరి మల్లిఖాస్తునరావు ప్రముఖులు. బెనారస్ యూనివర్శిటీ నుంచి కమ్యూనిస్టులుగా తిరిగి వచ్చిన వారిలో ప్రముఖులు పోలేపెద్ది నరసింహమూర్తి (1934లో ఆంధ్రలో సిపిఐ కన్వీనర్, కార్యదర్శి), చండ్ర రాజేశ్వరరావు, జొన్నలగడ్డ రామలింగయ్య, పి.వి. రాఘవయ్య, కాట్రగడ్డ నారాయణరావు, పులుపుల వెంకటశివయ్య, నందూరి ప్రసాదరావు వగైరా. ఆంధ్రలో గదర్‌పార్టీ నుంచి కమ్యూనిస్టు పార్టీలోకి వచ్చిన ముఖ్యుడు దరిశి చెంచయ్య. ఆంధ్రలోని వివిధ జిల్లాల్లో మార్క్సిజంతో ప్రభావితులైన యువకులు 1934 సెప్టెంబర్‌లో విజయవాడలో సమావేశమై 7గురితో ఆంధ్ర ప్రాంతానికి సిపిఐ ప్రొవిన్షియల్ కమిటీ ఏర్పాటు చేసుకున్నారు.

ఆంధ్రలో కమ్యూనిస్టు భావజాల వ్యాప్తిలో సాహిత్యరంగం, మార్క్సిస్టు సాహిత్యం ప్రచురించిన ప్రచురణాలయాలు ముఖ్యమైన పాత్ర పోషించాయి. కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ ఏర్పాటు చేయటం కూడా ముఖ్యఘటన. సిపిఐ సభ్యత్వం లభించటం మహాకష్టంగా ఉన్న ఆ రోజుల్లో అప్పటికి సభ్యుల సంఖ్య 100కి చేరినట్లు 1935 సెప్టెంబర్‌లో సుందరయ్య కేంద్ర కమిటీకి తెలిపారు.

సిపిఐ తొలి ఆంధ్రా ప్రొవిన్షియల్ మహాసభ 1936 జనవరి 29న కాకినాడలో జరిగింది. కేంద్ర కమిటీ ఎస్.వి.ఘాటేను పంపింది. సుందరయ్య కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు. అప్పుడు ఆంధ్రలో 450 మంది జమీందారులున్నారు. జమీందారీ ప్రాంతాలు, రైత్వారీ ప్రాంతాలు రెండింటిలోనూ రైతుల్ని ఆర్గనైజ్ చేయటానికి, పోరాటాల నిర్వహణకు కమ్యూనిస్టులు గట్టిగా ప్రయత్నించారు. ఆంధ్ర కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో ప్రసిద్ధమైనది 1937లో నిర్వహించిన కొత్తపట్నం (ఇప్పుడు ప్రకాశం జిల్లా) వేసవి రాజకీయ పాఠశాల. బాట్లీవాలా, ఎస్.ఎ.డాంగే, సజ్జాద్ జహీర్, సహజానంద, దినకర్‌మెహతా, ఇందూలాల్ యాగ్నిక్, జయప్రకాశ్, ఆచార్య పట్వర్ధన్ అధ్యాపకులుగా హాజరైనారు. 180 మంది విద్యార్థులుగా పాల్గొన్నారు. 15 రోజుల తర్వాత మద్రాసు ప్రెసిడెన్సీ తాత్కాలిక ప్రభుత్వం 1937 మే 18న దాన్ని నిషేధించింది. లాఠీచార్జి చేసి విద్యార్థుల్ని చెదరగొట్టారు. 1938 మే నెలలో మంతెనవారిపాలెంలో జరిగిన పాఠశాల కూడా కమ్యూనిస్టు బీజాలు బలంగా నాటింది.

పార్టీ రెండవ మహాసభ 1938 జూన్‌లో విజయవాడలో జరిగింది. కేంద్ర కమిటీ నుంచి పి.సి.జోషీ హాజరైనారు. సుందరయ్య కార్యదర్శిగా, ఏడుగురితో – రాజేశ్వరరావు, మద్దుకూరి, వాసుదేవరావు, అల్లూరి సత్యనారాయణరాజు, పి.నరసింహమూర్తి, కె.శేషయ్య, పి.వి. శివయ్యలతో కమిటీ ఎన్నుకోబడింది.

1937 జులై 3 నుంచి 1938 మార్చి 27 వరకు కొమ్మారెడ్డి సత్యనారాయణ, చలసాని వాసుదేవరావు నాయకత్వంలో ఇచ్ఛాపురం (శ్రీకాకుళం) నుంచి మద్రాసు అసెంబ్లీకి నిర్వహించిన రైతాంగ పాదయాత్ర చరిత్రాత్మకమైంది. 1664 మైళ్ల పాదయాత్రలో కమ్యూనిస్టులు ప్రముఖపాత్ర వహించారు. రెండవ మహాసభ తర్వాత కాళీపట్నం, మునగాల, చల్లపల్లి, మందస, ముక్త్యాల, వెంకటగిరి జమీందారీల్లో రైతాంగ పోరాటాలు నిర్వహించింది.

1943 జులైలో విజయవాడలో పార్టీ మహాసభనాటికి సభ్యత్వం 3,250కి చేరింది. 650 మంది హోల్‌టైం క్యాడర్లు పనిచేస్తున్నారు. ఈ మహాసభ చంద్ర రాజేశ్వరరావును కార్యదర్శిగా ఎన్నుకుంది.

ఈ మహాసభ తర్వాత పార్టీ సాధించిన గొప్ప సాఫల్యం 1944 మార్చిలో అఖిలభారత రైతుసంఘం 8వ మహాసభను విజయవాడలో విజయవంతంగా నిర్వహించటం, లక్ష మంది రైతులతో బహిరంగ సభ నిర్వహణ. అప్పటికి ఆంధ్రలో రైతు సంఘం సభ్యత్వం 1,63,500. బందరు కాల్వ పూడికతీత ఎన్నదగింది. జమీందారీ వ్యతిరేక పోరాటాల కారణంగా ప్రకాశం మంత్రివర్గం పార్టీపై నిషేధం విధిస్తూ ఆర్డినెన్స్ జారీచేసింది.

ఆంధ్రలో చెప్పుకోదగ్గ పరిశ్రమలు లేవు. అందువల్ల ప్రెస్, జూట్, చేనేత, పొగాకు పరిశ్రమల్లో యూనియన్‌లు ఏర్పాటు చేసింది. పాకీ పనివారలను సంఘటిత పరిచింది. విద్యార్థి, యువజన, మహిళా సంఘాలు ఏర్పాటు చేసింది. 1948లో బుద్ధవరంలో నాల్గవ మహాసభలో రాజేశ్వరరావు కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు. పార్టీ 2వ కాంగ్రెస్ (కలకత్తా) నిర్ణయాల నేపథ్యంలో ప్రభుత్వం పార్టీని నిషేధించినందున అనేకమందిని అరెస్టు చేశారు. కొందరు రహస్య జీవితంలోకి వెళ్లారు. ప్రజాశక్తి వారపత్రిక ప్రచురణ నిషేధించబడింది.

ఆంధ్రకు పక్కనే ఉన్న తెలంగాణలో నిజాం నిరంకుశ పాలనకు, జమీందారీ, జాగీర్దారీ పీడనకు వ్యతిరేకంగా భారత యూనియన్‌లో సంస్థానం విలీనం కోసం ఆంధ్ర మహాసభ, కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో 1947 సెప్టెంబర్ 11న ప్రారంభమైన సాయుధ పోరాటానికి ఆంధ్ర పార్టీ దన్నుగా నిలిచింది. తెలంగాణ నాయకులకు ధన సహాయంతో పాటు అవసరమైనప్పుడు షెల్టర్ ఇచ్చింది. సుందరయ్య, రాజేశ్వరరావు ఈ పోరాటానికి మార్గదర్శకం వహించారు. రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వర్‌రావు, భీమిరెడ్డి నరసింహారెడ్డి, తదితర నాయకులు పీడిత రైతాంగాన్ని, ఇతర శ్రామిక ప్రజలను సమీకరించారు. 1948 సెప్టెంబర్ 18న కేంద్ర బలగాలు ప్రవేశించాయి. కేంద్రంతో ఒప్పందంతో నిజాం నవాబు లొంగిపోయాడు. పోరాట విరమణ అంశంపై పార్టీలో తీవ్రమైన విభేదాలతో చివరకు స్టాలిన్ సలహాతో 1951 అక్టోబర్ 21న ఉపసంహరించబడింది. ఈ పోరాటంలో, ముఖ్యంగా పోలీసు యాక్షన్ తర్వాత యూనియన్ సైన్యాల 'కమ్యూనిస్టుల ఏరివేత' పథకం వల్ల తెలంగాణ, ఆంధ్ర ప్రాంతాల్లో 4000 మంది కమ్యూనిస్టులు, రైతు మిలిటెంట్‌లు హతులైనారు.

హైదరాబాద్ స్టేట్ ఏర్పాటు కావటంతో తెలంగాణా కమ్యూనిస్టు మహాసభ జరిగింది. బద్దం ఎల్లారెడ్డి కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు.

జాతీయ పార్టీ గత వైఖరులు మార్చుకుని 1952 ఎన్నికల్లో పాల్గొనాలని నిర్ణయించింది. ఆంధ్ర ప్రాంతంలో కాంగ్రెస్ 40 అసెంబ్లీ సీట్లు గెలుచుకోగా, సిపిఐకి 41 లభించాయి. అప్పటికే ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం పెద్ద ఎత్తున ఉద్యమం సాగుతోంది. కమ్యూనిస్టు పార్టీ చురుకుగా పాల్గొంటున్నది. మద్రాసులో 50 రోజుల నిరాహారదీక్ష అనంతరం1952 డిసెంబర్ 15 రాత్రి పొట్టిశ్రీరాములు మరణించడంతో ఆంధ్ర రాష్ట్రం భగ్గుమంది. ప్రధాని నెహ్రూ 1952 డిసెంబర్ 19న ఆంధ్రరాష్ట్రం ఏర్పాటు ప్రకటించారు.

1955లో ఆంధ్రలో మధ్యంతర ఎన్నికల్లో సిపిఐ ఒంటెత్తుపోకడ, ప్రత్యర్థులందరూ ఏకం కావటంతో సిపిఐకి తీవ్రమైన ఎదురుదెబ్బ తగిలింది. అధికారంలోకి వస్తుందనుకున్న పార్టీ 15 సీట్లే గెలిచింది. ఆ తదుపరి భాష ప్రాతిపదికపై ఆంధ్ర – తెలంగాణ విలీనంతో 'విశాలాంధ్ర' రాష్ట్ర సాధనకోసం కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు పెద్ద ఎత్తున ఆందోళన చేశాయి. 1956 నవంబర్ 1న 'ఆంధ్రప్రదేశ్' సిద్ధించింది. 1956 జులై 2–7 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగిన విశాలాంధ్ర కమ్యూనిస్టు మహాసభను ఆంధ్ర పార్టీ మహాసభల వరుససంఖ్య కొనసాగింపుగా 7వ మహాసభగా పరిగణించారు. 41 మందితో రాష్ట్ర కమిటీ, 13 మందితో కార్యదర్శివర్గం, సి.రాజేశ్వరరావును కార్యదర్శిగా ఎన్నుకున్నారు.

తెలంగాణ సాయుధ పోరాటం విరమణనాటి నుంచీ కొనసాగుతూనే ఉన్న అంతర్గత భిన్నాభిప్రాయాలు, అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ పరిణామాలు 1964లో సిపిఐ చీలికకు దారితీశాయి. చీలిక కారణంగా పార్టీ శాసనసభ్యుల్లో 31మంది సిపిఐలో కొనసాగగా, 20 మంది సిపిఐ(ఎం)తో వెళ్లారు. ఆ తదుపరి క్రమేణా రెండు పార్టీల ఓట్లు, సీట్లు తగ్గుతూ వచ్చాయి. 2004 తర్వాత 2009 నుంచి 2023 వరకు రెండు పార్టీలకు శాసనసభలో ప్రాతినిధ్యమే లేదు. 2023 ఎన్నికల్లో కాంగ్రెస్‌తో సర్దుబాటు కారణంగా కొత్తగూడెం నుంచి కూనంనేని సాంబశివరావు గెలుపొందటంతో తెలంగాణ అసెంబ్లీలో పార్టీకి ప్రాతినిధ్యం లభించింది. అసమానత్యాగాలు చేసిన కమ్యూనిస్టులు ఎన్ని క్యాడర్ ఆందోళనలు నిర్వహించినా అవి ఓట్లు – సీట్లులోకి మారటం లేదు. పార్లమెంటరీ పంథా ఆచరించే పార్టీలు ఈ స్థితి గురించి లోతుగా ఆలోచించాలి, ఐక్యత ద్వారా దిద్దుబాటు చర్యలు తీసుకోవాలి.

తెలంగాణ రాష్ట్ర సాధనకై మలివిడత ఉద్యమం 2001 నుంచి ప్రజా ఉద్యమ స్వరూపం తీసుకోవటంతో అనేక చర్చల తదుపరి సిపిఐ 20వ కాంగ్రెస్ (2008–హైదరాబాద్) తెలంగాణ అనుకూల నిర్ణయం తీసుకుంది. 2014లో ప్రత్యేక రాష్ట్రావతరణ జరిగింది. దాంతో సిపిఐ మళ్లీ రెండు రాష్ట్ర యూనిట్‌లుగా వేరుపడింది.

**– గడ్డం కోటేశ్వరరావు**


### ఆంధ్ర/ఆంధ్రప్రదేశ్‌లో సిపిఐ కార్యదర్శులు


పోలేపెద్ది నరసింహమూర్తి (1934-36)



పి. సుందరయ్య (1936-1943)


చండ్ర రాజేశ్వరరావు (1943-1953) తిరిగి (1956-61)



మద్దుకూరి చంద్రశేఖరరావు (1953-1956)


నీలం రాజశేఖరరెడ్డి (1961-1971)


తమ్మారెడ్డి సత్యనారాయణ (1971-1978)


నల్లమల గిరిప్రసాద్ (1978-1992)


దాసరి నాగభూషణరావు (1992-1997)


సురవరం సుధాకరరెడ్డి (1997-2005)


కె.నారాయణ (2005-2014)


కె.రామకృష్ణ (2014-2025)


జి.ఈశ్వరయ్య (2025- )

## తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ



ప్రజాపక్షం/కొండమల్లేపల్లి : తాళం వేసి ఉన్న ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు రూ.67వేలు అపహరించిన సంఘటన మండల కేంద్రంలోని వాసవి బజార్‌లో మంగళవారం జరిగినట్లు ఎస్ఐ అజ్మీరా రమేష్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం కొండమల్లేపల్లిలోని వాసవి బజార్‌లో అద్దెకు ఉంటున్న కానమోని నాగరాజు సోమవారం సాయంత్రం తాళం వేసి అమ్మమ్మ ఊరు అయిన పెండ్లిపాకలకు వెళ్ళారు. తిరిగి ఉదయం ఇంటికి వచ్చి చూడగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి వెనుకభాగాన ఉన్న తలుపును పగులగొట్టి, ఇంట్లోకి వచ్చి బీరువాలో ఉన్న రూ.67 వేలను అపహరించినట్లు తెలిపారు. బాధితుడు నాగరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## స్కూల్‌కు స్థలం పరిశీలించిన కలెక్టర్



ప్రజాపక్షం/కొండమల్లేపల్లి : మండల పరిధిలోని కోల్‌ముంతల్‌పహాడ్ గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 202లో 25 ఎకరాలలో ప్రభుత్వం నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు మంగళవారం నల్లగొండ జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలించారు. త్వరితగతిన స్థల సేకరణ చేసి ప్రతిపాదనలను రూపొందించాలని ఆర్డీవో రమణారెడ్డికి సూచించారు. ఆయన వెంట తహశీల్దార్ నరేందర్, ఆర్ఐ ఒద్దు శ్రీనివాస్, సర్వేయర్ ఉన్నారు.

## కమ్యూనిస్టు పార్టీలు ఏకం కావాలి



ప్రజాపక్షం/భువనగిరి రూరల్ : కమ్యూనిస్టు పార్టీలు ఐక్యం కావలసిన అవసరం ఉన్నదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బొమ్మాయిపల్లి శాఖ సమావేశం మంగళవారం బద్దం వెంకట్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఈనెల 18 వ తేదీన ఖమ్మం నగరంలో 5 లక్షల మందితో గొప్ప బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈ బహిరంగ సభకు కమ్యూనిస్టు పార్టీల కార్యకర్తలతో సహా ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ బహిరంగ సభలో 40 దేశాలకు చెందిన కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధులే కాకుండా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా హాజరై సందేశం ఇవ్వబోతున్నారని తెలియజేశారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి దాసరి లక్ష్మయ్య, శాఖ కార్యదర్శి చింతల పెంటయ్య, నాయకులు బద్దం వెంకటరెడ్డి, కదారి మల్లేష్, గుండెబోయిన స్వామి, దాసరి యాదగిరి, షర్ఫుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పదస్థితిలో ఒకరు మృతి



ప్రజాపక్షం/మునగాల: మండలంలోని మాధవరం గ్రామ పంచాయతీ పరిధిలో ఓ ట్రాక్టర్ డ్రైవర్ అనుమానస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం దేశగాని అశోక్ (41) వృత్తిరీత్యా ట్రాక్టర్ డ్రైవర్ కాగా మంగళవారం గ్రామ శివారులో గల ఓ వ్యవసాయ బావిలో మృతదేహమై తేలాడు. పరిసర ప్రాంత తాలకు చెందిన రైతులు బావిలో తేలియాడుతున్న మృతదేహాన్ని గుర్తించి కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇదిలా ఉండగా అశోక్ మృతిపట్ల పలువురు పలు రకాలుగా అనుమానాలను వ్యక్త పరుస్తున్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో డిఎంహెచ్ఓ తనిఖీ

ప్రజాపక్షం/మద్దిరాల: స్థానిక 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని మంగళవారం డిఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్ సందర్శించారు. ల్యాబ్, దయాలసిస్ సెంటర్, ఫార్మా సెంటర్, రికార్డులను తనిఖీ చేసి రోగులతో స్వయంగా వారికి అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డాక్టర్లు విధులపై నిర్లక్ష్యం వహించకుండా తమ వృత్తిని కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరిండెంట్ శంకర్ నాయక్, డాక్టర్ దీపక్, డాక్టర్ శాలిని సిబ్బంది పాల్గొన్నారు.

## 23, 24 తేదీల్లో వర్కింగ్ జర్నలిస్టులకు శిక్షణ తరగతులు

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: నల్లగొండ జిల్లాకు చెందిన వర్కింగ్ జర్నలిస్టుల వృత్తి నైపుణ్యాలను పెంపొందించడంలో భాగంగా తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 23,24 తేదీలలో ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలంగాణ మీడియా అకాడమీ సెక్రెటరీ ఎన్.వెంకటేశ్వరరావు తెలిపారు.హైదరాబాద్‌లోని తెలంగాణ మీడియా అకాడమీ ఆడిటోరియంలో ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ శిక్షణలో పాల్గొనదలచిన ఆసక్తి ఉన్న జిల్లాకు చెందిన జర్నలిస్టులవారి పేర్లను ఈ నెల 20లోగా జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో నమోదు చేసుకోవాలని తెలిపారు. పూర్తి వివరాలకు,పేరు నమోదుకు నల్లగొండ జిల్లా సమాచార,పౌర సంబంధాల శాఖకార్యాలయంలో సంప్రదించాలని ఆయన కోరారు.జిల్లాలోని జర్నలిస్టులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## సభకు రావాలని ఇంటింటి ప్రచారం

ప్రజాపక్షం/గుండాల : ఈనెల 18న ఖమ్మం పట్టణంలో జరుగనున్న సిపిఐ వందేళ్ల భారీ బహిరంగ సభకు సిపిఐ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కుసుమాని హరిచంద్ర పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో సిపిఐ బహిరంగ సభ వాల్ పోస్టర్లను అంటించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు అండ సిపిఐ జెండా అని దున్నేవాడికే భూమి నినాదంతో లక్షలాది ఎకరాలు పేదలకు పంచిన ఘనమైన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీదని అన్నారు. దేశంలో 100 సంవత్సరాల ఉద్యమ పార్టీగా సిపిఐ ఖ్యాతి పొందిందని అన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య, కార్యవర్గ సభ్యులు కొమరయ్య, శ్రీను, ఆంజనేయులు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కరడుకట్టిన దోపిడీ దొంగలు అరెస్టు

### ఐదు లక్షల విలువగల బంగారు ఆభరణాలు స్వాధీనం




ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: కత్తితో బెదిరించి గాయపరిచి ఓ మహిళ మెడలో ఉన్న బంగారు పుస్తెలతాడు, చెవి దుద్దులు దొంగతనం చేసి పారి పోయిన వ్యక్తిని సిసిఎస్ పోలీసులు అరెస్టు చేశారని జిల్లా అడిషనల్ ఎస్పి జి రమేష్ తెలిపారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఏడాది నవంబర్ 28న కేతపల్లి మండలం ఇనుపాముల గ్రామానికి చెందిన ఉప్పుల వెంకటరమణ అనే మహిళ తన ఇంటి ముందు గేదెలను కట్టి వేస్తుండగా ఒక గుర్తు తెలియని వ్యక్తి వచ్చి బంగారు ఆభరణాలు దొంగిలించాడని కేతేపల్లి పోలీస్‌స్టేషన్ ఫిర్యాదుపై పోలీసులు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ఈకేసులోని నేరస్థులైన గునిగంటి మహేష్ అలియాస్ నాగరాజు అలియాస్ నాగ, బొటి పార్థవత్ వినయ్‌లను పట్టుకుని చేసి విచారించామన్నారు. గతంలో మహేష్ అలియాస్ 2012 నుండి 2017 పలు చోరీ, వాహనాల సెల్‌ఫోన్ దొంగతనాల వంటి 34 కేసుల్లో, 2018లో రాచకొండ పోలీస్ వారు పీడీ యాక్ట్‌లో అరెస్టు చేసి జైలుకు పంపించగా 2021లో చెర్లపల్లి సెంట్రల్ జైలు నుండి విడుదలయ్యాక తన చెడు అలవాట్లకు, ఖర్చులు తీర్చుకోవడానికి, మళ్లీ దొంగతనాలకు పాల్పడ్డారు. ఇనుపాములలో దొంగతనం చేసిన తరువాత కొర్లపహాడ్ టోల్ ప్లాజా వద్ద పట్టుబడి చేసి వారి వద్ద నుండి పుస్తెలతాడు, రెండు మోటార్ సైకిళ్లు, ఒక సెల్‌ఫోన్ స్వాధీనపర్చుకున్నామని తెలిపారు. ఈ దొంగతనం కేసును ఛేదించిన డిఎస్‌పి శివరాం రెడ్డి, సిఐ శాలిగౌరారం కొండల్ రెడ్డి, సీసీఎస్ సిఐ చంద్ర శేకర్ రెడ్డి, జితేందర్ రెడ్డి, ఎస్ఐ కేతేపల్లి సతీష్ సిబ్బందిని, సీసీఎస్ ఎస్ఐ విజయ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ విష్ణువర్ధన్ గిరి, వహిద్ పాషా, శ్రీనివాస్ రెడ్డి, ఫయాజ్, కానిస్టేబుల్ విజయ్ కుమార్‌లను అడిషనల్ ఎస్పి అభినందించారు.

## క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించాలి



ప్రజాపక్షం/దేవరకొండ : పట్టణంలోని జెడ్పిహైస్కూల్, ప్రభుత్వ పాఠశాల ఆవరణలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన దేవరకొండ యువ నాయకుడు నేనావత్ అభిలాష్‌నాయక్ ట్రోఫీ కబడ్డీ, క్రికెట్ ముగింపు కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పాల్గొని విజేతలకు బహుమతులను ప్రజా ప్రతినిధులు, క్రీడా నిర్వాహకులు, కుటుంబ సమేతంగా కలిసి ప్రథమ, ద్వితీయ బహుమతులను అందజేశారు. ఈసందర్భంగా ఎంఎల్‌ఏ బాలునాయక్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని గిరిజన ప్రాంత క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్‌విటి, శ్రీధర్‌గౌడ్, నిరంజన్, శేఖర్, సన్నీ, యూనుస్, రాంసింగ్, సందీప్, వెంకటేష్, ఆంజనేయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డు పాపం గత ప్రభుత్వానిదే

### ఎమ్మెల్యే వీరేశం



ప్రజాపక్షం/చిట్యాల: నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటి చెత్త డంపింగ్ యార్డును 1వ వార్డులో గల శివనేనిగూడెం గ్రామ శివార్లలో ఏర్పాటు గత ప్రభుత్వం చేసిన పాపమేనని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం విమర్శించారు. శివనేనిగూడెం గ్రామంలో మంగళవారం రోజున ఆయన పర్యటించి గ్రామ ప్రజలతో మమేకమై గ్రామ సమస్యలను ఆయన స్వయంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు డంపింగ్ యార్డు గురించి ప్రస్తావించగా గత ప్రభుత్వ హయాంలో ఈ ప్రాంతంలో చెత్త డంపింగ్ యార్డును ఏర్పాటు చేసి పెద్ద తప్పిదం చేశారని, దానిని జనవాసం లేని ప్రాంతానికి తరలించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. గ్రామంలో ఇండ్లులేని పేదవారికి వచ్చే మార్చినాటికి ఇందిరమ్మ ఇండ్లను కేటాయిస్తామన్నారు. అలాగే గ్రామంలోని చెరువు పూడికతీత కూడా తీయిస్తానని హామీ ఇచ్చారు. వచ్చే మున్సిపాలిటి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ వెన్నంటి ఉండి అభ్యర్థులను గెలిపించాలని ఈ సందర్భంగా వేముల కోరారు. ఆయన వెంట మున్సిపల్ కమీషనర్ దండు శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాసు, కనకదుర్గ ఆలయ చైర్మన్ మారగోని అంజనేయులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు జడల చినమల్లయ్య, నాయకులు వనమా వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

## సభ విజయవంతం కోసం ర్యాలీ




ప్రజాపక్షం/ఆలేరు : ఈనెల 18న ఖమ్మంలో జరిగే సిపిఐ వంద సంవత్సరాల ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆలేరు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో తెలంగాణ ప్రజానాట్యమండలి యాదాద్రి భువనగిరి జిల్లా ముఖ్య కళాకారుల సమావేశం ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షుడు పోతు ప్రవీణ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి జిల్లా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సిపిఐ శత సంవత్సర ఉత్సవాల సందర్భంగా జనవరి 18న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు ఈ జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో కవులు, కళాకారులు, శ్రామికులు పాల్గొని సభను జయప్రదం చేయాలని కోరుతూ ఆలేరు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య, తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షురాలు ఇంజ హేమలత, గిరవైన స్వామి, బొడ్డు ఆంజనేయులు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భ కోశ నివారణకు ప్రత్యేక శిబిరం



ప్రజాపక్షం/అడ్డగూడూరు : మండలంలోని లక్ష్మీ దేవి కాల్వ గ్రామంలో గర్భకోశ వ్యాధుల నివారణకు చికిత్స, గాలికుంటూ టీకాలను మంగళవారం గ్రామ ఉపసర్పంచ్ కంబాల వీరయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వల్లంభట్ల రవీందర్ రావు, వార్డు సభ్యులు ముత్తిలింగం, చిగుళ్ల గంగరాజు కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. గేదెలకు, ఆవులకు, మేకలకు టీకాలు వేశారు. గ్రామంలో గాలికుంటు వ్యాదిప్రబలింది. సకాలంలో వైధ్యశిభిరం ఎర్పాటుతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి సంతోష్, మాజీ ఉపసర్పంచ్ కన్నెబోయిన గంగరాజు, మాజీ పిఏసిఎస్ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొమ్మగాని లక్ష్మయ్య, పొన్నాల పుల్లయ్య, పశు వైద్య సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించడానికి దత్తత గ్రామాలు ఎంపిక

### యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు



ప్రజాపక్షం/బీబీనగర్ : ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడానికి దత్తత గ్రామాలను ఎంపిక చేసినట్లు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం మండలంలోని కొండమడుగు గ్రామంలో చదువుకున్న విద్యావేత్తలను ఎంపిక చేసి ప్రభుత్వ పాఠశాల చదువుతున్న విద్యార్థులకు ట్యూషన్ నిర్వహించేందుకు ప్రతిభగల విద్యావంతులైన యువతను స్వచ్ఛందంగా దత్తత తీసుకొని వార్షిక పరీక్షలు జరిగే వరకు వారికి ఎలాంటి సందేహాలు ఉన్న నివృత్తి చేయాలని కోరారు. అదేవిధంగా కొండమడుగు గ్రామంలో పదవ తరగతి పరీక్షలు పాస్ అయ్యే బాధ్యత తీసుకోవడం మంచి పరిణామం అన్నారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని తల్లిదండ్రులు కూడా వారి పిల్లలకు చదువుకోవడానికి మంచి వాతావరణ పరిస్థితులు కల్పించాలని టీవీ సెల్ ఫోన్లు బంద్ చేయాలని కలెక్టర్ కోరారు. విద్యార్థుల జీవితంలో 10వ తరగతి చాలా ముఖ్యమైన భాగమని పదవ తరగతి పాస్ అయిన తర్వాత పై చదువులకు వెళ్ళవచ్చని జీవితంలో మంచిగా స్థిరాపడాలంటే పదవ తరగతి తొలి మెట్టని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి, ఎంఈఓ సురేష్ రెడ్డి, ఎంపీడీవో వైస్ శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమా దేవి తదితరులు పాల్గొన్నారు.

# భూములు కోల్పోయిన వారికి న్యాయమైన నష్టపరిహారం

### యూనివర్శిటీకి భూములిచ్చిన రైతులందరికి ధన్యవాదాలు : జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్



ప్రజాపక్షం/హుజూర్‌నగర్: హుజూర్‌నగర్‌లో నిర్మించనున్న అగ్రికల్చర్ యూనివర్శిటికి భూములు కోల్పోయిన రైతులందరికి తగిన నష్టపరిహారం ప్రభుత్వం చెల్లిస్తుందని జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్ అన్నారు. మంగళవారం మున్సిపాలిటి పరిధిలోని ముగ్ధం నగర్‌లో అగ్రికల్చర్ యూనివర్శిటి ఏర్పాటుకు భూములిచ్చిన రైతులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా రైతులు మాట్లాడుతూ అగ్రికల్చర్ యూనివర్శిటిలో అర్హతలు మేరకు భూములు కోల్పోయిన కుటుంబ సభ్యులకి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేసి ఈ ప్రాంతానికి శ్మశాన వాటిక ఏర్పాటు చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకవచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో అగ్రికల్చర్ యూనివర్శిటి నిర్మించడం ద్వారా రైతులకు తక్కువ భూమిలో ఎక్కువ ఆదాయం వచ్చేలా ఆధునాతన వ్యవసాయం కోసం అగ్రికల్చర్ యూనివర్శిటి శాస్త్రవేత్తల ద్వారా అవగాహన కల్పించవచ్చని, అలాగే ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని, భూములు కోల్పోయిన వారందరికి న్యాయమైన నష్టపరిహారం చెల్లిస్తున్నామని తెలిపారు. రైతులు కోరిన ఉద్యోగ అవకాశాలు యూనివర్శిటి అధికారులతో మాట్లాడుతానని, ఇందిరమ్మ ఇల్లు, స్మశాన వాటిక మంజూరు కోసం తప్పకుండా నావంతు కృషి చేస్తానని స్పందించారు. అక్కడే ఉన్న విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, కంపాక్స్ బాక్స్‌లు ఇచ్చి బాగా చదువుకోని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో ఆర్డీవో శ్రీనివాసులు, డిఎస్పి శ్రీనివాసరెడ్డి, ప్రొబెషనరీ డిప్యూటి కలెక్టర్లు అనూష, రవిజేత, డిటి నాగేందర్, రైతులు పాల్గొన్నారు.



## సిపిఐ గోడపత్రిక ఆవిష్కరణ

ప్రజాపక్షం/కోదాడ: భారత కమ్యూనిస్టు పార్టీ 100 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 18న ఖమ్మంలో లక్షలాది మందితో జరిగే సిపిఐ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మంగళవారం కోదాడ పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో గోడపోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మంలో జరిగే బహిరంగ సభకు వేలాదిమంది కార్యకర్తలు, ప్రజలు, యువత అధిక సంఖ్యలో పాల్గొని దేశ భవిష్యత్ రాజకీయాలపైన మతోన్మాద బిజెపి వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగించాలని అన్నారు. సిపిఐ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జరిగే బహిరంగ సభను పార్టీలకు అతీతంగా విద్యార్థులు, యువకులు, మేధావులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్‌కె లతీఫ్, ఉప్పతల శ్రీనివాస్, కుమార్, భాస్కర్,వెంకటేశ్వర్లు, క్రాంతి, జానీ పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

### డాక్టర్లు సిబ్బంది సమయపాలన పాటించాలి

### ఆస్పత్రిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



ప్రజాపక్షం/నల్లగొండ: ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి ద్వారా ప్రజలకు ఇంకా మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అన్నారు. ఆస్పత్రి లోపల, బయట ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, డాక్టర్లు సిబ్బంది సమయపాలన పాటించాలని చెప్పారు. మంగళవారం అయన ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిని తనిఖీ చేశారు. మాత, శిశు సంరక్షణ కేంద్రంలో ఓపి, స్కానింగ్, వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్లు తనిఖీ చేశారు. వివిధ చికిత్సల నిమిత్తం ఆస్పత్రికి వచ్చిన రోగులతో ఆయన ప్రత్యక్షంగా మాట్లాడారు. స్కానింగ్ సెంటర్‌ను తనిఖీ చేసి రోజుకు ఎంత మందికి స్కానింగ్ చేస్తారని, ఇన్‌పేషెంట్లు, ఔట్‌పేషెంట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పక్కనే ఉన్న దివ్యాంగుల ధ్రువపత్రాల జారీ కేంద్రాన్ని, రోగుల సహాయకులు వేచి ఉండే గదిని తనిఖీ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆసుపత్రి క్యాంటీన్ ను తనిఖీ చేసి అక్కడ ఉద్యోగులు, సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను, అవుట్సోర్సింగ్ సిబ్బంది హాజరును పరిశీలించారు. కొంతమంది అవుట్సోర్సింగ్ ఉద్యోగులు సమయానికి రాకపోవడాన్ని గమనించిన జిల్లా కలెక్టర్ డాక్టర్లు, సిబ్బంది అందరూ సమయం ప్రకారం విధులకు హాజరు కావాలని, ఆలస్యంగా వచ్చిన వారందరికీ మెమోలు జారీ చేయాలని ఆస్పత్రి సూపరింటెండెంట్ నేత నరసింహారావును ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట జిజిహెచ్ సూపరింటెండెంట్ నేత నరసింహారావు, డిఆర్‌డిఓ శేఖర్ రెడ్డి, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ నాగేష్, డాక్టర్ స్వరూప, డాక్టర్ వందన తదితరులు ఉన్నారు.

**నిర్దేశించిన సమయానికి ముందే నిర్మాణం పూర్తి చేసి అప్పగించాలి**

వచ్చే విద్యా సంవత్సరం నాటికి నల్లగొండ ఎస్ఎల్‌బిసి వద్ద చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల అకడమిక్ బ్లాక్, తరగతి గదుల నిర్మాణ పనులను పూర్తి చేసి అప్పగించాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన ఎస్ఎల్‌బిసి వద్ద ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను తనిఖీ చేశారు. పనులు నిరంతరం కొనసాగించాలని, ఒక్కరోజు కూడా పనులు ఆగరాదని, నిర్దేశించిన సమయానికి ముందే నిర్మాణం పూర్తి చేసి అప్పగించాలని, ముఖ్యంగా వచ్చే విద్యా సంవత్సరం నాటికి అకాడమిక్ బ్లాక్, తరగతి గదులను పూర్తి చేసి ఇవ్వాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాల ప్రసాద్‌ను ఆదేశించారు. మునుగోడు పాఠశాల నిర్మాణ పనులను సైతం ఇదేవిధంగా వేగవంతంగా పూర్తిచేయాలన్నారు. తక్కిన నియోజకవర్గాలలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ పాఠశాల పనులకు సంబంధించిన స్థలాలను వెంటనే పొజిషన్లోకి తీసుకోవాలని ఆయన ఆదేశించారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, ఆర్‌డిఓ వై.అశోక్ రెడ్డి, తహసిల్దార్ పరశురాం, ఈఈ బాల ప్రసాద్, అధికారులు, తదితరులు ఉన్నారు.

## గృహజ్యోతి పథకం పేదలకు వరం

### చౌటుప్పల్ విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ ఎస్.మల్లికార్జున్



ప్రజాపక్షం/రామన్నపేట : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహజ్యోతి పథకం పేద ప్రజలకు వరమని చౌటుప్పల్ విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ ఎస్.మల్లికార్జున్, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కే.శ్రీకాంత్‌లు అన్నారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు వెల్లంకి, సిరిపురం గ్రామాలలోని వినియోగదారులకు రాష్ట్ర ప్రభుత్వం గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందజేస్తున్నామని తెలుపుతూ తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రజలకు సందేశం ఇవ్వడంతో పాటు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ జారీ చేసిన ప్రతులను లబ్ధిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామన్నపేట సబ్ డివిజన్ పరిధిలోని రామన్నపేట మండలంలో గృహజ్యోతి పథకం ఉచిత విద్యుత్ లబ్ధిదారులు 10267, వ్యవసాయ రైతులు 8582, వలిగొండ మండలంలో గృహజ్యోతి పథకం ఉచిత విద్యుత్ లబ్ధిదారులు 11745, వ్యవసాయ లబ్ధిదారులు 11664 మంది ప్రజలు లబ్ధి పొందుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట ఏఈ వి.కోటేశ్వరరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదల అభివృద్ధికి పెద్దపీట

### రూ.6కోట్ల కల్యాణలక్ష్మీ, షాదీముబారక్, సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ : ఎమ్మెల్యే, సబ్ కలెక్టర్

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: పేదల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం మిర్యాలగూడలోని ఎస్వీ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన కల్యాణలక్ష్మి, షాదీముబాకర్, సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్‌తో కలిసి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పంపిణి చేసి మాట్లాడారు. మిర్యాలగూడ నియోజవర్గ వ్యాప్తంగా 600 మంది లబ్ధిదారులకు రూ.6కోట్ల విలువగల చెక్కులను అందించడం జరిగిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తు అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తుండడాన్ని ప్రతిపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను చిత్తశుద్ధితో అందిస్తానన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ జి.శ్రీనివాస్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరు బాలు, మండల అధ్యక్షుడు కాకునూరి బసవయ్యగౌడ్, మాజీ కౌన్సిలర్లు బలుగూరి శ్రీనివాస్, పాతూరి ప్రసాద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



‘జన నాయగన్’ను అడ్డుకోవడం

# ‘తమిళ సంస్కృతిపై దాడి’

ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ:** తమిళ నటుడు విజయ్ నటించిన ‘జన నాయగన్’ చిత్రాన్ని అడ్డుకోవడానికి కేంద్రం చేస్తున్న ప్రయత్నం ‘తమిళ సంస్కృతిపై దాడి’ అని ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. తమిళ ప్రజల గొంతును అణచివేయడంలో ప్రధాని నరేంద్ర మోదీ ఎప్పటికీ విజయం సాధించలేరని ఆయన అన్నారు. సినిమాకు సిబిఎఫ్‌సి క్లియరెన్స్ ఇవ్వాలని సింగిల్ జడ్జి ఇచ్చిన ఆదేశాలపై మద్రాస్ హైకోర్టు స్టే విధించడాన్ని సవాలు చేస్తూ, తమిళ చిత్రం జన నాయగన్ నిర్మాత సుప్రీంకోర్టును ఆశ్రయించిన మరుసటి రాహుల్‌గాంధీ పై విధంగా స్పందించారు. ఈనెల 9న జన నాయగన్ చిత్రానికి తక్షణమే సెన్సార్ సర్టిఫికేట్ ఇవ్వాలని సిబిఎఫ్‌సిని ఆదేశిస్తూ సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులపై మద్రాస్ హైకోర్టు స్టే విధించింది. కాగా, ‘జన నాయగన్’ చిత్రాన్ని అడ్డుకోవడానికి సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ చేస్తున్న ప్రయత్నం ‘తమిళ సంస్కృతిపై దాడి’ అని రాహుల్‌గాంధీ మంగళవారం ఎక్స్‌లో పేర్కొన్నారు. ‘మిస్టర్ మోదీ, తమిళ ప్రజల గొంతును అణచివేయడంలో మీరు ఎప్పటికీ విజయం సాధించలేరు’ అని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు అన్నారు. గత శుక్రవారం హైకోర్టు డివిజన్ బెంచ్ జారీ చేసిన ఉత్తర్వులకు వ్యతిరేకంగా కెవిఎన్ ప్రొడక్షన్స్ ఎల్‌ఎల్‌పి అప్పీల్ దాఖలు చేసింది. ఈ ఉత్తర్వులు, సినిమా సర్టిఫికేట్‌ను తక్షణమే జారీ చేయాలని బోర్డుకు సింగిల్ బెంచ్ ఇచ్చిన ఆదేశాలపై స్టే విధించాయి. విజయ్ ఇటీవల తమిళగ వెట్రి కజగం (టివికె) అనే తన రాజకీయ పార్టీని ప్రారంభించారు. పూర్తిస్థాయి రాజకీయ ప్రవేశానికి ముందు విజయ్ నటించిన చివరి చిత్రంగా విస్తృతంగా ప్రచారం పొందిన జన నాయగన్, జనవరి 9న పొంగల్ సందర్భంగా విడుదల కావాల్సి ఉంది. అయితే, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సిబిఎఫ్‌సి) సకాలంలో ధృవీకరణ పత్రం జారీ చేయకపోవడంతో ఈ సినిమా చివరి నిమిషంలో అడ్డంకులను ఎదుర్కొంది.

# బాస్మతి ధరలు ‘ఢమాల్’

భారత్‌పై ఇరాన్ అల్లర్ల ప్రభావం

దేశీయ మార్కెట్లో గణనీయంగా తగ్గిన ధరలు


ప్రత్యామ్నాయ మార్కెట్లకు వెళ్ళాలని ఐఆర్ఇఎఫ్ విజ్ఞప్తి



**న్యూఢిల్లీ:** ఇరాన్‌లో జరుగుతున్న హింసాత్మక అల్లర్లతో భారత్ బాస్మతీ బియ్యం ఎగుమతులకు విఘాతం కలిగింది. బాస్మతి బియ్యం ఎగుమతులపై ప్రభావం చూపించడం ప్రారంభమైంది. ఈ పరిస్థితులు దేశంలో వారంరోజులుగా ధరల తగ్గుదలకు దారితీశాయి. దేశీయ మార్కెట్‌లో 1121 రకం బాస్మతీ బియ్యం కిలో ధర వారం రోజుల్లో రూ.85ల నుండి 80లకు పడిపోయింది. 1509, 1718 రకాల బియ్యాల ధరలు కూడా కిలోకు రూ.70ల నుండి రూ.65 లకు తగ్గిపోయాయి. ఇరాన్‌లో అస్థిరతవల్ల భారత్‌లో ఎగుమతి కొనుగోలుదారుల్లో ఆత్మవిశ్వాసం దెబ్బతింది. ఇరాన్‌లో దిగుమతిదారులు నిస్సహాయత వ్యక్తం చేస్తున్నారు. దీంతో బాస్మతి నిల్వలను ప్రత్యామ్నాయ మార్కెట్లకు తరలించాలని ఎగుమతిదారులకు భారత బియ్యం ఎగుమతిదారుల సమాఖ్య (ఐఆర్ఇఎఫ్) విజ్ఞప్తి చేసింది. అమెరికా కొత్తగా విధించిన 25 శాతం సుంకాలపై కూడా సమాఖ్య తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. అమెరికాకు చేస్తున్న బాస్మతి ఎగుమతులపై గతంలో పెరిగిన పదిశాతం సుంకానికి అదనంగా 50 శాతం సుంకం వచ్చి చేరడంతో ఎగుమతిదారులకు పెనుభారంగా మారింది. ఎగుమతిదారులకు చెల్లింపులు జాప్యం జరుగుతూ ఉండటంతో అనిశ్చితి ఏర్పడిందని సంబంధిత పారిశ్రామిక వర్గాలు మంగళవారం చెప్పాయి. ఇరానియన్ ఎగుమతి కాంట్రాక్టులపై ఉన్న నష్టాలు, ప్రమాదాలను బాగా విశ్లేషించాలని, సొమ్ము భద్రంగా ఉండే యంత్రాంగ పద్ధతులను అనుసరించాలని ఎగుమతిదారులకు ఐఆర్ఇఎఫ్ విజ్ఞప్తి చేసింది. ఎగుమతిదారులు ఇరాన్ మార్కెట్‌కు సంబంధించి తమ దగ్గర ఉన్న సరుకును ఖర్చులు తగ్గించుకుని, అమ్మకాలు పెంచుకుని తెలివిగా లాభం పొందే వ్యూహాత్మక పద్ధతులను పాటించడంలో జాగ్రత్తలు పాటించాలని, సురక్షితమైన చెల్లింపుల యంత్రాంగాన్ని ఆశ్రయించాలని కోరింది. మనదేశం నుండి ఇరాన్‌కు 2025–26 ఏప్రిల్ నుండి నవంబరు నెల వరకూ 468.10 మిలియన్ డాలర్లు విలువైన బాస్మతి బియ్యం ఎగుమతులు జరిగాయి. అంటే మొత్తంగా 5.99 లక్షల టన్నులు ఎగుమతి జరిగిందని గణాంకాలు తెలియజేశాయి. ఇరాన్‌కు బాస్మతి బియ్యం ఎగుమతుల్లో భారతదేశమే అగ్రస్థానంలో ఉంది. కానీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆర్డర్లు పొందడంలో, చెల్లింపులు జరగడంలో మన దేశ ఎగుమతిదారులు తీవ్రమైన ఒత్తిడి ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం ఉన్న అస్థిర పరిస్థితులవల్ల నౌకల్లో సరుకు రవాణా జాప్యం జరుగుతోంది. చెల్లింపులు సకాలంలో జరగడంలేదు. కొనుగోళ్ళు,చెల్లింపుల ప్రక్రియ సకాలంలో జరిగితేనే వ్యాపారులకు, కార్మికులకు ప్రయోజనం కలుగుతుంది. దేశీయ మండీలలో ఈ ప్రభావం ఇప్పుడు చాలా స్పష్టంగా కనిపిస్తోంది. గడచివారం రోజులుగా కీలకమైన బాస్మతీ రకాల ధరలు దేశీయ మార్కెట్లలో గణనీయంగా క్షీణించిపోయాయి. కొనుగోలుదారుల్లో తీవ్ర భయాలు నెలకొనడంతో ధరల్లో క్షీణత వచ్చింది. కాంట్రాక్టుల్లో జాప్యం జరుగుత ఉండటంతో నష్ట ప్రమాదం పెరిగిపోయి ఎగుమతి వ్యాపారులు కొనుగోళ్ళకు సందేహిస్తున్నారు. చారిత్రకంగా చూసినప్పుడు బాస్మతీ బియ్యం ఎగుమతుల్లోఇరాన్ మార్కెట్ భారతదేశానికి ఒక మూలస్తంభం లాంటిది, ప్రస్తుత అంతర్గత అస్థిరత వాణిజ్య మార్గాలను దెబ్బతీసింది, చెల్లింపుల్లో తీవ్ర జాప్యం జరుగుతోంది, కొనుగోలుదారుల్లో ఆత్మవిశ్వాసం దెబ్బతింది’’ అని ఐఆర్ఇఎఫ్ జాతీయ అధ్యక్షుడు ప్రేమ్ గార్గ్ ఒక ప్రకటనలో చెప్పారు. ఎగుమతిదారులు చాలా జాగ్రత్తలు పాటించాల్సి ఉందన్నారు. ప్రస్తుతం ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోలేమని ఇరాన్‌లోని దిగుమతిదారులు నిస్సహాయత వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. భారత్‌లో ఉన్న ఎగుమతిదారులకు ఎప్పుడు సొమ్ము చెల్లిస్తారో తెలియని అనిశ్చితి నెలకుందని చెప్పారు. అదేసమయంలో అమెరికా విధించిన సుంకాలు సమస్యగా మారాయన్నారు. ప్రపంచవ్యాప్తంగా చూసినప్పుడు భారత్ బాస్మతిని దిగుమతి చేసుకునే అతిపెద్ద మార్కెట్ దేశాలలో అమెరికా పదోస్థానంలో ఉంది. గత ఏడాది ఏప్రిల్ నుండి నవంబరు వరకూ అమెరికాకు 2,40,518 టన్నుల బాస్మతి, బాస్మతేతర బియ్యాన్ని ఎగుమతి చేయగా, అంతకు ముందు 2024–25 ఆర్థిక సంవత్సరంలో అదే సమయంలో 2,35,554 టన్నుల బియాన్ని ఎగుమతి చేసింది.

ఉత్తరాఖండ్‌లో

# స్వల్ప భూకంపం



రిక్టర్ స్కేల్‌పై 3.5 తీవ్రత

**డెహ్రాడూన్:** ఉత్తరాఖండ్‌లో మంగళవారం స్వల్ప భూకంపం చోటుచేసుకున్నది. ఉదయం 7.25 నిమిషాలకు భూమి కంపించింది. భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 3.5గా నమోదు అయ్యింది. సుమారు 10 కిలోమీటర్ల లోతులో భూమి వణికింది. భాగేశ్వర్ జిల్లా కేంద్రంగా భూకంపం సంభవించింది. నిద్రలేస్తున్న సమయంలో ఈ ఘటన జరగడంతో స్థానిక ప్రజలు భయాందోళనకు గురయ్యారు. తీవ్రమైన చలి ఉన్నా.. ప్రకంపనలు వస్తామేమో అన్న భయంతో ఇండ్లు విడిచి వచ్చారు. భూకంపం వల్ల జరిగిన నష్టాన్ని అధికారులు అంచనా వేస్తున్నారు. నేషనల్ సెంటర్ ఫర్ సెసిమాలజీ ప్రకారం ఆ భూకంప కేంద్రం భాగేశ్వర్. 10 కిలోమీటర్ల లోతులో భూమి కంపించడం వల్ల ప్రకంపనలు చాలా బలంగా వచ్చాయి. భాగేశ్వర్‌కు సుమారు 174 కిలోమీటర్ల దూరంలో ఉన్న రిషికేశ్, 185 కిలోమీటర్ల దూరంలో ఉన్న హరిద్వార్‌లోనూ ప్రకంపనలు నమోదు అయ్యాయి. హరిద్వార్, రిషికేశ్ ప్రాంతాల్లో జనం ఇండ్ల నుంచి బయటకు పరుగుదీశారు.

# అందరి దృష్టీ ముంబయిపైనే


మున్సిపల్ ఎన్నికలకు ముగిసిన ప్రచారం...



**ముంబయి :** మహారాష్ట్రలోని 29 మున్సిపల్ కార్పొరేషన్లకు జరగనున్న అత్యంత కీలకమైన ఎన్నికల ప్రచారం మంగళవారం ముగిసింది. అందరి దృష్టి ముంబయిలో జరగబోయే హోరాహోరీ పోరుపైనే కేంద్రీకృతమై ఉంది. ఇక్కడ ఏకమైన థాక్రే కూటమి నుండి బలమైన సవాలు ఎదురవుతున్నప్పటికీ, బిజెపి నేతృత్వంలోని మహాయుతి బిఎంసిపై పట్టు సాధించడానికి గట్టి ప్రయత్నం చేస్తోంది. 893 వార్డులలో విస్తరించి ఉన్న 2,869 స్థానాలకు 15న ఎన్నికలు జరగనున్నాయి. పోలింగ్ ఉదయం 7.30 గంటలకు పోలింగ్ ప్రారంభమై సాయంత్రం 5.30 గంటలకు ముగుస్తుంది. మొత్తం 3.48 కోట్ల మంది అర్హత కలిగిన ఓటర్లు 15,931 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని నిర్ణయించనున్నారు. వీరిలో ముంబయిలో 1,700 మంది, పుణెలో 1,166 మంది ఉన్నారు. ఓట్ల లెక్కింపు జనవరి 16న జరుగుతుంది. ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ అధికార కూటమి తరపున ప్రచారానికి నాయకత్వం వహించి, మహా యుతి అభ్యర్థుల కోసం ప్రచారం చేయడానికి రాష్ట్రమంతటా పర్యటించారు. మహాయుతి కూటమిలో మూడవ భాగస్వామి అయిన ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్‌సిపిని ‘హిందూయేతర‘ ఓటర్లను ఆకర్షించడానికి వ్యూహాత్మకంగా దూరంగా ఉంచారని పరిశీలకులు తెలిపారు. ఈ ఎన్నికలకు ముందు 20 సంవత్సరాల తర్వాత విడిపోయిన బంధువులైన ఉద్ధవ్, రాజ్ థాక్రే మరాఠీ ఓట్లను ఏకీకృతం చేయడానికి తమ ప్రయత్నాలలో దృఢంగా ఉంటూ తిరిగి ఏకమయ్యారు. అదే సమయంలో ఎన్‌సిపిలోని ప్రత్యర్థి వర్గాలు పుణె, పింప్రి–చించ్వాడ, పర్భణి ఎన్నికల కోసం చేతులు కలిపాయి. గమనించదగ్గ విషయం ఏమిటంటే, 2022లో జరిగిన చీలిక తర్వాత శివసేనకు ఇది మొదటి బృహన్ ముబయి మున్సిపల్ కార్పొరేషన్ (బిఎంసి) ఎన్నిక. ఆ చీలికలో పార్టీ నాయకుడు ఏక్‌నాథ్ షిండే మెజారిటీ శాసనసభ్యులు, పార్టీ పేరు, గుర్తుతో పార్టీని విడిచిపెట్టారు. అవిభక్త శివసేన దేశంలోనే అత్యంత సంపన్న పౌర సంస్థను 25 సంవత్సరాలు పాలించింది.ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కూడా ముంబయిలో తన మహా వికాస్ అఘాడీ మిత్రపక్షాలైన శివసేన (యుబిటి), ఎన్‌సిపి (ఎస్‌పి) నుండి బయటకు వచ్చి బలమైన ప్రతిబింబాన్ని ప్రదర్శించింది. ఈ జాతీయ పార్టీ రాజధానిలో ప్రకాష్ అంబేద్కర్ వంచిత్ బహుజన్ అఘాడి (విబిఎ), రాష్ట్రీయ సమాజ్ పక్షతో పొత్తు పెట్టుకోగా, నాగపూర్‌లో ఒంటరిగా పోటీ చేయాలని నిర్ణయించుకుంది. 29 మున్సిపల్ కార్పొరేషన్లకు ఆరేళ్లకు పైగా విరామం తర్వాత ఎన్నికలు జరుగుతున్నాయి — వాటి పదవీకాలం 2020 నుండి 2023 మధ్య ముగిసింది. వీటిలో తొమ్మిది భారతదేశంలో అత్యంత పట్టణీకరణ చెందిన ప్రాంతమైన ముంబయి మెట్రోపాలిటన్ రీజియన్ (ఎంఎంఆర్)లో ఉన్నాయి. ఛత్రపతి శంభాజీనగర్, నవీ ముంబై, వసాయివిరార్, కళ్యాణ్–డోంబివ్లి, కొల్హాపూర్, నాగ్‌పూర్, ముంబై, సోలాపూర్, అమరావతి, అకోలా, నాసిక్, పింప్రిచించ్వాడ పూణే, ఉల్హాస్‌నగర్, థానే, చంద్రపూర్, పర్భణి, మీరాభయందర్, నాందేడ్–వాఘాలా, పన్వేల్, భివండి–నిజాంపూర్, లాతూర్, మాలేగావ్, సాంగ్లీమిరాజ్‌కుప్వాడ జలగావ్, అహిల్యానగర్, ధూలే, జల్నాష ఇచల్‌కరంజి నగరాలు ఎన్నికల బరిలో ఉన్నాయి. తెలంగాణ మంత్రి మహ్మద్ అజారుద్దీన్, ఎఐఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ, తమిళనాడు బిజెపి నాయకుడు కె అన్నామలై ఈ ఎన్నికలకు స్టార్ క్యాంపెయినర్లుగా ఉన్నారు. ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, డిప్యూటీలు ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్ రాష్ట్రవ్యాప్తంగా తమ అభ్యర్థుల కోసం ప్రచారం చేయగా, థాకరే సోదరులు ముంబయి, థానే, నాసిక్, ఛత్రపతి శంభాజీనగర్‌పై దృష్టి సారించారు, అక్కడ ఉద్ధవ్ ఒక ర్యాలీలో ప్రసంగించారు.

# ఇకపై 10 నిమిషాల్లో డెలివరీ లేదు

కేంద్రం జోక్యంతో వెనక్కి తగ్గిన ఈ-కామర్స్ సంస్థలు




**న్యూఢిల్లీ :** 10 నిమిషాల్లో డెలివరీ నిబంధన విషయంలో గిగ్ వర్కర్లకు ఊరట లభించింది. కేంద్ర కార్మిక శాఖ జోక్యంతో ఈ–కామర్స్ సంస్థలు వెనక్కి తగ్గాయి. ఇకపై 10 నిమిషాల డెలివరీ విధానాన్ని నిలిపివేయడానికి బ్లింకిట్ లాంటి ప్రముఖ ఈ–కామర్స్ సంస్థలు అంగీకరించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. గిగ్ కార్మికుల రక్షణ, భద్రత, మెరుగైన పని పరిస్థితులను కల్పించే లక్ష్యంతో కేంద్రం ఆదేశాల మేరకు ఈ చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. పది నిమిషాల డెలివరీ విధానంతో గిగ్ వర్కర్లపై తీవ్రమైన ఒత్తిడి ఉంటోందన్న విమర్శలు ఉన్నాయి. పలువురు ప్రమాదాలకు కూడా గురైనట్లు వార్తలు వచ్చాయి. దీంతో కేంద్ర కార్మికశాఖ జోక్యం చేసుకుంది. మంగళవారం ఢిల్లీలో గిగ్ వర్కర్ల భద్రత విషయంపై బ్లింకిట్, జెప్టో, స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ సహా పలు క్విక్ కామర్స్ సంస్థల ప్రతినిధులతో కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ భేటీ అయ్యారు. పది నిమిషాల డెలివరీ విధానాన్ని నిలిపివేయాలని ఈకామర్స్ సంస్థలను ఆదేశించారు. ఈ క్రమంలోనే పది నిమిషాల నిబంధనను తొలగించడానికి ఆయా సంస్థలను అంగీకరించినట్లు తెలిసింది.

**మారిన బ్లింకిట్ ట్యాగ్‌లైన్**

కేంద్ర ఆదేశాల మేరకు చర్యలు చేపట్టిన బ్లింకిట్ 10 నిమిషాల విధానాన్ని తొలగిస్తున్నట్లు పేర్కొంది. బ్రాండింగ్ నుంచి తన 10 నిమిషాల ట్యాగ్‌లైన్ తొలగించింది. 10వేలకుపైగా వస్తువులు పది నిమిషాల్లో డెలివరీ అన్న ట్యాగ్‌లైన్‌ను సవరించింది. 30వేలకుపైగా వస్తువులు మీ ఇంటి వద్దకే అన్న నూతన ట్యాగ్‌లైన్‌ను మార్చింది. త్వరలోనే మిగతా ప్లాట్‌ఫామ్‌లు సైతం 10 నిమిషాల డెలివరీ నిబంధనను తొలగించే అవకాశం ఉంది. కాగా, గత కొన్ని వారాలుగా గిగ్ వర్కర్ల పని పరిస్థితులపై దేశవ్యాప్తంగా తీవ్ర చర్చ జరుగుతోంది. ఇటీవల జరిగిన పార్లమెంట్ సమావేశంలో క్విక్ కామర్స్ సంస్థలు అందిస్తున్న 10 నిమిషాల డెలివరీ వ్యవస్థపై ఆప్ ఎంపి రాఘవ్ చద్దా మాట్లాడారు. ఈ పద్ధతిలో గిగ్ కార్మికుల పట్ల ఆయా సంస్థలు దారుణంగా వ్యవహరిస్తున్నాయని అని అన్నారు. డెడ్‌లైన్‌ను అందుకునేందుకు కార్మికులు తీవ్ర ఒత్తిడిలో పాటు కొన్నిసార్లు కఠినమైన వాతావరణంలోనూ పనిచేయాల్సి వస్తోందన్నారు. క్విక్ కామర్స్ యాప్ ఆధారిత డెలివరీ, సేవల సంస్థలపై నియంత్రణలు తీసుకురావాలని డిమాండ్ చేశారు.

# కథువాలో ఎదురుకాల్పులు

**శ్రీనగర్:** జమ్ముకశ్మీర్ కథువా జిల్లాలోని ఒక అటవీ ప్రాంతంలో ఉగ్రవాదులకు, భద్రతా బలగాలకు మధ్య తాజాగా కాల్పుల పోరు జరిగింది. జనవరి 7న జరిగిన కాల్పుల ఘటన తర్వాత భద్రతా సిబ్బంది ఈ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపడుతున్నారు. జనవరి 7న కాల్పులు జరిగిన కహోగ్ అటవీ ప్రాంతంలోని కమధ నల్లాకు సుమారు 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న నజోట్ అటవీ ప్రాంతంలో భద్రతా సిబ్బంది గాలింపు చర్యలు చేపడుతున్నప్పుడు ఈ కాల్పుల ఘటన జరిగిందని వర్గాలు తెలిపాయి. గాలింపు చర్యలు జరుగుతున్న సమయంలో, ఆ ప్రాంతంలో దాక్కున్న ఉగ్రవాదులు సైనికులపై కాల్పులు జరిపారని వారు చెప్పారు. సైనికులు ఎదురు కాల్పులు జరపడంతో ఇరుపక్షాల మధ్య కొద్దిసేపు తుపాకుల ఘర్షణ జరిగింది. గతంలో జరిగిన కాల్పుల ఘటన నాటి నుండి, భద్రతా బలగాలు ఆ ప్రాంతంలో దాక్కున్న ఉగ్రవాదుల కోసం దట్టమైన అటవీ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపడుతున్నాయి. ముగ్గురు జైషే మహ్మద్ ఉగ్రవాదులు ఉన్నట్లు భద్రతా బలగాలు అనుమానిస్తున్నాయని వర్గాలు తెలిపాయి. ఆ ప్రాంత ంలో దాక్కున్న ఉగ్రవాదుల కదలికలను పసిగట్టడానికి సైన్యం డ్రోన్లు మరియు ఇతర నిఘా పరికరాలను ఉపయోగిస్తోంది. ఇదిలా ఉండగా, దక్షిణ కశ్మీర్‌లోని అనంతనాగ్ జిల్లాలోని గాడోల్ అటవీ నిర్బంధ గాలింపు చర్యలు ప్రారంభించాయి.

# ‘ఎంజినరేగాపై’ కేంద్రం బుల్డోజర్

పని హక్కు, వేతనాల హక్కు, జవాబుదారీతనం వంటి రాజ్యాంగ హక్కుల పునరుద్ధరణకు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ఉద్యమం

‘ఎంజి నరేగా బచావో సంగ్రామ్’లో చేరాలని ప్రజలకు పిలుపు




**న్యూఢిల్లీ :** బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ‘ఎంజి నరేగా’ పథకంపై ‘బుల్డోజర్’ నడిపిందని కాంగ్రెస్ మండిపడింది. పని హక్కు, వేతనాల హక్కు, జవాబుదారీతనం వంటి రాజ్యాంగ హక్కులను పునరుద్ధరించడానికి దేశవ్యాప్తంగా తాము చేస్తున్న పోరాటం ‘ఎంజి నరేగా బచావో సంగ్రామ్‘లో చేరాలని ప్రజలకు పిలుపునిచ్చింది. ‘ఎంజి నరేగా బచావో సంగ్రామ్’ దేశవ్యాప్తంగా 2.5 లక్షల గ్రామ పంచాయతీలకు, కోట్లాది మంది ప్రజలకు చేరుకుంటుందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ మంగళవారం ఎక్స్‌లో పేర్కొన్నారు. భారతదేశంలో కోట్లాది మంది ప్రజలకు జీవనాధారంగా మారిన నరేగా పథకంపై ప్రభుత్వం బుల్డోజర్ నడిపిందని ఆరోపించారు. ‘ఎంజి నరేగా బచావో సంగ్రామ్’లో ప్రజలు చేరడానికి వీలుగా రమేష్ https://www.mgnregabachao.in అనే లింక్‌ను రమేష్ షేర్ చేశారు. ఈ ప్రచారంలో చేరిన వారు పోర్టల్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఒక పిటిషన్‌పై సంతకం కూడా చేసే అవకాశం కల్పించారు. హామీతో కూడిన ఉపాధి, గ్రామీణ సాధికారత అనే దాని ప్రధాన వాగ్దానాన్ని బలహీనపరిచే ఎంజినరేగాకు చేసిన ఇటీవలి మార్పులను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. నరేగా పథకం కోట్లాది కుటుంబాలకు రాజ్యాంగబద్ధమైన పని హక్కు అని దానిని నీరుగార్చొద్దన్నారు. ‘పని హామీని పునరుద్ధరించండి; కనీస వేతనాన్ని రోజుకు రూ. 400గా నిర్ణయించండి; పంచాయతీ రాజ్ సంస్థలను బలోపేతం చేయండి; ఎంజి నరేగా స్ఫూర్తిని, ఉద్దేశాన్ని పరిరక్షించడానికి మీ తక్షణ జోక్యం చేసుకోవాలని కోరుతున్నాము’ అని రమేష్ తెలిపారు. ఎఐసిసి ప్రధాన కార్యదర్శులు, రాష్ట్రాల ఇన్‌ఛార్జ్‌లు, కార్యదర్శులు, సంయుక్త కార్యదర్శులతో పాటు ఇతర ముఖ్య సంస్థాగత కార్యకర్తలకు జారీ చేసిన ఒక ప్రకటనలో, కాంగ్రెస్ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కె.సి. వేణుగోపాల్, ‘ఎంజినరేగా బచావో సంగ్రామ్‘లో భాగంగా చేపట్టే వివిధ కార్యక్రమాలలో పార్టీ కార్యకర్తలు ఉపయోగించగల నినాదాల జాబితాను, ‘కామ్ మాంగో అభియాన్’పై సూచనలను, ఎంజినరేగాపై కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ వీడియో ప్రకటనను పంచుకున్నారు. ‘సంగ్రామంలో భాగంగా నిర్వహించే గ్రామ స్థాయి కార్యక్రమాల సమయంలో ఈ సందేశాన్ని ఎంజి నేరగా కార్మికులందరికీ వినిపించాలి అని వేణుగోపాల్ సోమవారం నాటి తన సందేశంలో పేర్కొన్నారు.

అవినీతి నిరోధక చట్టం సెక్షన్ 17-ఎపై...

# ‘సుప్రీం’ భిన్నాభిప్రాయాలు

**న్యూఢిల్లీ :** అవినీతి కేసులో ప్రభుత్వ ఉద్యోగిపై దర్యాప్తు ప్రారంభించడానికి ముందస్తు అనుమతిని తప్పనిసరి చేసే 2018 అవినీతి నిరోధక చట్టం (పిసి యాక్ట్ ) నిబంధన సంబంధిత రాజ్యాంగ చెల్లుబాటుపై సుప్రీంకోర్టు మంగళవారం భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేసింది. అవినీతి నిరోధక చట్టంలోని ‘సెక్షన్ 17ఎ’ రాజ్యాంగ విరుద్ధమని, దానిని కొట్టివేయాలని జస్టిస్ బి.వి.నాగరత్న పేర్కొనగా, జస్టిస్ కె.వి. విశ్వనాథన్ నిబంధనను రాజ్యాంగ బద్ధంగా పేర్కొంటూ నిజాయితీపరులైన అధికారులను రక్షించాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. 2018 జులైలో ప్రవేశపెట్టబడిన అవినీతి నిరోధకచట్టం 1988లోని సెక్షన్ 17ఎ, కాంపిటెంట్ అథారిటీ నుంచి ముందస్తు అనుమతి లేకుండా అధికారిక విధులను నిర్వర్తించడంలో చేసిన సిఫార్సుల కోసం ఒక ప్రభుత్వ ఉద్యోగిపై ఏదైనా ‘విచారణ’లేదా దర్యాప్తును’ నిషేధిస్తుంది. అవినీతి నిరోధక చట్టంలోని సవరించిన సెక్షన్ 17ఎ చెల్లుబాటును సవాల్‌చేస్తూ సెంటర్ ఫర్ పబ్లిక్ ఇంటరెస్ట్ లిటిగేషన్ (సిపిఐఎల్) అనే స్వచ్ఛంద సంస్థ దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై సుప్రీంకోర్టు ఈ తీర్పు ఇచ్చింది. ముందస్తు అనుమతిని తప్పనిసరి చేయడం అవినీతి నిరోధక చట్టానికి విరుద్ధమని, విచారణను జప్తు చేస్తుందని, అవినీతిపరులను నిరసిస్తుందని జస్టిస్ నాగరత్న అన్నారు. ‘సెక్షన్ 17ఎ రాజ్యాంగవిరుద్ధమని, దానిని కొట్టివేయాలని, ముందస్తు అనుమతి తీసుకోవాల్సిన అవసరం లేదని, ముందస్తు అనుమతి అవసరం చట్టానికి సంబంధించిన లక్ష్యానికి విరుద్ధమని, ఇది విచారణను ముందస్తుగా మూసివేస్తుందని, నిజాయితీపరులను, ఎలాంటి రక్షణ అవసరంలేని నిజాయితీపరులను రక్షించడానికి ప్రయత్నించడం కంటే అవినీతిపరులను రక్షిస్తుందని జస్టిస్ బి.వి.నాగరత్న అన్నారు. జస్టిస్ విశ్వనాథన్ మాట్లాడుతూ సెక్షన్ 17ఎను కొట్టివేయడం అంటే ‘శిశువును స్నానం చేసే నీటితో పాటు బయటకు విసిరేసినట్టే అవుతుందని, వ్యాధి కంటే వైద్యం దారుణంగా ఉంటుంది’ అని అన్నారు. సెక్షన్ 17ఎ రాజ్యాంగబద్ధంగా చెల్లుబాటు అవుతుందని, అయితే అనుమతిని లోక్‌పాల్ లేదా రాష్ట్ర లోకాయుక్త నిర్ణయించాలి...ఈ నిబంధన రక్షణ నిజాయితీపరులైన అధికారుల చేతులను బలోపేతం చేస్తుంది. అలాగే అవినీతి పరులను చట్టం ముందు నిలబెట్టేలా చేస్తుంది. ఇది పరిపాలనా యంత్రాంగం దేశ సేవ కోసం ఉత్తమ ప్రతిభను ఆకర్షిస్తుందని హామీ ఇస్తుంది’ అని జస్టిస్ విశ్వనాథన్ అన్నారు. ఈ కేసును ఇప్పుడు భారత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) ముందుంచి తుది నిర్ణయం కోసం ఈ అంశాన్ని విచారించడానికి పెద్ద బెంచ్‌ను ఏర్పాటు చేయమని కోరుతున్నామని బెంచ్ విన్నవించింది. ‘మేం వ్యక్తం చేసిన విభిన్న అభిప్రాయాలను పరిగణనలోనికి తీసుకుని, ఈ విషయంలో తలెత్తే సమస్యలను కొత్తగా పరిశీలించడానికి తగిన బెంచ్‌ను ఏర్పాటు చేస్తూ భారత ప్రధాన న్యాయమూర్తి ముందు ఈ విషయాన్ని ఉంచాలని రిజిస్ట్రీని ఆదేశిస్తున్నాం’ అని ధర్మాసనం పేర్కొంది. సమర్థవంతమైన అధికారం కలిగిన ప్రభుత్వం నుంచి సాధారణంగా ఆంక్షలు రాకపోవడంతో అవినీతి నిరోధక చట్టాన్ని నిబంధనలు నిర్వీర్యంచేశాయని ఎన్‌జిఒ తరపున హాజరైన న్యాయవాది ప్రశాంత్ భూషణ్ వాదించారు. కేంద్ర తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదించారు.

# ‘సుప్రీం’ ఆదేశాల మేరకు నడుచుకుంటాం

జూన్ 30లోగా ఐదు కార్పొరేషన్లకు ఎన్నికలు నిర్వహిస్తాం : డికె

**బెంగళూరు :** గ్రేటర్ బెంగళూరు అథారిటీ (జిబిఎ) పరిధిలో ఉన్న ఐదు నగర కార్పొరేషన్లకు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఎన్నికలను జూన్ 30లోగా నిర్వహిస్తామని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ స్పష్టం చేశారు. అయితే ఈ ఎన్నికల్లో సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం నడుచుకుంటుందని తెలిపారు. బెంగళూరు అభివృద్ధి శాఖ మంత్రిగా, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడిగా కూడా ఉన్న శివకుమార్ నగరంలోని ఐదు కార్పొరేషన్లలోనూ కాంగ్రెస్ విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. సోమవారం సుప్రీం కోర్టు కర్ణాటక ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని జూన్ 30లోగా బెంగళూరు స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని ఆదేశించింది. గతంలో ఉన్న బృహత్ బెంగళూరు మహా నగర పాలిక (బిబిఎంపి) కింద ఎన్నికైన మునుపటి పాలకవర్గం పదవీకాలం సెప్టెంబర్ 10, 2020న ముగిసింది. అప్పటి నుండి ప్రభుత్వం నియమించిన ఒక నిర్వాహకుడు దాని రోజువారీ వ్యవహారాలను చూసుకుంటున్నారు. గతంలో ఉన్న ఒకే బృహత్ బెంగళూరు మహానగర పాలిక (బిబిఎంపి) స్థానంలో, సెప్టెంబర్ 2025లో గ్రేటర్ బెంగళూరు అథారిటీ (జిబిఎ) కింద బెంగళూరును సెంట్రల్, ఈస్ట్, వెస్ట్, నార్త్, సౌత్ అనే ఐదు కొత్త మునిసిపల్ కార్పొరేషన్లుగా విభజించారు.

ప్రతి కుక్క కాటుకూ

# పరిహారం చెల్లించాల్సిందే

రాష్ట్రాలకు సుప్రీంకోర్టు హెచ్చరిక



**న్యూఢిల్లీ:** జాతీయ స్థాయిలో వివాదాస్పదంగా మారిన వీధి కుక్కల అంశంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఇకపై కుక్కల దాడిలో గాయపడిన లేదా మరణించిన వారి కుటుంబాలకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలే భారీ పరిహారం చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. వీధి కుక్కల నియంత్రణలో నిర్లక్ష్యం వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరికలు జారీ చేసింది. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్వీ అంజారియాతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. గత ఐదేళ్లుగా వీధి కుక్కల నియంత్రణకు సంబంధించి ఉన్న నిబంధనలను రాష్ట్రాలు సరిగా అమలు చేయకపోవడం వల్లే ఈ దుస్థితి తలెత్తినట్లు అభిప్రాయపడింది. కుక్క కరిచిన ప్రభావం బాధిత వ్యక్తిపై జీవితకాలం ఉంటుందని న్యాయస్థానం తెలిపింది. అదే విధంగా వీధి కుక్కలకు ఆహారం పెడుతున్న వారిపైనా కోర్టు అసహనం వ్యక్తం చేసింది. వీధి శునకాలపై ప్రేమ ఉంటే వాటిని ఇంటికి తీసుకెళ్లి పెంచుకోమని సూచించింది. రోజురోజుకు పెరుగుతున్న వీధి కుక్కల సమస్య భావోద్వేగభరిత అంశమని తెలిపింది. కుక్కలు వీధుల్లో తిరుగుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే సహించబోమని స్పష్టం చేసింది. మరోవైపు, వ్యవస్థీకృత ప్రాంతాలు, రోడ్లపై సంచరించే జంతువులను తొలగించాలన్న కోర్టు ఉత్తర్వును సవరించాలని కోరుతూ దాఖలైన అనేక పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ జరుపుతోంది. గుజరాత్‌కు చెందిన ఒక న్యాయవాదిని పార్కులో కుక్క కరిచిందని, దాన్ని పట్టుకోవడానికి అధికారులు వెళ్లినప్పుడు జంతు ప్రేమికులు వారిపై దాడి చేశారని న్యాయస్థానం పేర్కొంది. నాలుగు రోజులుగా ఈ విషయంపై వాదనలు వింటున్నామని పేర్కొంది. అయితే, కార్యకర్తలు, ఎన్జీఓలు తమను ముందుకు సాగనివ్వడం లేదని, దీంతో కేంద్ర, రాష్ట్రాల అభిప్రాయాలను వినలేకపోతున్నామని న్యాయస్థానం విచారం వ్యక్తం చేసింది. ‘న్యాయవాదులందరికీ మా అభ్యర్థన ఏమిటంటే, కేంద్ర, రాష్ట్ర అధికారులపై ఉత్తర్వులు జారీ చేయనివ్వండి. ఈ సమస్య గురించి చర్చించడానికి రాష్ట్రాలు, కేంద్రంతో మేము చర్చించాలి. ఎందుకంటే సమస్య వెయ్యి రెట్లు పెరిగింది. కాబట్టి తదుపరి కార్యచరణ కోసం ముందుకు సాగనివ్వండి‘ అని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. అంతకు ముందు, వీధిలో ఉన్న ప్రతి కుక్కను తరలించాలని తాము చెప్పలేదని గతంలో ఇచ్చిన ఆదేశాలపై అత్యున్నత న్యాయస్థానం స్పందించింది. కేవలం సంస్థలు, కార్యాలయాల నుంచి మాత్రమే వాటిని తరలించమన్నామని పేర్కొంది. అదేవిధంగా జంతువుల జనన నియంత్రణకు సంబంధించిన నిబంధనలపై ప్రధానంగా దృష్టి పె ట్టాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది.



# అమెరికా సామ్రాజ్యకాంక్షకు పరాకాష్ట!

వెనెజులాకు తానే తాత్కాలిక అధ్యక్షుడినంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడం అగ్రరాజ్య అరాచకానికి, సామ్రాజ్యవాదానికి పరాకాష్ట. స్వేచ్ఛాయుత పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలో ప్రజాస్వామ్యం, మానవ హక్కులు, స్వేచ్ఛా మార్కెట్, సంక్షేమ రాజ్యం విరాజిల్లుతాయని ఇంతకాలం వాదిస్తున్న ఉదారవాదులను కూడా అమెరికా యుద్ధ పిపాస దిగ్భ్రాంతికి గురి చేస్తున్నది. పెట్టుబడి అనేకానేక రూపాలు మార్చుకొని, ఇప్పుడు వికృతమైన 'బందిపోటు' దశకు చేరింది. ఆర్థిక దోపిడీ, వనరులను కొల్లగొడుతున్న పెట్టుబడిదారీ విధానానికి పరాకాష్ట సామ్రాజ్యవాద దురహంకారం. దీని ఫలితమే బహిరంగ దౌర్జన్యం, అంతర్జాతీయ చట్టాల్ని తుంగలో తొక్కడం, ఇతర దేశాల సార్వభౌమాధికారాన్ని దోచుకోవడం. వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురోను అమెరికా సైన్యం ఆయన నివాసం నుంచే అపహరించడం, ఆధునిక ప్రపంచ చరిత్రలో ఎప్పుడూ చూడని స్థాయి దౌర్జన్యానికి నిదర్శనం. ఇది ఒక దేశంపై దాడి మాత్రమే కాదు... తన మాట వినకుంటే ఎవరికైనా ఇదే పరిస్థితి తప్పదని ప్రపంచానికి అమెరికా ఇచ్చిన హెచ్చరిక కూడా. అమెరికా తెంపరితనం ఇదే మొదటిసారి కాదు. ఇరాక్‌లో సద్దాం హుస్సేన్‌ను తొలగించి ఉరితీయడం, లిబియాలో గద్దాఫీని హత్య చేయించడం, సిరియాను పాక్షికంగా ఆక్రమించడం, పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయెల్ మానవ హక్కుల హననానికి పాల్పడడం... ఇలా ఎన్నో దుర్మార్గాలు. ప్రపంచంపై ఆధిపత్యానికి దుష్టపన్నాగాలు. భూగోళంలో ఎక్కడైనా సరే, వనరులు ఉన్న రాజ్యాలపై అమెరికా కన్ను పడుతుంది. వ్యాపారం పేరుతో దోపిడిని విచ్చలవిడిగా సాగిస్తుంది. కాదని ఎదురు తిరిగితే, రసాయన ఆయుధాలు లేదా మాదక ద్రవ్యాలు పేరుతో దాడులు చేస్తుంది. వెనెజులా ఉదంతంతోనో.. ట్రంప్ ప్రకటనతోనే అమెరికా వికృత చేష్టలు మొదలు కాలేదు. సద్దాం, గద్దాఫీ, పాలస్తీనా, సిరియా ఘటనలన్నీ ట్రంప్ కంటే ముందే జరిగాయి. యూరప్‌లోని లిబరల్ ప్రభుత్వాలు కూడా వీటికి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా మద్దతిచ్చాయి. మదురో అపహరణ విషయంలోనూ జర్మనీ, ఫ్రాన్స్, బ్రిటన్ మౌనం దాల్చడం ద్వారా అంగీకారం తెలిపాయి! ఐక్యరాజ్య సమితి కోరలు లేని పాము.. అమెరికా డేగకు చిక్కుకున్న పాము. అంతర్జాతీయ చట్టం ఓ నాటకం. ప్రపంచ శాంతి ఓ బూటకం. మదురో నియంతనా? కాదా? అని నిర్ధారించే అధికారం అమెరికాకు ఎవరిచ్చారు? ఒక దేశంలో ప్రజాస్వామ్యం ఉందా? లేదా? అనేది ఆ దేశ ప్రజలు నిర్ణయించాలి. అమెరికా సైన్యం కాదు. మదురో ప్రధాన ప్రత్యర్థి మరియా మచాడోకు ప్రజాభిమానం లేదని ట్రంప్ స్వయంగా అంగీకరించారు. అంటే, మదురోకు ప్రజల మద్దతు ఉందని అర్థం కదా? ప్రజల మద్దతు ఉన్న మదురో దుర్మార్గుడు ఎలా అవుతాడు. ఇది ఏ రాజకీయ తర్కం? నిజానికి, వెనిజులాకు ప్రపంచంలోనే అతిపెద్ద చమురు నిల్వలు ఉన్నాయి. ప్రపంచ మొత్తం నిల్వల్లో సుమారు 18 శాతం వాటా ఉంది. వాటిపై అమెరికా కన్నుపడింది. హుగో చావెజ్ 20 ఏళ్ల క్రితమే నూనె క్షేత్రాలను జాతీయం చేసి అమెరికా కార్పొరేషన్‌లను తరిమికొట్టాడు. ట్రంప్ ఇప్పుడు మళ్లీ వాటిని తమ కార్పొరేషన్‌ల స్వార్థం కోసం స్వాధీనం చేసుకుంటున్నాడు. ట్రంప్ ఏ హక్కుతో వెనిజులాలో హుకుం జారీ చేస్తున్నారో వివరణ కావాలి. గుత్త పెట్టుబడిదారీ వ్యవస్థతో పెరిగిన సామ్రాజ్యవాద అసలు రంగు ట్రంప్ మాటల్లో బయటపడుతున్నది. నియంత పాలన లేదా మాదక ద్రవ్యాల విక్రయాలు... అంతర్యుద్ధాలు లేదా మానవ హక్కుల ఉల్లంఘన.. ఏదో ఒక కారణం చెప్పి, అబద్ధాన్ని నిజంగా ప్రచారం చేసి, ప్రభుత్వాలను కూలగొట్టడం అమెరికాకు ఆటగా మారింది. సిఐఎతో అవసరమైన నాటకాన్ని ఆడించడం అలవాటుగా మార్చుకుంది. గ్వాటెమాలాలో అర్బెంజ్, ఇరాన్‌లో మొసాడెగ్, కాంగోలో లుముంబా లేదా చిలీలో అలెండే.. దేశం ఏదైనా, నేత ఎవరైనా, అమెరికా జోక్యం తప్పనిసరి. వనరులను కొల్లగొట్టడం లేదా ఆయా దేశాలను యుద్ధ అవసరాలకు వాడుకోవడం అగ్రరాజ్యం అనుసరిస్తున్న వాణిజ్య నీతి. మదురోను అపహరించడం కూడా అందులో ఓ భాగమే!. క్యూబా, మెక్సికో, కొలంబియా తదితర దేశాలను సైతం ట్రంప్ బెదిరించడం భవిష్యత్ ప్రమాదాలకు సంకేతం. అమెరికా వనరుల దోపిడీ ఖండాలు దాటుతున్నది. సామ్రాజ్యవాదం ఎల్లలు లేకుండా పడగ విసురుతున్నది. కానీ, ఒకప్పటి మాదిరి ప్రపంచం ఇప్పుడు ప్రేక్షకపాత్ర పోషించడం లేదు. అమెరికా దుర్మార్గపు చర్యలను ఎన్నో దేశాలు ఎండగడుతున్నాయి. మదురో స్థానంలో పాలనా బాధ్యతలు చేపట్టిన డెల్సీ రోడ్రిగ్జ్ అమెరికా ఆదేశాలను తిరస్కరించారు. మదురో విడుదలకు డిమాండ్ చేస్తున్నారు. వెనిజులా మొత్తం ఒక్కటై, అమెరికాపై నిరసన వ్యక్తం చేస్తున్నది. అరబ్ ప్రపంచంలోనూ సామ్రాజ్యవాద జోక్యం కోరుకున్న ఫలితాలను ఇవ్వలేదు.. అక్కడ కూడా ప్రజల ప్రతిఘటన కొనసాగుతోంది. సామ్రాజ్యవాదం బందిపోటుగా రూపాంతరం చెందడం ఒక తాత్కాలిక విజృంభణ మాత్రమే. ఇది ప్రపంచ ప్రజల దీర్ఘకాలిక అంగీకారాన్ని పొందలేను. ఎందుకంటే ఇది న్యాయం కాదు. చట్టం కాదు. నాగరికత కాదు.. కేవలం దోపిడీ మాత్రమే. ప్రపంచ ప్రజలు, ముఖ్యంగా గ్లోబల్ సౌత్ దేశాలు, మరోసారి కాలనీలుగా మారేందుకు సిద్ధంగా లేవు. చరిత్రలో సామ్రాజ్యవాదం ఎప్పుడూ ప్రతిఘటలనే ఎదుర్కొంది. ఇప్పుడూ అదే జరుగుతుంది. ట్రంప్‌లు, వారి వారసులు, ఎంత బలంగా కనిపించినా, ప్రజల సంకల్పం ముందు నిలబడలేరు. ప్రపంచం మళ్లీ స్వేచ్ఛ వైపు కదలడం అనివార్యం. ●



## భూతల దాడులకు కూడా సిద్ధం

పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద శిబిరాలు లక్ష్యంగా గత ఏడాది చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' కొనసాగుతోంది. పాకిస్థాన్ ఎలాంటి దుస్సాహసానికి పాల్పడినా సమర్థవంతంగా తిప్పికొడతాం. పాకిస్థాన్ ఎలాంటి పొరపాట్లు చేసిన ఆపరేషన్ సిందూర్ సమయంలో ఇండియన్ ఆర్మీ మోహరించిన బలగాలు భూతల దాడులు చేసేందుకు కూడా సన్నద్ధంగా ఉన్నాయి. జమ్ముకశ్మీర్‌లోని నౌషెరా-రాజౌరి సెక్టార్‌లో తాజాగా పాకిస్థాన్ వైపు నుంచి వచ్చిన డ్రోన్‌ల సంచారానికి సంబంధించి పాక్‌ను కంట్రోల్‌లో ఉండాల్సిందిగా చెప్పాం.

భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది



# కార్పొరేట్ కంపెనీల చేతిలో వ్యవసాయం

1990కి పూర్వం భారతదేశ వ్యవసాయం స్వయం సమృద్ధి సాధించి రైతులే శాస్త్రవేత్తలుగా, రైతుల ఇండ్లే విత్తన భాండాగారాలుగా విలసిల్లి వ్యవసాయం మరియు గ్రామాలు ఎవరి మీద ఆధారపడకుండా 'మూడు పూలు ఆరు కాయలుగా' నడిచేవి. హరిత విప్లవంతో పంటలలో దిగుబడి పెరిగిన మాట వాస్తవమే! కానీ రసాయన ఎరువులు, పురుగుల మందులు వాడకం పెరిగింది. 1990 తర్వాత నూతన ఆర్థిక సరళీకృత విధానంతో వ్యవసాయ రంగంలోకి పెద్ద పెద్ద కార్పొరేట్ కంపెనీల రూపంలో విత్తనాల కంపెనీలు, పెస్టిసైడ్స్, ఎరువుల కంపెనీలు, రైస్,ఆయిల్ మిల్లులు, వ్యవసాయ పనిముట్ల తయారు చేసే కంపెనీల రూపంలో వ్యవసాయ రంగంలోకి ప్రవేశించి ఈ రోజు ఆ కార్పొరేట్ కంపెనీలన్నీ వ్యవసాయ రంగాన్ని శాసిస్తున్నాయి. ఈ రోజు ఇంటికి సంబంధించిన కూరగాయలను పెట్టుకోవాలన్నా దగ్గరలో ఉన్న పట్టణానికి వెళ్లి విత్తన షాపులలో విత్తనాలు తెచ్చుకొని కూరగాయలు పెడుతున్నాము అంటే కార్పొరేట్ కంపెనీలు మన ఇంట్లో ఉండే విత్తనాలను లాగేసుకొని మన పాలకూర విత్తనాలకోసం పట్నం పోవాల్సి వస్తుంది. ఈ రోజు ప్రతి పంట పెట్టడానికి విత్తనాల కంపెనీల మీద ఆధారపడడం, ఆధారపడేటట్లు చేసిన ప్రభుత్వాలు, కార్పొరేట్ కంపెనీలు ప్రజల జీవన విధానాలపైన పెత్తనంసాధిస్తున్నాయంటే అతిశయోక్తి కాదు.

గ్రామాలలో ఉదయం పాలకేంద్రం వద్ద పాలు లభిస్తే ఒకటి, రెండు గంటల తర్వాత ఊర్లలో పాలు దొరికే పరిస్థితి లేదు! కానీ గ్రామాలలో సైతం కూరగాయలు, పాలు, పెరుగు,మాంసం లాంటి వస్తువులు దొరకక పై వస్తువులన్నీ పట్టణాల నుండి వచ్చి గ్రామీణ ప్రాంతాల దుకాణాలలో 24 గంటలు అందుబాటులో ఉంటున్నాయి. గ్రామాలలోని దుకాణాలలో పాలు, పెరుగుతో పాటు బియ్యం బస్తాలు అమ్మడం అంటే కార్పొరేట్ కంపెనీలు ఎక్కడిదాకా విస్తరించాయో మనకు అర్థమవుతుంది.

ఇప్పుడు వ్యవసారంగాన్ని పెస్టిసైడ్స్, ఫర్టిలైజర్, విత్తనాల కంపెనీలు వ్యవసాయ రంగాన్ని ఏలుతున్నాయి. కనీసం రైతులకు కూడా వారి ఇంటికి సరిపోయే పంటలను పురుగుల మందులు, రసాయనిక ఎరువులు లేకుండా పంట పండించుకోలేని స్థితికి రైతులు వచ్చారు. కానీ ఇప్పుడు ఆరోగ్యం పేరుతో సామాజిక అవగాహన ఉన్న మరియు చదువుకున్న సమాజం ప్రకృతి, సేంద్రియ పద్ధతి ద్వారా పండించిన ఆహార పంటలకు ఎక్కువ ప్రాధాన్యతనిస్తూ ఆరోగ్యానికి కాపాడుకునే పనిలో పడ్డారు. గతంలో ఉండే వ్యవసాయ రంగాన్ని నాశనం చేసి ఇప్పుడు మళ్ళీ ప్రకృతి, సేంద్రీయ వ్యవసాయం వైపు మళ్లాలని ఉపన్యాసాలు ఇస్తూ రైతులకు సూచనలు చేస్తున్నారు సరే! సేంద్రీయ, ప్రకృతి వ్యవసాయానికి పశుసంపద, సేంద్రియ ఎరువులు దూరం చేసి నేడు రైతులు కూడా పశు సంపదను పెంచడానికి ఎరువుల్ని సేకరించడానికి సిద్ధంగా లేరు. దీనికి తోడు ప్రకృతి, సేంద్రియ వ్యవసాయంతో కొన్ని పంటల వరకు దిగుబడి తక్కువగా వస్తుంది, ఆ నష్టాన్ని ఎవరు భరించాలి? రైతులే ఎందుకు భరించాలి? ప్రకృతి, సేంద్రీయ వ్యవసాయం వైపు మళ్ళించే ప్రయత్నాలు చేస్తే వ్యవసాయంతో వ్యాపారం చేస్తున్న కార్పొరేట్ కంపెనీలు ఊరుకుంటారా!

**ఈ కార్పొరేట్ కంపెనీల మీద ఆధారపడ్డ వ్యవసాయం వలన నష్టాలు:**

పెట్టుబడులు పెరగడంతో రైతుల ఆత్మహత్యలకు పెరుగుతున్నాయి, పెస్టిసైడ్స్ రసాయనక ఎరువులు వాడకం మూలంగా భూమిలో సేంద్రియ కర్బనం తగ్గిపోతుంది. వ్యవసాయరంగం కార్పొరేట్ కంపెనీ మీద ఆధారపడడం, దేశీ విత్తనాలు కనుమరుగవుతున్నాయి. పెస్టిసైడ్స్ వాడడం మూలంగా రోగాల బారిన పడుతున్నాం. కేన్సర్, కిడ్నీ, షుగర్, బిపి లాంటి దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడుతున్నాం. సంతాన సమస్య కూడా పెరుగుతుంది. 'Old is gold'అన్నట్లుగా పాత వ్యవసాయ పద్ధతులే సమాజానికి శ్రేయస్కరం. 'వ్యవసాయం రైతుల చేతిలో ఉండాలి కార్పొరేట్ చేతులలో కాదు'. ప్రభుత్వాలే ప్రకృతి సేంద్రియ వ్యవసాయాలకు ప్రోత్సాహాలను ప్రకటించి రైతులను ప్రోత్సహించాలి.

**పులి రాజు**, 9908383567.

# ఏ దేవుడూ ఈ విశ్వాన్ని సృష్టించలేదు : స్టీఫెన్ హాకింగ్



ప్రొ॥ దేవరాజు మహారాజు

ఈ విశ్వానికి ఏదేవుడి అవసరం రాలేదని, అది తనకు తానే తన అస్థిత్వాన్ని నిలుపుకుంటూ వస్తున్నదని ప్రఖ్యాత బ్రిటీష్ భౌతిక శాస్త్ర సిద్ధాంత కర్త స్టీఫెన్ హాకింగ్ తన 'గ్రాండ్ డిజైన్' అనే గ్రంథంలో రాశారు. ఇది ఆయన మరో అమెరికన్ భౌతిక శాస్త్రవేత్త లియొనార్డో మ్లొడినోవ్‌తో కలిసి రాసిన పుస్తకం. 'బిగ్ బ్యాంగ్' ఎలా జరిగిందన్న విషయాన్ని చర్చిస్తూ అనేక సార్లు, అనేక ఇంటర్వ్యూలలో కూడా ఆయన ఈ విషయం చెప్పారు. తప్పని సరైన పరిస్థితుల్లో కొన్ని భౌతిక సూత్రాలకు అనుగుణంగా ఈ విశ్వం రూపుదిద్దుకుంది. కాలక్రమంలో అనేకానేక పరిణామాల ఫలితంగానే సృష్టి జరిగింది– అంతేగాని, ఏ దేవుడో ఈ విశ్వాన్ని, ఈ గ్రహాల్ని, ఈ జీవుల్ని తీరికగా కూర్చుని సృష్టించలేదు – అని స్టీఫెన్ హాకింగ్ చెప్పారు.

I BELIEVE THE SIMPLEST EXPLANATION is, THERE IS NO GOD. NO ONE CREATED THE UNIVERSE AND NO ONE DIRECTS OUR FATE. THIS LEADS ME A PROFOUND REALIZATION THAT THERE PROBABLY IS NO HEAVEN AND NO AFTER LIFE EITHER. WE HAVE THIS ONE LIFE TO APPReCIATE THE GRAND DESIGN OF THE UNIVERSE AND FOR THAT, i am EXTREMeLY GREATFUL

– STEPHEN HAWKING.

(సులభంగా అర్థం అయ్యేట్లు చెప్పుకోవాలంటే, దేవుడనే వాడు లేడు. ఇది నా గట్టి నమ్మకం . ఈ విశ్వాన్ని ఎవరూ సృష్టించలేదు. మన 'విధిరాత' అనేది ఏదీ లేదు. దాన్ని ఎవరూ అజమాయిషీ చేయడం లేదు. అందువల్ల, నేను ప్రగాఢంగా విశ్వసించేదేమంటే, బహుశా స్వర్గం లేదు. మరణానంతర జీవితం కూడా లేదు. అద్భుతమైన ఈ విశ్వ రహస్యాల్ని, అమరికల్ని అర్థం చేసుకోవడానికి మనకు ఈ ఒక్క జీవితమే ఉంది. అందుకు నా కృతజ్ఞతా భావాన్ని తెలుపుకుంటున్నా ను.


**– స్టీఫెన్ హాంకిగ్**( 8 జనవరి 1942– 14 మార్చి 2018)

1988లో 'ఎ బ్రీఫ్ హిస్టరీ ఆఫ్ టైమ్' పుస్తకంతో విశ్వ ఖ్యాతి నార్జించుకున్న స్టీఫెన్ హాకింగ్ కాస్మోలజీ (COSMOLOGY) గురించి, బ్లాక్ హోల్స్ (BLOCK HOLES) గురించి, క్వాంటమ్ గ్రావిటీ (QUANTUM GRAVITY) గురించి ఎన్నో విషయాలు చెప్పారు. అయితే అప్పటికి ఆయన – ''దేవుడి మెదడు పనితీరును తెలుసుకుంటే మనకు ఎన్నో కొత్త విషయాలు తెలుస్తాయి. శాస్త్రవేత్తలు, సగటు మనుషులు అందరూ కలిసి చర్చించి, ఆ దేవుడి మెదడు పనితనం గూర్చి ఒక అవగాహనకు రావల్సి ఉంది'' – అని అన్నారు. కాని, పాతికేళ్ళకు పైగా కాలం గడిచిన తర్వాత – నిరంతర అధ్యయనం, పరిశీలనల్లో నిమగ్నమై ఉంటూ వస్తున్న స్టీఫెన్ హాకింగ్, ''తన ఆలోచనలకు నిర్దుష్టమైన ఆధారాలు దొరికాయనీ, ఈ విశాల విశ్వం వైజ్ఞానిక సూత్రాలకు అనుగుణంగానే రూపొందిందనీ, మరోవిధంగా రూపొందలేదని''– స్పష్టం చేశారు. ఒకప్పుడు దేవుడి మెదడు పనితీరు దగ్గర ఆగిపోయిన ఆయన, ''ఈ సృష్టి జరగడానికి దేవుడి ప్రమేయం ఏమీ లేదని'' నిక్కచ్చిగా నిర్ధారిస్తూ చెప్పారు. అయితే, తను చెప్పిన విషయం కొందరికి సమ్మతం కాకపోతే, భగవంతుడి ప్రభావంలోంచి బయటపడలేనివారు ఉంటే.. తను చెప్పే ఈ 'వైజ్ఞానిక సూత్రాలనే' వారు భగవంతుడిగా భావించుకోవచ్చు. కాని, వారనుకొనే భగవంతుడెవరూ లేరన్నది స్పష్టం! ఆ విషయం అర్థం చేసుకుంటే మంచిది!! – అని కూడా అన్నారు.

సర్ ఐజాక్ న్యూటన్ (Isaac Newton 14 Jan 1643–31 March 1727) చెప్పిన ప్రకారం–''స్వతహాగా ఈ భూమికి గురుత్వాకర్షణ శక్తి ఉంది. దానివల్లనే అది తనకు తానుగా తనను రూపొందించుకుని, జీవరాసులు పుట్టి పెరగడానికి కారణమైంది.'' అని సృష్టి ప్రారంభమైన క్షణాల్ని హాకింగ్–'బిగ్ బ్యాంగ్'గా అభివర్ణించారు. స్టీఫెన్ హాకింగ్ మాత్రమే కాదు, జార్జి ఎల్లిస్ (George Ellis), రోగర్ పెన్‌రోస్ (sir Roger penrose), రిచర్డ్ డాకిన్స్ (Richard Dawkins) వంటి శాస్త్రవేత్తలు కూడా ఇదే అభిప్రాయం వెల్లడించారు. ఆస్ట్రేలియాకు చెందిన మానవ వాది ఫిలిప్ ఆడమ్స్ (Phillip A.H.Adams) మెల్‌బోర్న్‌లో జరిగిన గ్లోబల్ ఎథీస్ట్ కాంగ్రెస్‌లో ఒక ప్రశ్న వేశారు. ''ఈ ప్రపంచానికీ, జీవరాశులన్నింటికీ మూలం – ''భగవంతుడు'' – అని చెపుతున్నారు కదా! సరే, ఒక్క క్షణం ఒప్పుకుందాం. మరి, భగవంతుడికి కూడా ఏదో ఒక మొదలు ఉండాలి కదా? అతని ప్రారంభం ఎక్కడా? అతణ్ణి సృష్టించింది ఎవరూ?'' అని! ఆ ప్రశ్నకు ఎవరూ సమాధానం చెప్పలేకపోతున్నారు కదా? ఇక చార్లీ చాప్లిన్ (Charlie Chaplin 1889–1977) ఇదే విషయం మీద ఏమన్నారో చూడండి. ''కేవలం నా ఇంగితజ్ఞానం వల్లనే నేను దేవుణ్ణి నమ్మను. అంతే కాదు, సంబంధిత ఇతర శక్తుల్ని కూడా నమ్మను'' – అని ప్రకటించారు. అమాయకత్వం, మానవత్వం, మంచితనం, జాలి, దయ, ప్రదర్శించి, నవ్వించి నవ్వించి, ఏడిపించే చార్లీ చాప్లిన్ ఆ మాట అన్నాడంటే మనం తప్పకుండా ఆలోచించాల్సిందే! ''మత ప్రాతిపదికన యుద్ధాలు జరుగుతున్నాయంటే, వారి ఊహల్లో నిలుపుకున్న దేవుళ్ళలో ఎవరు గొప్పవారో తేల్చుకోవడానికి కయ్యానికి కాలుదువ్వుతున్నారన్న మాట!'' – అని ఎద్దేవా చేశారు పాలస్తీనా విమోచనోద్యమ నాయకుడు – యాసర్ అరాఫత్.

ఈ శతాబ్దంలోనే అత్యున్నత స్థాయి జ్ఞాన సంపన్నుడిగా గుర్తింపబడ్డ స్టీఫెన్ హాకింగ్, ఒక దశలో ఇతర గ్రహవాసుల (Aliens) ఉనికి గురించి పరిశోధనలు చేశారు. ప్రపంచంలోనే అతి శక్తివంతమైన రెండు టెలిస్కోపులతో పరిశీలనలు సాగించారు. ''అనుకోకుండా ఇతర గ్రహవాసులు మన గ్రహంపైకి వస్తే ఏమవుతుంది?'' – అని ఒక విలేకరి సరదాగా అడిగిన ప్రశ్నకు ఆయన కూడా ఛలోక్తిగానే సమాధానమిచ్చారు.

''ఏముందీ? కొలంబస్‌కు పట్టిన గతే వారికీ పడుతుంది!'' – అని! ''వాళ్ళు గనక మన గ్రహానికి చేరుకుంటే, వాళ్ళు తక్కువ వాళ్ళు కాదను కోవాలి. వారి శక్తిని తక్కువ అంచనా వేయకూడదు. ఇతర గ్రహాల్లోకి ప్రవేశించి, వాటిని వారికి అనుకూలంగా, నివాసయోగ్యంగా మార్చుకో



వాలని అనుకుంటున్నారంటే – వాళ్ళు మామూలు వాళ్ళు ఎలా అవుతారు? గొప్ప జ్ఞాన సంపన్నులయ్యే ఉంటారు. అప్పుడు, మన జాగ్రత్తలో మనం ఉండాల్సి వస్తుంది. అయితే ఇతర గ్రహవాసుల ఆచూకి మనకు ఇంకా దొరకలేదు. కాబట్టి, ఈ భూమి మీద ఉన్నవారెవరూ భయపడాల్సిన పనిలేదు. దేవుడిలాగా, ఇతర గ్రహవాసులు కూడా ప్రస్తుతానికి కేవలం ఊహే! ఊహ నిజమైనప్పుడు దాని గురించి ఆలోచించొచ్చు'' – అని అన్నారాయన. కేంబ్రిడ్జి యూనివర్సిటీలో లుకేసియన్ ప్రొఫెసర్ ఆఫ్ మాథమెటిక్స్‌గా ముప్పయ్యేళ్ళు పనిచేశారు. ''గ్రహాల స్థితిగతులు, వాటి కదలికలు, సూర్యుడికీ భూమికీ మధ్య గల దూరం – భూ చలనం వంటి ఎన్నెన్నో కారణాలు మనకు తెలియకుండానే పనిచేస్తున్నాయి. ఏదిఏమైనా, ఈ భూమి మానవాళికి రక్షణ కల్పిస్తూ భద్రతనిస్తోంది! మొదటగా మనం సంతోషించాల్సిన అంశం అది!!'' అని అన్నారాయన.

వ్యక్తిగతంగా నమ్మే దేవుళ్ళకు, మతపరమైన సిద్ధాంతాలకు స్వర్గానికీ నరకానికీ, మరణానంతర జీవితానికీ సంబంధించి – ఏ విషయంలోనూ నాకు వైజ్ఞానికపరమైన రుజువు కనిపించలేదు–అని అన్నారు ప్రఖ్యాత శాస్త్రవేత్త థామస్ అల్వా ఎడిసన్ (Thomas Alva Edison 1847–1931) ''రెండుకు రెండు కలిపితే నాలుగవుతుంది – అని అంటే ఎవరూ విశ్వాసం గురించి మాట్లాడరు. రుజువు ఉన్నచోట విశ్వాసం ఉండదు. భావోద్వేగాల్ని ప్రతిష్టించదలిస్తేనే విశ్వాసం అవసరమవుతుంది" అని అన్నారు ప్రఖ్యాత రచయిత బెట్రండ్ రస్సెల్. ఇక మడలైన్ ముర్రే ఓ' హేర్ ఏమన్నారో చూడండి. ''భగవంతుడు లేడు, స్వర్గం లేదు. నరకం లేదు. ఎక్కడా ఏ దేవకన్యలూ లేరు. నువ్వు చచ్చిపోతే మట్టిలో మట్టివై పోతావు, క్రిములు నిన్ను తినేస్తాయి. అదే నిజం!" అన్నారు ఆమె. అమెరికా నాస్తిక సంఘ వ్యవస్థాపక అధ్యక్షురాలు మడలైన్ ముర్రే. ఊర్ధ్వలోకాల గురించి ఊరించి చెప్పేవారి కళ్లు తెరిపించే మాట చెప్పారామె. జీవశాస్త్రం కూడా అదే కదా చెప్తుంది? అంతేకాక, మడలైన్ ముర్రే మరో మాట కూడా చెప్పారు. ''నాస్తికత్వాన్ని మనం ఒక దృక్పథంగా స్వీకరిచాలి. కారణానికి అధిక ప్రాధాన్యతనిస్తూ – రుజువులకు, సాక్ష్యాలకు విలువనిస్తూ, అంధవిశ్వాసాల్ని పక్కన పెడుతూ, నైతిక విలువల్ని పరిరక్షించుకుంటూ, వైజ్ఞానిక స్పృహతో ముందుకుసాగే ఒక జీవనశైలి – నాస్తికత్వం'' – అని ప్రకటించారు. ఈ ఆలోచనా విధానానికి ఒక పత్రిక అవసరమని అక్కడ అమెరికాలో తొలి పత్రికను కూడా ప్రారంభించారు. సమాజానికి మంచి చేయాలనుకుంటే దేవుడి అవసరం ఏమాత్రం అవసరంలేదని బిల్‌గేట్స్ ఇచ్చిన విరాళం గురించి ఉటంకించారు. ప్రపంచంలో రెండో ధనవంతుడైన బిల్‌గేట్స్26 బిలియన్‌ల అమెరికా డాలర్లు 'సహాయనిధి'కి విరాళమిచ్చారు. దైవ విశ్వాసకులు ఎవరైనా ఇలాంటి పని ఎందుకు చేయలేకపోయారు? అని ముర్రే ప్రశ్నించారు. నాస్తికులుగా నిలబడాలంటే ఎంతో మానవత్వముండాలి– అని కూడా చెప్పారామె.

దైవ విశ్వాసకులు 'జ్ఞానం' అని దేనినైతే అనుకుంటున్నారో– అదొక మూఢనమ్మకం! వైజ్ఞానిక ఆలోచనా క్రమంలోకి వస్తే విషయాలు అర్థమౌతాయి. కొద్దిపాటి ఇంగితజ్ఞానంతో ఆలోచించినా విషయాలు కొంతవరకు అవగతమౌతాయి. ఉదాహరణకు చొక్కా కుట్టించుకోవాలంటే టైలర్ దగ్గరికే వెళ్లాలి, బార్బర్ షాపుకు వెళితే కూర్చోబెట్టి గుండుకొడతాడు కానీ, చొక్కా కుట్టలేడు. ఎవరైనా, దేనికైనా విషయ పరిజ్ఞానం ఉన్నవారి దగ్గరికి వెళితే విషయం తెలుస్తుంది. ఉదాహరణకు భూమి, గ్రహాలు, జీవుల పుట్టుక, జీవ పరిణామం గురించి తెలుసుకోవాలంటే పరిశోధకుల దగ్గరికి, శాస్త్రవేత్తల, మేధావుల దగ్గరికి వెళ్లాలి. అంతేగాని బిషప్‌లు, ముల్లా లు, అర్చకులు, జ్యోతిష్యుల వంటి వారి దగ్గరికి కాదు. వారి దగ్గరికి వెళితే ఏమౌతుందీ? వారి పైత్యమంతా, వారి మూర్ఖత్వమంతా మనకు అంటగడతారు. పైగా దాన్నే వారు సంప్రదాయంగా, పవిత్ర గ్రంథాల సారాంశంగా చెప్పి నోరు మూయిస్తారు. మానవుడి విజయ పరంపరగూర్చి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం గూర్చి వీరి దగ్గర ఏమీ ఉండదు. వీరికి తెలిసిందంతా పనికిరాని ''పరలోకం'' గురించే కదా? ఈ లోకంలో బతుకుతూ, దీన్ని బాగా ఉంచుకోవడం ఎట్లా? అన్నది ఆలోచించేవారు సైన్సు తెలుసుకుని, వైజ్ఞానిక స్పృహతో మానవవాదులుగా నిలబడాలి–అందువల్ల, నాస్తికత్వం ఒక విశ్వాసం కాదు! అదొక తుది నిర్ణయం !!

నాస్తికుడైన మానవవాది ఆలోచన ఎలా ఉంటుందీ అంటే – అతను చర్చి, మసీదు, గుడి కన్నా ఓ బడి, ఓ ఆస్పత్రి, ఓ గ్రంథాలయం కట్టాలనుకుంటాడు. ఊరికే ప్రార్థనలు, భజనలు చేయడం కన్నా అవసరమైన వారికి ఏదో ఒక మేలు చేయాలనుకుంటాడు. సంఘర్షిస్తూ జీవితంలో నిలబడాలనుకుంటాడు, ఇతరులను నిలబెట్టాలనుకుంటాడేగాని పారిపోవడం లేదా ఆత్మహత్య చేసుకోవడం చేయడు. పేదరికాన్ని రూపుమాపాలనుకుంటాడు, రోగాల్ని జయించాలనుకుంటాడు, యుద్ధాలు తలెత్తకుండా చేసి, విద్వేషాల్ని ఓడిస్తాడు. శాంతిమార్గాన్ని విజయం వైపు మళ్లిస్తాడు. సంప్రదాయవాదులు ప్రచారం చేసినట్టు – నాస్తికుడంటే 'దుర్మార్గుడ'నే భావన తప్పని రుజువు చేస్తాడు!

దైవ విశ్వాసకులు శతాబ్దాలుగా ప్రపంచాన్ని ఎంతటి అశాంతిలోకి తోసేశారో ఆలోచించండి. దేవుడి పేరుతో ఎదుటి వాణ్ణి హింసిస్తారు. బానిసను చేస్తారు. చంపేస్తారు. దుష్ట సంహారం చేశామని విర్రవీగుతారు. దేవుడి పేరుతో వారికి వారే విజయాన్ని ప్రకటించుకుని వేడుకలు చేసుకుంటారు కదా? మరి మీ ఆనందోత్సాహాలలో దేవుడేడీ? అందువల్ల – దేవుడనేది భ్రమ! మత విశ్వాసాలన్నీ మూఢనమ్మకాలు!! శుభ్రంగా మతాలన్నింటినీ తుడిచిపెట్టుకుంటే, మనుషులు ప్రశాంతంగా బతుకుతారు. సందేహం లేదు–ప్రపంచంలో ఉన్న అనేకానేక విభజనలతో పాటు మనుషులు మళ్లీ రెండుగా విడిపోయారు. ఒకటి – భ్రమల్లో బతికేవారు, రెండు–వాస్తవాలకు కట్టుబడి ఉండేవారు. ఈ రెండు గ్రూపులనే మనం దైవవిశ్వాసకులుగా–నాస్తికులుగా వ్యవహరిస్తున్నాం. అయితే ఎవ్వరూ భ్రమల్లో బతకగూడదనీ, నిజాలు తెలుసుకుంటూ అందరికి అందరం''మనుషులు''గా వైజ్ఞానిక మార్గంలో నడవాల్సి ఉందని మాత్రం గట్టిగా చెపుతూ ఉందాం !

**(సుప్రసిద్ధ సాహితీవేత్త, విశ్రాంత బయాలజీ ప్రొఫెసర్.**

# మంచినీళ్లతో మరణశిక్ష! భారత పట్టణాల నిశ్శబ్ద హత్యలు...

ఇండోర్ నగరంలోని భగీరథపురలో కలుషిత తాగునీరు తాగి రెండు వారాల్లో పన్నెండు మంది మరణించిన సంఘటన దేశవ్యాప్తంగా ఒక భయంకరమైన హెచ్చరికగా నిలుస్తోంది. ఇది కేవలం ఒక ప్రాంతానికి లేదా ఒక నగరానికి సంబంధించిన ప్రమాదం కాదు, భారతదేశంలోని పట్టణ పరిపాలన వ్యవస్థ ఎంత విఫలమైందో వెల్లడించే సంఘటన. తాగునీరు మన జీవనానికి అత్యవసరమైన మూలాధారం. గాలి తర్వాత మనిషి బతికేందుకు అత్యంత ముఖ్యమైనది నీరు. అలాంటి నీరు విషంగా మారితే అది కేవలం పరిపాలనా లోపం కాదు, అది ప్రజలపై అమలు చేసిన నిశ్శబ్ద మరణశిక్ష. ఎందుకంటే ప్రజలు నెలల తరబడి అధికారులకు ఫిర్యాదులు చేసినా, ప్రమాద సంకేతాలు స్పష్టంగా కనిపించినా, వాటిని పట్టించుకోకపోవడమే ఈ మరణాలకు దారి తీసింది.

ఈ సంఘటన ఒక చేదు నిజాన్ని మన ముందు ఉంచుతుంది. ఈ రోజు భారతదేశంలో ఏ నగరంలోనూ మున్సిపల్ నీరు సురక్షితం అని చెప్పగల పరిస్థితి లేదు. అందుకే కొంత డబ్బు ఉన్నవాళ్లు ఆక్వాగార్డులు, రివర్స్ ఆస్మోసిస్ ప్లాంట్లు పెట్టుకుంటున్నారు. మరికొందరు బాటిల్ వాటర్ మీద ఆధారపడుతున్నారు. కానీ విచిత్రమేమిటంటే, బాటిల్ వాటర్‌లో కూడా బ్యాక్టీరియా, రసాయన మలినాలు ఉన్నాయని అనేక అధ్యయనాలు చూపిస్తున్నాయి. అంటే మనం ఎంత ఖర్చు పెట్టినా సంపూర్ణ నీటి భద్రత దొరకని పరిస్థితి. మున్సిపాలిటీ అందించే నీటిపై ప్రజలకు నమ్మకం లేకపోవడం సమాజానికి అత్యంత ప్రమాదకరమైన స్థితి. ఇది ప్రజల ఆరోగ్యానికే కా దు, ప్రభుత్వాలపై ప్రజల విశ్వాసానికీ భంగం కలిగిస్తుంది. ముఖ్యమైన విషయం ఏమిటంటే ఈ సమస్య నీటి కొరత వల్ల కాదు, పాలనా వైఫల్యం వల్ల. పాతబడ్డ పైపులు, సరైన నిర్వహణ లేకపోవడం, సమన్వయంలేని మురుగు నీటి లైన్లు ఇవన్నీ కలిసి తాగునీటిని కలుషితం చేస్తున్నాయి. పైపుల్లో నీరు లేనప్పుడు లోపల ఏర్పడే వ్యాక్యూమ్ వల్ల పక్కనే ఉన్న సీవేజ్ పైపు ల నుంచి మురుగునీరు లోపలికి లాగబడుతుంది. ఇది కేవలం సాంకేతిక సమస్య కాదు, ఇది నిర్వహణ లేకపోవడం వల్ల కలిగే ప్రాణాంతక లోపం.

దేశవ్యాప్తంగా మురుగునీటి నిర్వహణ పరిస్థితి మరింత దారుణం. భారతదేశంలో రోజుకు సుమారు 8,400 కోట్ల లీటర్ల మురుగునీరు ఉత్పత్తి అవుతోంది. దాంట్లో కేవలం సగానికి మాత్రమే శుద్ధి జరుగుతోంది. మిగిలినదంతా ఎలాంటి ట్రీట్మెంట్ లేకుండా నదులు, చెరువులు, సరస్సుల్లోకి వదిలేస్తున్నారు. ఫలితంగా గంగా, యమునా, మూసి వంటి నదులు చాలా ప్రాంతాల్లో ప్రవహించే నదులుగా కాకుండా నిలిచిపోయిన మురుగు కుంటలుగా మారుతున్నాయి. ఈ నీరే చివరికి తాగునీటి వనరుల్లోకి చేరి, ప్రజల ఆరోగ్యాన్ని హానికరంగా ప్రభావితం చేస్తోంది. ఈ దారుణ పరిస్థితికి మరో ప్రధాన కారణం ప్రభుత్వాల తప్పుడు ప్రాధాన్యతలు. వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి సుందరీకరణ ప్రాజెక్టులు, ఫ్లైఓవర్లు, మెగా ఈవెంట్లు చేస్తారు. కానీ నీటి పైపులు, డ్రైనేజ్ వ్యవస్థ, సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లు వంటి మౌలిక వసతులపై సరైన శ్రద్ధ పెట్టరు.

ఇలాంటి పరిస్థితుల్లో పరిష్కారం కేవలం మరో కొత్త పథకం లేదా మరో భారీ ప్రాజెక్టు కాదు. వ్యవస్థాత్మక మార్పు అవసరం. అందులో మొదటిది అధికార వికేంద్రీకరణ. ప్రతి వార్డుకు వార్డు కమిటీలు ఉండాలి. మున్సిపల్ బడ్జెట్‌లో కనీసం 20 నుంచి 30 శాతం నిధులను నేరుగా ఈ కమిటీల కు ఇవ్వాలి. అప్పుడు లీకేజీలు, డ్రైనేజ్ సమస్యలు, నీటి సరఫరా లోపాలు స్థానికంగానే త్వరగా పరిష్కరించవచ్చు. సమస్య ఉన్న చోటే అధికారమూ, వనరులూ ఉంటే పరిష్కా రం సాధ్యమవుతుంది. రెండవది పారదర్శకత. ప్రతి నగరంలో ప్రతిరోజూ వివిధ ప్రాంతాల నుంచి నీటి నమూనాలు సేకరించి, వాటి నాణ్యతను బహిరంగంగా ప్రకటించాలి. యాప్‌లు, వెబ్‌సైట్లు, సోషల్ మీడియా ద్వారా ప్రజలకు ఆ సమాచారం చేరా లి. ఏ ప్రాంతంలో నీరు కలుషితం అయితే వెంటనే ఈ నీరు తాగవద్దు, మరిగించి వాడండి అని హెచ్చరిక ఇవ్వాలి. ఇది చాలా ఖరీదైన పని కాదు, కానీ ప్రాణాలు కాపాడే పని. మూడవది బాధ్యత. నీటి కలుషితం వల్ల మరణాలు జరిగితే బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. ట్రాన్స్‌ఫర్ సరిపోదు. ఉద్యోగం నుంచి తొలగింపు, పెన్షన్ రద్దు, క్రిమినల్ కేసులు వంటి శిక్షలు తప్పనిసరిగా ఉండాలి. అప్పుడే వ్యవస్థలో భయం, బాధ్యత రెండూ ఏర్పడతాయి. నాలుగవది పట్టణీకరణ విధానంలో మార్పు. మనం మెగా సిటీలను గొప్పగా భావిస్తున్నాం, కానీ కోటి జనాభా ఉన్న నగరా లు నీరు, మురుగు, దోమలు, ట్రాఫిక్ సమస్యలతో నరకంగా మారుతున్నాయి. చిన్న పట్టణాల్లో ఉద్యోగాలు, పరిశ్రమలు, మౌలి క వసతులు అభివృద్ధి చేసి అక్కడే జీవన అవకాశాలు కల్పిస్తే వలసలు తగ్గుతాయి. దోమలు, కలుషిత నీరు, ట్రాఫిక్ ఇవి పేదల సమస్యలు మాత్రమే కాదు. కోటీశ్వరుడినీ, అధికారినీ కూడా ఇవి వదిలిపెట్టవు. కాబట్టి ప్రజలు తమ ఓటు హక్కును ఉపయోగించి మంచినీరు, పారిశుధ్యం, ఆరోగ్యం వంటి మౌలిక అంశాలపై నాయకులను నిలదీయాలి. ఇవే ఎన్నికల ప్రధాన అజెండాగా మారాలి. మంచి నీరు అనేది మానవ హక్కు. మంచి నీళ్లు తాగితే చనిపోవడం అంటే అది రాజ్యాంగ విఫలం. ఈ చేదు నిజాన్ని మనం ఎంత త్వరగా అంగీకరిస్తే, అంత త్వరగా మన నగరాలను, మన జీవితాలను రక్షించుకోగలం.

**పద్మపుత్ర మల్లికార్జున్**, 6303744239.

## సిపిఐ బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/ముస్తాబాద్ :** పోతుగల్ సిపిఐ ఆఫీస్ వద్ద జనవరి 18 ఖమ్మం జిల్లాలో 100 సంవత్సరాల సంబరాల బహిరంగ సభ పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి గుంటి వేణు సిపిఐ మండల నాయకులు మిద్దె నరసన్న రాజేందర్ శంకర్ మల్లయ్యలు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కుర్ర రాకేష్ పాల్గొన్నారు. ఖమ్మం జిల్లా బహిరంగ సభ 5 లక్షల ఐదు లక్షల మందితో జరుగుతున్నది ఈ సభలకు 40 దేశాల కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధులు పాల్గొంటారు. ముఖ్యంగా సిపిఐ అఖిల భారత ప్రధాన కార్యదర్శి డి రాజా హాని రాజా పల్లా వెంకటరెడ్డి కే రామకృష్ణ అమరచిత్ కౌర్ తదితర కేంద్ర నాయకులు వివిధ విప్లవ పార్టీలకు చెందిన నాయకుల పాల్గొంటారని తెలిపారు.

## దేశానికి సంపూర్ణ స్వాతంత్య్రం కోసం తొలుత గర్జించిన ఏకైక పార్టీ సిపిఐ

సిపిఐ పట్టణ కార్యదర్శి పంతం రవి



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్య్రం రావాలని తొలిత గర్జించిన ఏకైక పార్టీ సిపిఐ అని సిపిఐ సిరిసిల్ల పట్టణ కార్యదర్శి పంతం రవి అన్నారు. మంగళవారం సిపిఐ శతజయంతి ఉత్సవాల గోడప్రతులను బి వై నగర్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. భారతదేశంలో సిపిఐ పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఖమ్మం జిల్లాలో ఈనెల 18న లక్షలాది మందితో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని ఈ బహిరంగ సభకు అన్ని రంగాల కార్మిక సంఘ నాయకులు, కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసుకోవడం తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణం అని తెలంగాణ రాష్ట్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తికై పోరాడిందన్నారు. ఈ కార్యక్రమంలో సోమ నాగరాజు, సీనియర్ నాయకులు నల్ల చంద్రమౌళి, గాజుల లింగం, ఎలిగేటి రాయమల్లు, మహేష్ ని ఆనందం, జంగం జనార్ధన్, సిపిఐ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్ల ఆకస్మిక తనిఖీ



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :**ప్రజలకు మెరుగైన అత్యవసర సేవలు అందించాలని 108 అంబులెన్స్ వాహనాల ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ భూమా నాగేందర్ అన్నారు. మంగళవారం రోజున పెద్దపల్లి జిల్లా కేంద్రంలో 108 అంబులెన్స్ వాహనాలను ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 108 అంబులెన్స్లలో ఉన్న వైద్య పరికరాలు, మందులు, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం భూమా నాగేందర్ మాట్లాడుతూఅత్యవసర పరిస్థితుల్లో సమాచారం అందిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదాల్లో గాయపడిన శతగాత్రులకు తక్షణ వైద్యం అందించి, విలువైన ప్రాణాలను కాపాడేలా ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించాలని అంబులెన్స్ సిబ్బందికి సూచించారు.జిల్లా ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో 108 అంబులెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ తనిఖీ ద్వారా 108 సేవల పనితీరును మరింత పటిష్టం చేయడమే లక్ష్యంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కోఆర్డినేటర్ జంపల కుమార స్వామి.108 సిబ్బంది పడదాం కుమార్. సురేష్. పూరెల్ల అఖిల్ షాగంటి నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## పల్లె రిజర్వాయర్కు నీటి విడుదల



**ప్రజాపక్షం/ముత్తారం :**పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల రైతుల కోరిక మేరకు ఐటీ శాఖ దుద్దిల్ల శ్రీధర్ బాబు చొరవతోని మంగళవారం శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి శుక్రరం పల్లె రిజర్వాయర్ కు 2 టిఎంసి నీటిని వరి పంట సాగుకి నీటిని విడుదల చేయడం జరిగింది. వరి సాగుకి నీటిని విడుదల చొరవ తీసుకున్న ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు కి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ జెడ్పిటిసి చోప్పరి సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ తోపాటు కాంగ్రెస్ పార్టీ సర్పంచులకు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల రైతుల పక్షాన హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## ఇసుక అక్రమ రవాణాపై రెవెన్యూ దాడులు

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** మండలంలోని పాదధామరాజు పల్లి గోదావరి నుండి అక్రమంగా రవాణా చేస్తున్న నాలుగు ఇసుక ట్రాక్టర్లను రెవెన్యూ అధికారులు దాడులు చేసి పట్టుకున్నారు. అలాగే గ్రామ సమీపంలో అక్రమంగా అనుమతులు లేకుండా నిల్వచేసిన నాలుగు ఇసుక డంపులను సీజ్ చేసి సుమారు 28 ట్రిప్పుల ఇసుకను పట్టుకున్నట్లు తెలిపారు. దాడులు నిర్వహించిన వారిలో రెవెన్యూ ఇన్స్పెక్టర్లు జిపిఓలు తదితరులున్నారు.

## ఫార్మర్ ఐడి నమోదును రైతులు సద్వినియోగం చేసుకోవాలి

మండల వ్యవసాయ అధికారి ఆకు రాజ్ కుమార్

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** ఫార్మర్ ఐడి నమోదును రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి ఆకు రాజకుమార్ రైతులకు విజ్ఞప్తి చేశారు. జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం గోదురు గ్రామంలోని రైతు వేదికలో మంగళవారం ఫార్మర్ ఐడి కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారి పరిశీలించారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఫార్మర్ ఐడి రిజిస్ట్రేషన్లో ఏరకమైన చట్టబద్ధత యాజమాన్య హక్కును కల్పించబోదని, ఇది కేవలం రెవెన్యూ శాఖ వద్ద ఉన్న భూ యాజమాన్య వివరాల ఆధారంగా తీసుకుని రైతులకు ఫార్మర్ ఐడీని కేటాయించడం జరుగుతుందన్నారు. పీఎం కిసాన్ లబ్ధిదారులకు తదుపరి విడత లబ్ధి పొందుట తో పాటు యాంత్రికరణ తదితర ప్రభుత్వ పథకాలకు ప్రామాణికంగా చేస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, ఫార్మర్ ఐడీ రిజిస్ట్రేషన్ నమోదుని రైతులు తప్పనిసరిగా చేసుకోవాలని ఆయన అన్నారు. ఇదివరకే రైతులు ఫార్మర్ ఐడి నమోదు చేసుకుంటే వారికి అవసరం లేదని, రెండు మూడు గ్రామాలలో వ్యవసాయ భూములు కలిగిన రైతులు ఒకే చోట నమోదు చేసుకుంటే సరిపోతుందని మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ తెలిపారు. రైతు ఫార్మర్ ఐడి కోసం తమ క్లస్టర్ పరిధిలోని ఏఈఓ ని సంప్రదించాలని రైతులకు ఆయన సూచించారు. కార్యక్రమంలో ఏ ఈ ఓ సాగర్, రైతులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే లక్ష్యం

### దుబ్బాక మున్సిపాలిటీలో రూ.10 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభించిన మంత్రి వివేక్ వెంకటస్వామి






**ప్రజాపక్షం/దుబ్బాక:** దుబ్బాక మున్సిపాలిటి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం 10 కోట్ల నిధులు మంజూరు చేసిందని రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. మంగళవారం దుబ్బాక మున్సిపాలిటీలోని ధర్మాజీపేట, దుంపలపల్లి, లచ్చపేట వార్డులో పర్యటించి పలు అభివృద్ధిపనులకు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్రెడ్డి, మెదక్ ఎంపి రఘునందన్రావులతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గత ప్రభుత్వం చేసిన అప్పుల భారాన్ని అధిగమిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని స్పష్టం చేశారు. ఆనంతరం దుబ్బాకలో దుబ్బాక, మిరుదొడ్డి, తొగుట, దౌల్తాబాద్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, జిల్లా కలెక్టర్ హైమావతి, దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్రెడ్డి, మున్సిపాలిటీ కమిషనర్ రమేకుమార్, నాయకులు శ్రీరాం నరేందర్, మచ్చ శ్రీనివాస్, కాల్వ నరేశ్, బురాని శ్రీకాంత్, రఫీ, వినయ్కుమార్ తదితరులు ఉన్నారు.

**మంత్రికి నిరసన సెగ**

దుబ్బాక మున్సిపాలిటీ ధర్మాజీపేటలో మంత్రి వివేక వెంకటస్వామి పర్యటన సందర్భంగా ఉద్రిక్తత నెలకొంది. రైతు భరోసా అమలు, రుణమాఫీపై రైతులు ప్లెక్సీలతో మంత్రిని అడ్డుకొని నిరసన తెలిపారు. సమస్య పరిష్కారించాలంటూ ఆందోళన చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా, రుణమాఫీ నిధులు మంజూరు చేయాలని మంత్రిని నిలదీశారు. వెంటనే స్పందించిన మంత్రి రైతుల దగ్గరకు వచ్చి రైతులతో మాట్లాడి రుణమాఫీపై ప్రభుత్వ ఉద్దేశాన్ని వివరించారు. సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని హామి ఇవ్వడంతో రైతులు శాంతించి నిరసన విరమించారు.

## కరీంనగర్ కార్పొరేషన్కు రూ.50 కోట్లు విడుదల

### కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్

**ప్రజాపక్షం/కరీంనగర్:**కార్పొరేషన్ ప్రజలకు శుభవార్త అని, యూఐడిఎఫ్ (అర్బన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలెప్ మెంట్ ఫండ్) కింద కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కేంద్రం లోని మోదీ ప్రభుత్వం ఎన్హెచ్బి ద్వారా 50 కోట్లు మంజూరు చేసినట్లు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. కరీంనగర్ లోని త్రిధా హోటల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంగళవారం బిజెపిజిల్లా అధ్యక్షుడు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ అధ్యక్షుడు బాస సత్యనారాయణ, మాజీ మేయర్ సునీల్ రావు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, వాసాల రమేశ్, రాజేంద్రప్రసాద్ లతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడారు. కరీంనగర్ అభివృద్ధి చెందిందంటే దానికి కారణం మోదీ ఆధ్వర్యంలోని కేంద్రం ఇచ్చిన నిధులేనని, తాజాగా యూఐడీఎఫ్ కింద కరీంనగర్ డివిజన్లలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టేందుకు మరో రూ.50 కోట్లు మంజూరు కావడం సంతోషంగా ఉందని, ఇందులో రాష్ట్ర ప్రభుత్వ వాటా కూడా ఉంటుందన్నారు. ఈ నిధులతో డివిజన్ల వారీగా రూపు రేఖలు మారబోతున్నాయన్నారు. కరీంనగర్ కార్పొరేషన్ పై ఈసారి కాషాయ జెండా ఎగరేయడం తథ్యమని అన్ని పార్టీల నేతలంతా బిజెపిలోకి వచ్చేందుకు రడీగా ఉన్నారని, టిక్కెట్ల కేటాయింపులో కాషాయ కార్యకర్తలకే మొదటి ప్రాధాన్యత, అవినీతి ఆరోపణలు, రౌడీషీట్లు లేనోళ్లనే బిజెపిలో చేర్చుకుంటామని స్పష్టం చేశారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులందరికీ ఇందిరా మైండ్లు మంజూరు చేస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరామన్న రావు అన్నారు.మంగళవారం రోజున పెద్దపల్లి పట్టణంలోని రంగంపల్లి 10, 11 వార్డుల్లో అర్హులైన 36 మంది కుటుంబాల ఇందిరమ్మ ఇళ్ల నూతన నిర్మాణాలకు ముగ్గులు పోసి భూమి పూజ అనంతరం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైనవారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి పేద ప్రజల సొంతింటి కళ నెరవేర్చడమే కాంగ్రెస్ సర్కార్ ధ్యేయం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు 400 ఎస్ఎఫ్టి కి తగ్గకుండా 600 ఎస్ఎఫ్టి కి పెరగకుండా చూసుకోవాలని సూచించారు. గత పాలకులు పేదలకు డబల్ బెడ్ రూంలు ఇస్తామని ఎన్నికల సమయాల్లో హామీలు ఇచ్చి ఇండ్లు మంజూరు చేయకుండా పబ్బం గడిపారని విమర్శించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని పెద్దపల్లి నియోజకవర్గంలో చూసుకున్నట్లయితే అవి నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని పెద్దపల్లి పట్టణంలో శరవేగంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని పట్టణం కాంగ్రెస్ హయంలో సుందరంగా మారుతుందని గుర్తు చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఆశీర్వదించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, హౌసింగ్ కార్పొరేషన్ డిఈ పరమాచారి మున్సిపల్ అధికారులు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, రంగంపల్లి ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలకు ఆల్ఫోర్స్ విద్యార్థులు



**ప్రజాపక్షం/కరీంనగర్:**ఆల్ఫోర్స్ టైనీటాట్స్ చెందిన విద్యార్థులు సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి తెలిపారు. వావిలాలపల్లి లోని ఆల్ఫోర్స్ టైనీ టాట్స్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నరేందర్ రెడ్డి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ నేటి కాలంలో విద్యార్థులకు క్రీడలు తప్పనిసరి అని మరియు క్రీడల్లో పాల్గొనడం ద్వారా పోటితత్వాన్ని అలవర్చుకొని విజయం సాధించగలుగుతారని అభిప్రాయపడ్డారు.ఆల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు క్రీడలను వివిధ స్థాయిలలో నిర్వహించడం జరుగుతుందని, ఇటీవల కాలంలో కరీంనగర్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలలో పాఠశాలకు చెందిన ఎం.శ్రీ శాన్వి 60 మీటర్ల పరుగులో మొదటి స్థానం, సిహెచ్ శాన్విక 300 మీటర్ల పరుగులో మొదటి స్థానం, ఎం.అభినందిత హై జంప్ లో ప్రథమ స్థానం కైవసం చేసుకోవడమే కాకుండా త్వరలో ఈనెల 18వ తేదీ నుండి అదిలాబాద్ జిల్లాలోని ఇందిరా గాంధీ ప్రియదర్శి స్టేడియంలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికవ్వడం చాలా గొప్ప విషయమన్నారు. ఈ సందర్భంగా విజేతలకు పుష్పగుచాలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రస్థాయిలోనూ ఘనవిజయం సాధించి జాతీయ స్థాయికి అర్హత సాధించాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.


## ముగ్గుల ద్వారా' పోష్ చట్టం – 2013'పై అవగాహన



**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ :** సంక్రాంతి పండగను పురస్కరించుకుని జగిత్యాల జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్ సముదాయంలో మహిళా ఉద్యోగినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. కేవలం సంప్రదాయ ముగ్గులకే పరిమితం కాకుండా పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపుల (నివారణ, నిషేధం మరియు పరిష్కారం) చట్టం 2013 (పిఒఎస్హెచ్ ఆక్ట్) అనే సామాజిక ఇతివృత్తంతో (థీమ్) ఈ పోటీలు నిర్వహించడం జరిగిందని జగిత్యాల జిల్లా సంక్షేమ అధికారి బి. నరేష్ తెలిపారు. ఈ ముగ్గుల పోటీల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దంపతులు పాల్గొని, మహిళా ఉద్యోగినులు వేసిన ముగ్గులను ఆసక్తిగా తిలకించి ముందస్తుగా జగిత్యాల జిల్లా ప్రజలకు, ఉద్యోగులకు భోగి, సంక్రాంతి మరియు కనుమ శుభాకాంక్షలు తెలియజేశారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ మహిళలకు పని ప్రదేశాల్లో రక్షణ కల్పించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా లైంగిక వేధింపుల నిరోధక చట్టం యొక్క గోడ పత్రికను (పోస్టర్) జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం జిల్లా సంక్షేమ అధికారి బి.నరేష్ పి.పి.టి ప్రెజెంటేషన్ ద్వారాపోష్( పిఒఎస్హెచ్) చట్టం2013 యొక్క ప్రాముఖ్యతను, చట్టంపై అవగాహన, ఫిర్యాదుల పరిష్కార విధానాలను వివరించారు. ప్రతి సంస్థలో అంతర్గత కమిటీల (ఐసిసి) ఏర్పాటు ఎంత ఆవశ్యకమో అధికారులకు, ఉద్యోగులకు వివరించడం జరిగిందని సంక్షేమ అధికారి తెలిపారు. సృజనాత్మకతతో పాటు, చట్టం యొక్క అర్థాన్ని ముగ్గుల ద్వారా చాటిచెప్పిన విజేతలకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు థీమ్ ఆధారంగా ఉత్తమ ముగ్గులు వేసిన వారికి అందించారు. ప్రోత్సాహక బహుమతులు పోటీలో పాల్గొన్న మహిళా ఉద్యోగినులందరికీ జిల్లా కలెక్టర్ బహుమతులు పంపిణీ చేసి ప్రోత్సహించారని ఈ కార్యక్రమంలో మహిళా ఉద్యోగులు మరియు మహిళలు పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొన్నారని జగిత్యాల జిల్లా సంక్షేమ అధికారి బి. నరేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాజ గౌడ్, జిల్లా అధికారులు, మహిళా ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను ఎగురవేయాలి

మంత్రి కోమటిరెడ్డిని సన్మానించిన మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి సిద్దిపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరుకుల శివప్ప ఘనస్వాగతం పలికారు. సిద్దిపేట రంగధాంపల్లి అమరవీరుల స్థూపం వద్ద మంత్రి కోమటిరెడ్డికి కాంగ్రెస్ నాయకులు స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. సిద్దిపేట నియోజకవర్గంలోకాంగ్రెస్ పరిస్థితిపై ఆరా తీశారు. వచ్చే మున్సిపల్ ఎన్నికలో కాంగ్రెస్ జెండాను ఎగురవేయాలని కాంగ్రెస్ సూచించారు. సిద్దిపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు ప్రణాళిక బద్దంగా కృషిచేయాలన్నారు. నంగునూర్ మండలం ఘణపురం మండలం అప్పులబాధతో ఆత్మహత్య చేసకున్నరైతు ఏల రాజిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. రాజిరెడ్డి ట్రస్టు పక్షాన ఆదుకుంటామన్నారు. రైతు కుటుంబానికి రైతుబీమా అందించటంతో పాటు తనవంతు ఆర్థిక సహకారం అందిస్తామన్నారు. ఈసందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ రాజిరెడ్డి అప్పుల బాధతో ఆత్మహత్యకు పాల్పడటం తననుకలిచివేసిందన్నారు. అలాగే గుండెపోటుతో మృతిచెందిన రాములు కుటుంబాన్ని మంత్రి కోమటిరెడ్డి పరామర్శించారు. డిసిసి అధ్యక్షులు అంక్షారెడ్డి, దరిపల్లి చంద్రం తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లు పరిశీలించిన కలెక్టర్

**ప్రజాపక్షం/వీర్నపల్లి:**మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మంగళవారం పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో సమావేశం నిర్వహించాలని, పనుల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు లెంకల దివ్య, మహమ్మద్ నూర్జహ, మహమ్మద్ రేష్మా, ఎర్రగడ్డ తండాలో మాలోత్ విజయ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి, నిర్మాణాలు ఎప్పుడు చేపట్టారు? ప్రభుత్వ ఆర్థిక సహాయం అందుతుందా? అనే విషయాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేసేలా, ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని వినియోగించుకునేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. స్లాబ్ దశలో ఉన్న ఇండ్లు అన్ని ఈ నెల ఆఖరులోగా పూర్తి చేసి గృహ ప్రవేశానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. లబ్ధిదారులకు ఇంటి నిర్మాణంలో అవసరమైన సామాగ్రి అందించాలని హౌసింగ్, మండల పరిషత్ అధికారులకు సూచించారు. మొత్తం 226 ఇండ్లు మంజూరు చేయగా 170 ఇండ్లకు ముగ్గు పోశారని, 132 ఇండ్లు బేసమెంట్ లెవల్లో, 70 ఇండ్లు గోడల లెవల్లో, 49 ఇండ్లు స్లాబ్ లెవల్లో ఉన్నాయని హౌసింగ్ అధికారులు ఇంచార్జి కలెక్టర్కు తెలిపారు. ఒక ప్రణాళిక ప్రకారం ఇండ్ల నిర్మాణాలను పూర్తిచేయాలని, ఎప్పటికప్పుడు పూర్తి అయిన ఇండ్ల నిర్మాణ పనులను ఆన్లైన్ చేయించాలని, హౌసింగ్, మండల పరిషత్ అధికారులు నిత్యం తనిఖీ చేయాలని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు.

**సెగ్రిగేషన్ చేయాలి...**


గ్రామంలో సేకరిస్తున్న చెత్తను డంపింగ్ యార్డుకు తరిలించి సెగ్రిగేషన్ చేయాలని ఎర్రగడ్డతండా సర్పంచ్ నీలాభాయ్కి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. చెత్తను తగలబెట్టకుండా తడి, పొడి చెత్త వేరు చేసి, పొడి చెత్తను విక్రయించాలని తెలిపారు. పరిశీలనలో హౌసింగ్ పీడీ శంకర్, డీఈ ముజఫర్, తహసీల్దార్ ముక్తార్ పాషా, ఎంపీడీఓ శ్రీలేఖ, హౌసింగ్ ఏఈలు, అధికారులు పాల్గొన్నారు.

## రైలులో ప్రయాణికురాలికి పురిటినొప్పులు

**ప్రజాపక్షం/రామగుండం :** ధన్పూర్ ఎక్స్ప్రెస్ రైలులో ప్రయాణిస్తున్న నిండు గర్భిణీకి మంగళవారం ఒక్కసారిగా ప్రసవ నొప్పులు ప్రారంభమయ్యాయి. దీంతో రామగుండం రైల్వేస్టేషన్లో రైలు ఆపి సదరు గర్భిణిని కిందికి దింపారు. ఆ సమయంలో అక్కడే ఉన్న గోదావరిఖని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి స్టాఫ్ నర్సు డి.రజిత గర్భిణికి అత్యవసర వైద్య చికిత్స అందించారు. రైల్వేస్టేషన్ గదిలోనే మహిళా ప్రయాణికురాలికి ప్రసవం అయ్యేలా చేశారు. తల్లి, బిడ్డల ప్రాణాలను ఆమె కాపాడారు. సమయస్ఫూర్తితో సకాలంలో అత్యవసర వైద్య చికిత్స అందించి రెండు ప్రాణాలను రక్షించిన రజితను రైల్వే అధికారులు, ప్రయాణికులు, స్థానిక ప్రజలు అభినందించారు.

## బిఆర్ఎస్, బిజెపిని చిత్తుచిత్తుగా ఓడిస్తాం

### కరీంనగర్ నగర పాలక సంస్థపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం* కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు



**ప్రజాపక్షం/కరీంనగర్:**కరీంనగర్ కాంగ్రెస్ నాయకులమంతా సమిష్టిగా కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడమే లక్ష్యంగా పని చేస్తామని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ నూతన ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు స్పష్టం చేశారు. కార్పొరేషన్ ఎన్నికల్లో బీఆర్ఎస్ బిజెపిని చిత్తుచిత్తుగా ఓడించి నగరపాలక సంస్థ పై కాంగ్రెస్ జెండా ఎగరవేసి తీరుతామని శపథం చేశారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి స్పష్టం చేశానని తెలిపారు. అసెంబ్లీ ఇన్చార్జిగా నియమితులై మొదటిసారిగా మంగళవారం కరీంనగర్ వచ్చిన వెలిచాల రాజేందర్ రావు డిసిసి కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ విలేకరుల సమావేశంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అర్బన్ డిసిసి అధ్యక్షుడు వైద్యులు అంజన్ కుమార్, ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్, మాజీ ఎమ్మెల్యేలు ఆరేపల్లి మోహన్, కోడూరు సత్యనారాయణ గౌడ్, అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతా సమిష్టిగా రాబోయే మున్సిపల్ ఎన్నికలు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి పాటుపడతామని పేర్కొన్నారు. మా మధ్య ఎలాంటి భేషజాలు లేవని స్పష్టం చేశారు. కరీంనగర్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం లక్ష్యంగా తాను కృషి చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడు అధిష్టానం పెద్దలు అందించిన ఈ అవకాశాన్ని చక్కగా వినియోగించుకుంటానని పేర్కొన్నారు. తను నగర అభివృద్ధి కోసం ప్రత్యేక మేనిఫస్టో రూపొందించానని పేర్కొన్నారు. మేనిఫస్టోను ఒక భగవద్గీత లాగా భావిస్తూ కరీంనగర్ నగరాన్ని అత్యంత అద్భుతంగా తీర్చిదిద్దుతామని రాజేందర్ రావు స్పష్టం చేశారు. కరీంనగర్ ను అన్ని రంగాల్లో తీర్చిదిద్ది రాష్ట్రంలోనే పర్యటక ప్రాంతంగా తయారు చేస్తామని తెలిపారు. కరీంనగర్ రూపురేఖలను సమూలంగా మార్చేందుకు ప్రత్యేక ప్రణాళికతో మేనిఫస్టోతో ముందుకు సాగుతున్నానని తెలిపారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు పేదలకు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి పటిష్టతకు అందరం కలిసిమెలిసి పని చేస్తామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్సీ బీసీ మైనార్టీ సెల్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు మాజీ కౌన్సిలర్లు మాజీ కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**అలుగునూర్ చౌరస్తా నుంచి గీత భవన్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ**

మహిళల మంగళ హారతులు బోనాలు డప్పు చప్పుళ్ళు ఒగ్గుడోలు కళాకారుల నృత్య ప్రదర్శనలు టపాసుల మోత.. మార్మోగిన కార్యకర్తల నినాదాల మధ్య కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిగా నియమితులైన వెలిచాల రాజేందర్ రావుకు కరీంనగర్ చరిత్రలోనే కనివిని ఎరుగని రీతిలో అపూర్వ స్వాగతం లభించింది.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ నియోజకవర్గంలోని నిర్మల్ పట్టణం, నిర్మల్ రూరల్,సారంగాపూర్,సోన్,మామడ,లక్ష్మణచందా,దిలావర్‌పూర్, నర్సాపూర్ మండలాలకు చెందిన 103మంది లబ్ధిదారులకు రూ.32 లక్షల సిఎంఆర్ఎఫ్ చెక్కులను బిజెఎల్పీ నేత ఎమ్మెల్యే ఎలేటి మహేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు. బిజెపి సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, జిల్లా, పట్టణ బిజెపి నాయకులు,పట్టణ అధ్యక్షులు,మండల అధ్యక్షుడు,మండల బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.దిలావర్‌పూర్ మండలం లోలం గ్రామ 3వ వార్డు మెంబర్ ఆఫ్రీన్ సుల్తాన్ నేడు కాంగ్రెస్ పర్టీకి రాజీనామా చేసి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు.మహేశ్వర్ రెడ్డి వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. మల్లేష్,సర్పంచ్ శ్రీలత తోపాటు పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంతాల అభివృద్ధికి విద్యే కీలకం



**ప్రజాపక్షం / కేరమేరి :** గిరిజన ప్రాంతాల అభివృద్ధికి విద్యే కీలకమని, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కేరమేరి ఎస్ఐ మధుకర్ అన్నారు. మంగళవారం కేరమేరి మండలం పాటగూడ గ్రామంలో పోలీసులు మీకోసం కార్యక్రమం నిర్వహించారు. మందమర్రికి చెందిన ఒక దాత సహకారంతో గ్రామంలోని వృద్ధులకు 40 దుప్పట్లను ఎస్ఐ పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణతో పాటు సామాజిక సేవకు పోలీసులు నిరంతరం ప్రాధాన్యం ఇస్తారని పేర్కొన్నారు. గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి గురించి సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని కోరారు. నిషేధిత పంటలు సాగు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గిరిజన యువత విద్యపై దృష్టి సారించి అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు.బాబేఝరి ఉపసర్పంచ్ రాథోడ్ గోపాల్, పోలీస్ సిబ్బంది, గ్రామ పెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ప్రాణకవచం..నిర్లక్ష్యం తగదు



**ప్రజాపక్షం / మందమర్రి :** వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించి తమ ప్రాణాలను కాపాడుకోవాలని మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి సూచించారు. మంగళవారం మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీ భవాని కాలనీలో అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన సదస్సు నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా జనవరి 13 నుండి 24 వరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం వంటి పొరపాట్లు కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపుతాయని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి సురక్షితంగా ప్రయాణించాలని కోరారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన దంత వైద్యులు డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో హెల్మెట్ లేకపోవడం వల్ల దవడలు విరిగిపోయి ముఖం వికృతమవుతుందని, బాధితులు ఆహారం కూడా తీసుకోలేక నరకయాతన పడతారని, శస్త్రచికిత్సలు చేసినా సాధారణ స్థితి రావడం కష్టమని పేర్కొన్నారు. ఎస్ఐ రాజశేఖర్, ఏఎస్ఐ మిలింద్ కుమార్, పోలీస్ సిబ్బంది, కాలనీ పెద్దలు దుర్గం ప్రభాకర్, కాసర్ల శ్రీనివాస్, ఆటో యూనియన్ అధ్యక్షుడు మొయ్య రాంబాబు, ఆటో డ్రైవర్లు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## ఎడపల్లిలో తప్పిన పెను ప్రమాదం..

### గాలిపటం మాంజాతో తెగిపడ్డ విద్యుత్ తీగలు

**ప్రజాపక్షం/ఎడపల్లి:** ఎడపల్లి మండల కేంద్రంలోని ఐదవ వార్డులో మంగళవారం భారీ ప్రమాదం తప్పింది. సంక్రాంతి పండుగ వేళ పిల్లలు పతంగులు ఎగురవేస్తూ విద్యుత్ తీగలకు చిక్కుకున్న మాంజాను బలంగా లాగడంతో ఒక్కసారిగా కరెంట్ తీగలు తెగి కిందపడ్డాయి.విద్యుత్ తీగలు వారి పక్కనే పడటంతో పెను ప్రమాదం తప్పింది. గమనించిన స్థానికులు వెంటనే అప్రమత్తమై విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించడంతో పెను ముప్పు తప్పినట్లయింది. తీగలు పడిన సమయంలో విద్యుత్ సరఫరా ఉండటంతో పెను ప్రమాదం సంభవించేదని, ఆ సమయంలో ఎవరికీ ఏమి కాలేదని స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదకర ప్రాంతాల్లో తక్షణమే మరమ్మతులు చేపట్టాలని, ఈ ఘటనపై వార్డు ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ప్రాణాపాయం కలిగించే చైనీస్ మాంజా వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. పిల్లలు విద్యుత్ తీగల వద్ద గాలిపటాలు ఎగురవేయకుండా తల్లిదండ్రులు పర్యవేక్షించాలని అధికారులు సూచిస్తున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకముందే సంబంధిత శాఖలు, గ్రామ పాలక వర్గం కఠిన చర్యలు తీసుకోవాలని ఎడపల్లి ఐదవ వార్డు ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/నర్సాపూర్:** చేపల వేటకు వెళ్లి నీట మునిగి వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం నర్సాపూర్ మండల పరిధిలోని తుజల్‌పూర్. గ్రామంలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన పోలీసుల, మృతుడి భార్య కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన బర్ల శ్రీశైలం 48 సంవత్సరాలు అనే వ్యక్తి వృత్తి వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. అయితే శ్రీశైలం అప్పుడప్పుడు గ్రామ సమీపంలోని దామెర చెరువులో చేపలు పట్టడానికి వెలుతాడని తెలిపారు. అదే మాదిరిగా మంగళవారం ఉదయం 4 గంటల ప్రాంతంలో దామరచెరువుకు చేపలు పట్టేందుకు వెళ్లాడు. ప్రమాదవశత్తు వల అతడి శరీరానికి చుట్టుకోవడంతో నీట మునిగి మృతి చెందాడు. మృతుడి భార్య సుజాత 9 గంటల ప్రాంతంలో వారి వ్యవసాయం పొలానికి వెళుతుండగా దామెర చెరువు వద్ద ఆమె భర్త బట్టలు ,చెప్పులు, సెల్ ఫోన్ గట్టుపై కనిపించడంతో అనుమానంతో మృతుడి భార్య సుజాత చెరువులోకి చూడగా ట్యూబ్ మృతుడి చాతిపై ఉండి వల మొత్తం శరీరానికి చుట్టుకొని నీటిపై తెలి ఉన్నాడు. ఈ విషయమై మృతుడి భార్య పలువురికి తెలపడంతో వారు వచ్చి నీటిలో నుంచి శ్రీశైలం మృతదేహాన్ని బయటకు తీశారు. అప్పటికే శ్రీశైలం మృతి చెంది ఉన్నాడు. మృతి దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి భార్య సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రంజిత్ కుమార్ రెడ్డి తెలిపారు.

## సిఎం సదర్మాట్ బ్యారేజీ ప్రారంభోత్సవానికి

# పకడ్బందీ ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**ప్రజాపక్షం/నిర్మల్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఈ నెల 16వ తేదీన(శుక్రవారం) మామడ మండల పొన్కల్ గ్రామంలో నిర్మించిన సదర్మాట్ బ్యారేజీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరవుతున్నందున,ఈ కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు.సదర్మాట్ బ్యా రేజి ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఏర్పాట్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. బ్యారేజి ప్రాంగణం పరిశీలించి,ఏర్పాట్లపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.హెలిప్యాడ్ ను పరిశీలించారు.హెలిప్యాడ్ నుండి బ్యారేజి వరకు సరైన రోడ్డు సౌకర్యం ఉండాలన్నారు. అధికారులు, ఐపి లకు అనువైన పార్కింగ్ ను ఏర్పాటు చే యాలని చెప్పారు.త్రాగునీరు,మరుగుదొడ్లు, టెంట్, షామియా నా,సరిపడినన్ని కుర్చీలు,తదితర వసతులు కల్పించాలని సూ చించారు.వైద్య బృందం సిద్ధంగా ఉంచాలన్నా రు. విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేస్తూ,వారికి కేటాయించిన బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించి,ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలని పేర్కొన్నారు. సదర్మాట్ బ్యారేజి పరిసర ప్రాంతాల్లో పటిష్ట పో లీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోలీసు సిబ్బందికి, భద్రత ఏర్పాట్లపై కీలక సూచనలు చేశారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ)కిషోర్ కుమార్,ఆర్డీఓ రత్నకళ్యాణి,నీటిపారుదల శా ఖ అధికారి అనిల్,డిపిఓ శ్రీనివా స్,జిల్లా ఎక్సైజ్ అధికారి ఎం.ఎ. రజా క్, అగ్నిమాపక శాఖ అధికారి ప్రభాకర్,తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో సుశీల్ రెడ్డి, వివిధ విభాగాల ఇంజనీరింగ్ అధికారులు,పాల్గొన్నారు.

## పేదింటి ఆడపడుచులకు

# కల్యాణలక్ష్మి వరం

### ఎమ్మెల్యే వినోద్ వెంకటస్వామి



**ప్రజాపక్షం / బెల్లంపల్లి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి లక్ష్యంగా ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి అన్నారు. మంగళవారం బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అధికారులతో కలిసి లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ ఆడపిల్ల పెళ్లి భారం తల్లిదండ్రులపై పడకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాన్ని అత్యంత బాధ్యతగా అమలు చేస్తోందని, నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 1,09,12,644 రూపాయల విలువైన చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఇందులో వేమనపల్లి మండలంలో 26 మందికి 26,03,016 రూపాయలు, బెల్లంపల్లి మండలంలో 17 మందికి 17,01,972 రూపాయలు, బెల్లంపల్లి పట్టణంలో 12,01,392 రూపాయలు, కాసిపేట మండలంలో 56 మందికి 54,06,264 రూపాయల చొప్పున లబ్ధిదారులకు అందజేశారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, భవిష్యత్తులో కూడా నియోజకవర్గ అభివృద్ధి, పేదల సంక్షేమం కోసం వంతు కృషి కొనసాగిస్తానని హామీ ఇచ్చా రు.ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణ వాహనదారుడి బాధ్యత

### జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు

**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను సక్రమంగా పాటిస్తూ రోజురోజుకీ పెరిగిపోతున్న రోడ్డు ప్రమాదాలను బాధ్యతతో నివారించాలని జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం నస్పూర్ మండలం శ్రీరాంపూర్ ప్రాంతం పోచమ్మ గుడి వద్ద నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు ప్రస్తుతం పెద్ద సమస్యగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వలనే ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ఇతరులు సైతం ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. ప్రభుత్వం, పోలీసులు ఎన్ని అవగాహన సదస్సులు ఏర్పాటు చేసినా వాహనదారులలో చైతన్యం వస్తేనే మార్పు సాధ్యమవుతుందని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు నడిపేవారు సీటు బెల్టు ధరించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరాలని పిలుపునిచ్చారు.

## మితిమీరిన వేగం ప్రమాదాలకు కారణం

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాపక్షం / తాండూర్/ బెల్లంపల్లి :** రహదారులపై మితిమీరిన వేగంతో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉందని, వాహనదారులు నిర్దేశిత వేగ పరిమితిని పాటించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం తాండూర్ మండల కేంద్రంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సుకు డిసిపి ఎ.భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ తో కలిసి కలెక్టర్ హాజరయ్యారు. వాహనదారులు రహదారి భద్రత నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు నడిపేవారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని పేర్కొన్నారు. మద్యం సేవించి, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపకూడదని, 18 ఏళ్లు నిండిన వారు లైసెన్స్ పొందాలని, వాహన ధృవపత్రాలు కలిగి ఉండాలని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడితే లైసెన్స్ సస్పెండ్ చేస్తామని, పునరావృతమైతే రద్దు చేస్తామని స్పష్టం చేశారు. ఈ నెల 24 వరకు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మహిళ కూతురు స్వాతికి బెల్లంపల్లి శాసనసభ్యులు 10 వేల రూపాయలు, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. పోలీసు అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సిపిఐ శతాబ్ది ఉత్సవాల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ




**ప్రజాపక్షం/రేగొండ :** భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల ముగింపు మహాసభలు 18వ తేదీన ఖమ్మం జిల్లాలో ఐదు లక్షల మందితో నిర్వహించడం జరుగుతా ఉంది ఈ కార్యక్రమానికి విజయవంతం చేయాల్సిందిగా రేగొండ మండల కేంద్రంలో శతాబ్ది ఉత్సవాల ముగింపు వాల్ పోస్టర్ ఆవిష్కరించడం ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు మామిడాల సమ్మిరెడ్డి మాట్లాడుతూ బూర్జువా విధానాలకు వ్యతిరేకంగా కార్మిక కర్షకుల ఉద్యోగుల హక్కుల పరిరక్షణ కోసం పోరాటాలు నిర్వహించిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని ఆ పార్టీ ఆవిర్భవించి జనవరి 18వ తారీకు 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్నటువంటి సభకి మన ప్రాంతం నుండి ఎక్కువ మంది ఎర్రసైన్యం బయలుదేరాలని సభను దిగ్విజయం చేయాలని కోరారు. అట్లాగే సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఫైళ్ళ నేడు అధికారంలో ఉన్న పార్టీలు కా ర్పొరేట్ శక్తుల బలోపేతానికి మాత్రమే ప్ర యత్నిస్తున్నాయని దేశ సంపద అంతా కూడా కార్పొరేట్ శక్తులకి ధారాదత్తం చేస్తుందని చేస్తుందని పేర్కొన్నారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గుంటి చంద్రమౌళి మాట్లాడుతూ, బూటకపు ఎన్కౌంటర్ల పేరుతో మా వోయిస్టు నాయకుల్ని హతమారుస్తున్నారని దుయ్యబట్టారు. అటవీ సంపదని కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టడం కోసమే ఇలాంటి బూటకపు ఎన్కౌంటర్లు చేస్తున్నారని అమాయక గిరిజనులని ఆపరేషన్ కగారు పేరుతో హత్య చేస్తున్నారని, ఈ విధానాన్ని ప్రజలంతా ముక్తకంఠంతో ఖండించాలని పేర్కొన్నారు. భూపాలపల్లి సిపిఐ జిల్లా కౌన్సిల్ స భ్యులు అన్నారపు రాజేందర్ రేగొండ మం డల కార్యదర్శి పెంట రవి మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై నిరంత రం పోరాటాలు నిర్వహిస్తున్నటువంటి సిపిఐ పార్టీ శతాబ్ది ఉత్సవాల ముగింపు మహాసభ ఖమ్మంలో నిర్వహిస్తున్నారు. పెద్ద ఎత్తున కార్మికులు కర్షకులు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు. మడికొండ రాజమౌళి అన్న, కొమురయ్య, మడికొండ భాస్కర్, మహేందర్ పాల్గొన్నారు.

## రామాయంపేట మున్సిపాలిటీలో అవినీతి అక్రమాలు?

### చర్యలు తీసుకోవాలని మాజీ మున్సిపల్ చైర్మన్ డిమాండ్

**ప్రజాపక్షం/రామాయంపేట:** రామాయంపేట మున్సిపాలిటీలో కోట్లలో అక్రమాలు జరిగాయని విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని మాజీ మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్ ఆరోపించారు. మంగళవారం పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా కమీషనర్ సుమారు 2.5 కోట్లు అవినీతికి పాల్పడినట్లు ఆరోపించారు. వాహనాల కొనుగోలు, చెత్తబుట్టల కొనుగోలు, బ్లీచింగ్ పౌడర్ కొనుగోలులో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందన్నారు. కమీషనర్‌కు నెలకు 35వేల అలవెన్స్ సరిపోతలేదని అతని మిత్రుల వాహనాలకు కూడా రామాయంపేటలో డిజిల్ బిల్లులు చెల్లిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నాడని ధ్వజమెత్తారు. ఇంత జరుగుతున్నా ఉన్నతాధికారులు ఎవరు స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌లకు కూడా దీనితో ఏమైనా సంబంధం ఉందా అని ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే తక్షణమే స్పందించి విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే పదిరోజుల్లో తామే ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిస్తామని హెచ్చరించారు.మాజీ సొసైటీ చైర్మెన్ బాదె చంద్రం, పార్టీ నాయకులు హైమద్, హస్నొద్దీన్, చింతల రాములు, మద్దెల రమేష్, ఉమామహేశ్వర్, పొల్కం నాగార్జునతో పాటు పాల్గొన్నారు.

## పశువుల అక్రమ రవాణా పట్టివేత



**ప్రజాపక్షం / చింతలమానేపల్లి :** మహారాష్ట్ర నుండి తెలంగాణలోకి అక్రమంగా పశువులను తరలిస్తున్న ముఠా ప్రయత్నాన్ని అటవీ శాఖ అధికారులు అడ్డుకున్నారు. చింతలమానేపల్లి మండల కేంద్రంలో అటవీ అధికారులు ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో ఈ అక్రమ రవాణా వెలుగు చూసింది. తెలంగాణ సరిహద్దులో గల ప్రాణహిత నది గుండా పశువులను అక్రమంగా దాటించి మండల పరిధిలోని కొర్సినీ అటవీ ప్రాంతం నుండి ఇతర ప్రాంతాలకు తరలించేందుకు నిందితులు సిద్ధమయ్యారు. అటవీ ప్రాంతంలో పశువులు ఉన్నట్లు గుర్తించిన అధికారులు వెంటనే రంగంలోకి దిగి వాటిని స్వాధీనం చేసుకున్నారు. రవీంద్రనగర్ గ్రామంలోని ఫారెస్ట్ రేంజ్ కార్యాలయానికి తరలించారు. సరిహద్దు ప్రాంతాల నుండి నిరంతరం జరుగుతున్న అక్రమ రవాణాపై అటవీ శాఖ నిఘా పెంచింది. ఈ తనిఖీల్లో అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుల అవసరాలకు సరిపడా అందుబాటులో ఎరువులు



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** జిల్లాలో ప్రస్తుత యాసంగి సీజన్ పంటల సాగు కోసం రైతుల అవసరాలకు సరిపడా యూరియా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని ఎరువుల విషయంలో ఎవరు కూడా ఆందోళనకు గురి కావల్సిన అవసరం లేదని కలెక్టర్ ఇలా త్రిపాఠి భరోసా కల్పించారు. ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలోని సహకార సంఘంఎరువుల గోడౌన్‌ను కలెక్టర్ మంగళవారం తనిఖీ చేశారు. యా సంగి సీజన్‌కు సంబంధించి జిల్లాలో పూర్తిస్థాయిలో యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, కోరిన మేరకు ఎరువుల స్టాక్‌ను జిల్లాకు పంపుతున్నారని,ప్రస్తుత యాసంగిలోనే కా కుం డా వచ్చే ఖరీఫ్ సీజన్‌కు సైతం ఎరువుల కొ రత ఉండబోదని కలెక్టర్ రైతులకు సూచించారు.ఎరువులందేలా ప్ర ణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నామని, సహకార సంఘాలు లేని చోట రైతువేదికల ద్వారా యూ రియా పంపిణీ చేసేలా, పంటసాగు చేస్తున్న ప్రతి రైతుకు ఎరువులు అందేలా చూస్తామని స్పష్టంచేశారు.ఎరువులను కొనుగోలు చేసి అట్టిపెట్టుకోకుండా తమ అవసరాలకనుగుణంగా దశల వారిగా ఎరువులు తీసుకోవాల ని హితవు పలికారు. మోతాదుకు మించి ఎరువు లు వాడవద్దని హితవు పలికారు. నానో యూరియా వాడకంపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు.కలెక్టర్ వెంట ఆర్మూర్ సబ్‌కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియా, ట్రేనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్, జిల్లా వ్యవసాయాధికారి వీరాస్వామి, జిల్లా సహకార శాఖాధికారి శ్రీనివాస్‌రావు, మం డల వ్యవసాయాధికారి హరికృష్ణ, అధికారులున్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటిద్దాం

### జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో సిపి సాయిచైతన్య పిలుపు

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** నిబంధనలు పాటించిన ప్రాణాలను కాపాడుకుందామని సిపి సాయిచైతన్య పిలుపునిచ్చారు. శ్రీవిష్ణు యాజమాన్యం డాక్టర్ రమణేశ్వర్ ఆధ్వర్యంలో వంద హెల్మెట్లు పంపిణీ చేయటం అభినందనీయమన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో జరిగిన జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో ఆయన రోడ్డు ప్రమాదాల నియంత్రణపై మాట్లాడారు. 202021 లో కోవిడ్‌తో మరణించిన వారి కంటే ఎక్కువ మంది రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. కోవిడ్‌లో మాస్కులు ధరించి సురక్షితంగా ఉన్నారని కానీ వాహనాలు నడిపే సమయంలో సీటు బెల్ట్, హెల్మెట్లు పెట్టుకోక నిర్లక్ష్యంగా వ్యవహరించి అనేక మంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నారన్నారు. రెండేళ్ల కరోనా సమయంలో 200 మంది కరోనాతో చనిపోతే 2025 లో 250 మంది రోడ్డు ప్రమాదంలో చనిపోయారన్నారు. కుటుంబ భద్రతకు భరోసాను కల్పిస్తూ సురక్షితమైన డ్రైవింగ్ చేయాలని సూచించారు. గత సంవత్సరం ఫిన్‌లాండ్ అనే దేశంలో ఒక రోడ్డు ప్రమాదం కూడా జరగలేదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రమాదాల నియంత్రణకు రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ అరైవ్ అలైవ్ అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించారని దీన్ని ఒక తపస్సు లాగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. డ్రైవింగ్‌లో మూడు సూత్రాలను తప్పకుండా పాటించాలని సీపీ విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా యువత అతివేగంతో వెళ్లకుండా నెమ్మదిగా వెళ్లాలని, మొబైల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు.

## బాధిత కుటుంబానికి అండ

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి



**ప్రజాపక్షం / పటాన్‌చెరు :** కార్మికుడి కుటుంబానికి పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అండగా నిలిచారు. రెండు నెలల క్రితం పరిశ్రమలో ప్రమాదవశాత్తు జరిగిన ప్రమాదంలో మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి మెరుగైన నష్టపరిహారం అందించారు. వివరాల్లోకి వెళ్తే బొల్లారం డివిజన్ పరిధిలోని రాణే డై కాస్టింగ్ పరిశ్రమలో రెండు నెలల క్రితం జరిగిన ప్రమాదంలో కృష్ణ సింగ్ అనే కార్మికుడు మృతి చెందాడు . యాజమాన్యం నిర్లక్ష్యం మూలంగానే కార్మికుడు మృతి చెందాడని మెరుగైన నష్టపరిహారం అందించాలని ఎమ్మెల్యే జిఎంఆర్ సూచించారు. పరిశ్రమ యాజమాన్యం రూ. 20 లక్షల రూపాయల నష్టపరిహారం అందించేందుకు అంగీకరించింది. సోమవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో మృతుడి కుటుంబ సభ్యులకు నష్టపరిహారానికి సంబంధించిన రూ.15 లక్షల రూపాయాల చెక్కులను ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా అందజేశారు. మరోఐదు లక్షల రూపాయలు అతి త్వరలో అందజేయనున్నట్లు యాజమాన్య ప్రతినిదులు తెలిపారు. కార్మికుల సంక్షేమ ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా పని చేస్తున్నామని ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు.ప్రమాదాలు జరగకుండా ఎప్పటి కప్పుడు సేఫ్టీ అడిటింగ్ నిర్వహించాలని అధికారులకు సూచించారు. మార్కెట్ కమిటీ చైర్మేన్ విజయ్ కుమార్ ఉత్తర భారతీయ సంక్షేమ సంఘం ప్రతినిధులు సంజయ్, సింగ్ సునీల్ సింగ్, ప్రిన్స్ టీంకు పాల్గొన్నారు.

భారత్‌లో త్వరలో మొదలయ్యే పొట్టి ప్రపంచకప్‌లో బంగ్లాదేశ్ ఆడడంపై ఉత్కంఠ కొనసాగుతూనే ఉంది. ఐసిసి నుంచి తమకు ఎలాంటి సమాచారం లేదని బిసిసిఐ స్పష్టం చేయడంతో వేదిక మార్పు తప్పదేమో? అనిపించింది. కానీ, ఇండియాలోనే ప్రపంచకప్ ఆడేలా బంగ్లాదేశ్ బోర్డును ఒప్పించేందుకు ఐసిసి పావులు కదుపుతోంది. ఈ మేరకు భారత్‌లో వరల్డ్ కప్ ఆడబోమనే నిర్ణయాన్ని సమీక్షించుకోవాలని ఐసిసి తమను కోరిందని మంగళవారం బిసిబి వెల్లడించింది. టి–20 ప్రపంచకప్ కోసం ఇండియాకు తమ జట్టును పంపబోమని బంగ్లాదేశ్ బోర్డు తేల్చి చెప్పిన నేపథ్యంలో ఐసిసి రంగంలోకి దిగింది. ఎలాగైనా బిసిబి తమ నిర్ణయాన్ని మార్చుకునేలా చేసేందుకు ప్రయత్నిస్తోంది. మంగళవారం బిసిబి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించింది ఐసిసి. 'ఈ సందర్భంగా ఇదివరకు చెప్పినట్టుగానే భద్రతా కారణాల రీత్యా భారత్‌కు తమ జట్టును పంపబోమని బంగ్లాదేశ్ బోర్డు చెప్పింది. భారత్‌లో కాకుండా ఇతర దేశాల్లో తమ జట్టు మ్యాచ్‌లు నిర్వహించాలని ఐసిసి కోరింది. అయితే.. ఐసిసి మాత్రం అందుకు సిద్ధంగా లేదనిపిస్తోంది. ఎందుకంటే ఇప్పటికే షెడ్యూల్ ప్రకటించినందున నిర్ణయాన్ని మార్చుకోవాలని కోరింది. అయితే.. మాబోర్డు సభ్యులం మాత్రం అందు కు అంగీకరించలేదు. అయితే.. పరిష్కారం లభించేంతవరకూ చర్చలు జరపాల ని ఐసిసి, బిసిబి అనుకుంటున్నాయి. బంగ్లా క్రికెటర్ల భద్రతకు బిసిబి కట్టుబడి ఉంది. ఈ విషయమై అధికారులు, సిబ్బంది ఐసిసితో సంప్రదింపులు జరుపుతున్నారు' అని బిసిబి తెలిపింది.

## భారత్‌లో ఆడకూడదనే నిర్ణయాన్ని మార్చుకోండి..

### బిసిబిని అభ్యర్థించిన ఐసిసి !





**మా పరిధిలో లేనిది...**'ప్రపంచకప్ మ్యాచ్ కోసం మా జట్టును ఇండియా పంపించమని ఐసిసికి బంగ్లా బోర్డు లేఖ రాయడంతో మొదలైన సందిగ్ధత కొనసాగుతోంది. ఐసిసి జోక్యం చేసుకుంటుందా? లేదంటే శ్రీలంకలో బంగ్లా జట్టు మ్యాచ్లు ఆడిపిస్తారా? అనేది తెలియడం లేదు. ఈ నేపథ్యంలో బిసిసిఐ సెక్రటరీ దేవజిత్ సైకియా కీలక వ్యాఖ్యలు చేశాడు. తమకు ఐసిసి నుంచి ఎలాంటి సమాచారం అందలేదన్నాడు. 'టి–20 ప్రపంచకప్‌లో బంగ్లాదేశ్ జట్టు మ్యాచ్‌ల వేదికల మార్పు గురించి ఐసిసి నుంచి మాకు ఇప్పటి వరకూ ఎలాంటి సమాచారం అందలేదు. ఈ అంశం మాపరిధిలో లేనిది. బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు, ఐసిసికి సంబంధించిన విషయమిది, ఒకవేళ ఐసిసి తప్పనిసరిగా వేదికలను మార్చాలని మాకు చెబితే ఆతిథ్య దేశంగా అందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని దేవజిత్ సైకియా వెల్లడించాడు.

## టాస్ గెలిచిన ముంబయి..

# గుజరాత్ హ్యాట్రిక్ కొట్టేనా!



మహిళల ప్రీమియర్ లీగ్‌లో ఆసక్తికర పోరుకు వేళయింది. భారీ స్కోర్లు బాదేస్తూ వరుసగా రెండు విజయాలు నమోదు చేసిన గుజరాత్ జెయింట్స్ .. డిఫెండింగ్ ఛాంపియన్ ముంబై ఇండియన్స్‌ను ఢీకొడుతోంది. గత మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ విజయంతో బోణీ కొట్టిన ముంబై హ్యాట్రిక్‌పై కన్నేసిన గుజరాత్‌కు చెక్ పెట్టాలనుకుంటోంది. టాస్ గెలిచిన హర్మన్‌ప్రీత్ బౌలింగ్ తీసుకుంది. గత రెండు మ్యాచ్‌లకు దూరమైన విధ్వంసక ఓపెనర్ హేలీ మాథ్యూస్ ఈ మ్యాచ్‌లో ఆడుతోంది. గుజరాత్‌కు ఓపెనర్ సోఫీ డెవినె, అనుష్క శర్మ, కెప్టెన్ అష్ గార్డ్నర్ భారీ స్కోర్లు అందిస్తున్నారు. బౌలింగ్‌లో రేణుకా సింగ్, జార్జియా వరేహం రాణిస్తున్నారు. ముంబై విషయాని కొస్తే నాట్సీవర్ బ్రంట్, కెప్టెన్ హర్మన్ప్రీత్ నికోలా కారీ బ్యాటింగ్ భారం మోస్తున్నారు. వీరితో పాటు బ్యాటుతో, బంతితో చెలరేగుతున్న ఈ ఆల్‌రౌండర్ గుజరాత్ సత్తా చాటితే ముంబై మురవడం ఖాయం.

**గుజరాత్ జెయింట్స్ తుది జట్టు :** బేత్ మూనీ(వికెట్ కీపర్), సోఫీ డెవినె, అష్ గార్డ్నర్(కెప్టెన్), జార్జియా వరేహం, భారతి ఫుల్మాలి, ఆయుషి సోని, కనికా ఆహుజా, కష్వీ గౌతమ్, తనూజ కన్వర్, రాజేశ్వరీ గైక్వాడ్, రేణుకా సింగ్. **ముంబై ఇండియన్స్ తుది జట్టు :** హేలీ మాథ్యూస్, జి.కమలిని(వికెట్ కీపర్), అమేలియా కేర్, హర్మన్ప్రీత్ కౌర్(కెప్టెన్), నొకోలా కారీ, సంజీవన సంజన, అమన్జోత్ కౌర్, సంస్కృతి గుప్తా, పూనమ్ ఖేమ్నర్, షబ్నం ఇస్మాయిల్, త్రివేణి వశిష్ట.

## వాషింగ్టన్ ఔట్



**వడోదర :** సొంతగడ్డపై న్యూజిలాండ్తో జరుగుతున్న వన్డే సిరీస్లో భారత జట్టుకు మరో ఎదురుదెబ్బ తగిలింది. సిరీస్ ప్రారంభానికి ముందే వికెట్ కీపర్ రిషభ్ పంత్ గాయంతో దూరమవగా మొదటి వన్డే అనంతరం ఆల్రౌండర్ వాషింగ్టన్ సుందర్ కూడా పక్కటెముకల గాయంతో సిరీస్ నుంచి తప్పుకున్నాడు.

## 'నన్ను ఆల్‌రౌండర్‌గా చూడాలనుకుంటున్నారు'

### యువ పేసర్ హర్షిత్ రాణా



**వడోదర :** భారత జట్టు మేనేజ్‌మెంట్ తనను ఆల్‌రౌండర్‌గా ఎదగాలని కోరుకుంటున్నదని యువ పేసర్ హర్షిత్ రాణా అన్నాడు. మ్యాచ్ ముగిశాక రాణా మాట్లాడుతూ.. 'జట్టు మేనేజ్‌మెంట్ నన్ను ఆల్‌రౌండర్‌గా చూడాలనుకుంటున్నది. ప్రస్తుతం నేను నెట్‌లో దానిమీదే పనిచేస్తున్నా. లోయర్ ఆర్డర్‌లో నేను 30–40 పరుగులు చేసినా అవి జట్టుకు ఎంతో ఉపయోగకరం' అని అన్నాడు.

## మహిళ

# రెండు జీవితాల మధ్య ఒక యోధురాలు

ఆమె పేరు షి మింగ్... పగలు ఆసుపత్రి వాసనలో మునిగిపోయిన వైద్య విద్యార్థిని. స్టెతస్కోప్‌తో రోగుల గుండె ధడలను వింటూ, తల్లిదండ్రుల కలలను తన చేతుల్లో మోస్తున్న కూతురు. డాక్టర్ అవ్వడం ఆమె కుటుంబానికి గర్వకారణం. ఆ కలను ఆమె నిరాకరించలేదు. కానీ చీకటిపడగానే ఆమె మరో ప్రపంచంలోకి అడుగుపెట్టేది. ఆసుపత్రి కోట్‌ను తీసేసి, చేతులకు గ్లోవ్స్ వేసుకుని, మసక వెలుతురులో మెరిసే కేజ్‌లోకి ప్రవేశించేది. అక్కడ ఆమె షి మింగ్ కాదు...అక్కడ ఆమె ఒక యోధురాలు. చెమట, రక్తం, నొప్పి వంటివి ఏవీ ఆమెను బాధించలేదు. భయపెట్టలేదు. అవన్నీ ఆమె కలకు సాక్ష్యాలు. తల్లిదండ్రులు ఆమె ఆరోగ్యాని కోసం తేలికపాటి మార్షల్ ఆర్ట్స్ చేస్తుందనుకున్నారు. కానీ నిజానికి ఆమె ప్రొఫెషనల్ యుఎఫ్‌సి ఫైటర్‌గా ప్రపంచం ముందుకు నిలవడానికి సిద్ధమవుతోంది. అది ఆట కాదు. అది జీవితం మీద వేసిన పందెం. మొత్తం మీద ఆమె రెండు జీవితాలు... ఒకటి తెల్ల కోట్‌లో, మరొకటి యుద్ధ కేజ్‌లో.... ఒకే రోజు ఢీకొన్నాయి. స్ట్రావెయిట్ టోర్నమెంట్‌లో ఆమె ఒక శక్తివంతమైన నాకౌట్‌తో విజయం సాధించింది. ప్రపంచం ఆమె పేరును వినింది. కెమెరాలు ఆమె వైపు తిరిగాయి. ఇక రహస్యాలు నిలువలేదు. ఆ రోజు నుంచి షి మింగ్ ఒక ప్రతీకగా మారింది. పగలు ప్రజల ప్రాణాలు కాపాడే డాక్టర్. రాత్రి తన కలల కోసం పోరాడే యోధురాలు. ప్రజలు ఆమెను నిజ జీవిత సూపర్‌హీరో అని పిలిచారు. కానీ ఆమె అసలు సూపర్ పవర్ ఇంకేదో... అదేమిటంటే.. ఆమె ధైర్యం. జీవితం ఒకే దారిని ఎంచుకో అని చెప్పినప్పుడు, ఆమె రెండు దారుల్లోనూ నడవగలనని నిరూపించింది. తల్లిదండ్రుల కలను గౌరవిస్తూ, తన హృదయపు స్వప్నాన్ని వదలకుండా ముందుకు సాగిన ఒక మహిళ కథ ఇది. కలలకు హద్దులు లేవని చెప్పే నిశ్శబ్దమైన గర్జన..షి మింగ్.



# జైలును ఎంచుకున్న అమ్మాయి

అది 1887 సంవత్సరం. బొంబాయి హైకోర్టు ఒక యువతిని నిలబెట్టింది. ఆమె పేరు రుఖ్మాబాయి. 'నీ భర్త ఇంటికి వెళ్తావా లేక జైలుకెళ్తావా?' అని జడ్జి అడిగినప్పుడు ఆమె ఒక్క క్షణం కూడా ఆలోచించలేదు. 'జైలు' అన్నది. ఆ సమాధానం కోర్టులోని వారందరినీ దిగ్భ్రాంతికి గురి చేసింది. అదే సమాధానం ఒక సామ్రాజ్యాన్ని కుదిపేసింది. రుఖ్మాబాయికి పదకొండేళ్ల వయసులో పెళ్లి చేశారు. ఆమెకు పెళ్లి అంటే ఏమిటో కూడా తెలియని వయసు. ఎదుగుతూ చదువుకుంది, ఆలోచించడం నేర్చుకుంది, స్వేచ్ఛ అర్థం చేసుకుంది. ఇరవయ్యేళ్ల వయసులో భర్త వచ్చి, 'నువ్వు నా ఆస్తి. నా ఇంటికి రావాలి' అన్నాడు.

'నేను పిల్లగా ఉన్నప్పుడు చేసిన ఒప్పందాన్ని నేను అంగీకరించను'. అని తెగేసి చెప్పింది రుఖ్మాబాయి. దీనితో యుద్ధం మొదలైంది. ఆ రోజుల్లో ఒక యువతి ఆ విధంగా భర్తకు ఎదురు చెప్పడాన్ని సమాజం సహించలేకపోయేది. పురుషాధిక్యం ఇలాంటి జవాబును అవమానంగా భావించేది. కేసు కోర్టు మెట్లు ఎక్కింది. నాడస అది కోర్టు కేసుల్లోనే ఒక విప్లవం. న్యాయవాదులు, న్యాయమూర్తులు, పండితులు, మతాధికారులు... ఒకరని ఏమిటి.. అందరూ ఆమెపై విరుచుకుపడ్డారు. తిట్టారు. 'స్త్రీ ఇలా మాట్లాడకూడదు', 'మెట్టినింటికి వెళ్లడం మన సంప్రదాయం', 'భర్తకే నీపై పూర్తి అధికారాలు ఉంటాయి. ఇది ధర్మం' అంటూ రకరకాలుగా నీతి బోధలు చేశారు. కోపగించుకున్నారు. బతిమిలాడారు. ప్రాధేయపడ్డారు. రాబోయే దారుణ పరిస్థితులు ఎలా ఉంటాయోనని హెచ్చరికలు కూడా చేశారు. కానీ రుఖ్మాబాయి మాత్రం 'నేను సమ్మతించని బంధనాన్ని ఒప్పుకోవడం కంటే జైలే మేలు' అనే అభిప్రాయాన్నే పదేపదే స్పష్టం చేసింది. ఆమె మాటలు తొలుత ప్రాంతాలు దాటితే... కోర్టులో చేసిన వ్యాఖ్యలు సముద్రాలు దాటాయి. ఇంగ్లాండ్‌లో మహిళా ఉద్యమాలు ఆమెను సమర్థించాయి. భారతదేశంలో బాల్యవివాహంపై మొదటిసారి గట్టిగా ప్రశ్నలు వినిపించాయి. చివరకు ఆమె స్వేచ్ఛ పొందింది. పెళ్లి రద్దయింది. కానీ ఆమె అక్కడితో ఆగిపోలేదు. చదువుకోడానికి ఇంగ్లాండ్ వెళ్లింది. అందరినీ ఎదిరించి మరీ చదువుకుంది. డాక్టర్ కోర్సు పూర్తి చేసింది. భారతదేశానికి తిరిగి వచ్చి వేలాది పేద మహిళలకు వైద్యం చేసింది. ఎంతో మంది నర్సులను తయారు చేసింది. వ్యాధుల మధ్యలోనూ వెనకడుగు వేయలేదు. 'నన్ను ఆచారాల పంజరంలో బంధించాలనుకున్న వ్యవస్థనే నేను మారుస్తాను' అనే నమ్మకంతో ముందంజ వేసింది. వైద్య సేవను అధికారికంగా ప్రాక్టీస్ చేసిన తొలి భారత మహిళగా గుర్తింపుసంపాదించింది. తాను కోరుకున్న రీతిలోనే జీవితాన్ని తీర్చిదిద్దుకుంది. ఆమె కేసు వల్లే భారతదేశంలో బాల్యవివాహాన్ని అడ్డుకునే చట్టం వచ్చింది. ఆమె పోరాటం వల్లే లక్షలాది అమ్మాయిలకు చదువు, ఎంపిక, స్వేచ్ఛ లభించాయి. 1955లో రుఖ్మాబాయి మరణించింది. కానీ ఆమె ఆలోచన చనిపోలేదు. ఈరోజు పాఠశాలకు వెళ్లే ప్రతి అమ్మాయి రూపంలో ఆమె తిరుగుబాటు జీవిస్తోంది. ఒక మహిళ చరిత్ర దిశను మార్చగలదని నిరూపించిన రుఖ్మాబాయి యావత్ మహిళా లోకానికే గర్వకారణం.



## ఆపదలో ముందుండేది జన సేవాదళ్

### సిపిఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్



**ప్రజాపక్షం/కరీంనగర్:** ప్రజలకు ఆపదలో ఉన్నప్పుడు ఆదుకోడానికి ముందుండేది జన సేవాదళ్ అని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ అన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో మంగళవారం జరిగిన జన సేవాదళ్ కరీంనగర్ జిల్లాస్థాయి శిక్షణ శిబిరం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పంజాల శ్రీనివాస్ మాట్లాడారు. నాటి సిపిఐ ప్రధాన కార్యదర్శి చండ్ర రాజేశ్వరరావు ప్రారంభించిన జన సేవాదల్ నేటికీ కొనసాగుతున్నదన్నారు. దేశంలోని మతోన్మాదం నుండి ప్రజలకు ఇబ్బందులు జరిగినప్పుడు జనసేవాదళ్ కార్యకర్తలు వారి నుండి కాపాడే క్రమశిక్షణ కలిగిన సైన్యమని ఆయన కొనియాడారు. వరదలు, విపత్తులు వచ్చినప్పుడు ప్రజలను కాపాడే ఎర్రసైన్యమే జన సేవాదళ్ కార్యకర్తలు అని, సిపిఐ వందేళ్ళ ఉత్సవాల సందర్భంగా జనవరి 18 తేదీన ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభలో జనసేవదళ్ కార్యకర్తలు భారీ ప్రదర్శన నిర్వహిస్తారని ఆయన తెలిపారు. జనసేవదళ్ రాష్ట్ర ఇన్స్‌క్టర్ గోషిక మోహన్ కార్యకర్తలకు పలు రూపాల్లో ట్రైనింగ్ ఇచ్చారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందే స్వామి, పొన్నగంటి కేదారి, జిల్లా కార్యవర్గ సభ్యులు బోయినీ అశోక్, నాగేల్లి లక్ష్మారెడ్డి ,గూడెం లక్ష్మి, న్యాలపట్ల రాజు ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కాంతల శ్రీనివాస్ రెడ్డి, బ్రాహ్మణపల్లి యుగంధర్, మచ్చ రమేష్, అందే చిన్నస్వామి పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకంలో అక్షయపాత్రను తీసుకురావద్దు

### ఎఐటియుసి నిజామాబాద్ జిల్లా కార్యదర్శి ఓమయ్య




**ప్రజాపక్షం/నిజామాబాద్ :** మధ్యాహ్న భోజన పథకంలో అక్షయపాత్రను తీసుకురావద్దని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఓమయ్య కోరారు. మంగళవారం ఎఐటియుసి కార్యాలయంలో మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ప్రెస్‌మీట్ నిర్వహించి మాట్లాడారు. సిఎం రేవంత్‌రెడ్డి ఎన్నికలకు ముందు మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు అధికారంలోకి వస్తే పది వేల వేతనం ఇస్తామన్నారు. ప్రతినెల బిల్లులు, వేతనాలు చెల్లిస్తామని, కార్మికులుగా గుర్తిస్తామని హామీనిచ్చి ఈ రోజు ఆ పథకాన్ని హరే రామ హరే కృష్ణ అనే అక్షయపాత్ర స్వచ్ఛంద సంస్థకు అప్పజెప్పడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. కొడంగల్‌లో ప్రారంభించిన ఈ పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా రెండు నియోజకవర్గాలకు ఒక సెంటర్ పాయింట్ పెట్టి అక్కడ వంటలు జయింటి ప్రతి పాఠశాలకు భోజనాన్ని సరఫరా చేయటమంటే నాణ్యత లేనటువంటి భోజనం పెట్టడమేనన్నారు. ప్రభుత్వం పునరాలోచించి అక్షయపాత్ర ఉపసంహరించుకుని ప్రస్తుత పద్ధతిలోనే కొనసాగించాలని, కార్మికులకు ప్రతినెల వేతనాలు చెల్లించటంతో పాటు బిల్లును గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి చక్రపాణి, సాయమ్మ, లలిత, అనసూయ పాల్గొన్నారు.

## సిపిఐ శతాబ్ది సంబురం

# సబ్బండ వర్గాల పండుగ





బాగం హేమంతరావు

**ప్రజాపక్షం/ఖమ్మం :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతాబ్ది ఉత్సవ సంబురం సబ్బండ వర్గాల సంబురమని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. మంగళవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్డులోని కూరగాయల మార్కెట్ వద్ద సిపిఐ శతాబ్ది ముగింపు బహిరంగ సభ ప్రచారంలో భాగంగా ఎర్ర బెలూన్లను ఎగురవేశారు. బెలూన్లకు సిపిఐ జెండాలు కట్టి గాలిలోకి వదిలారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండాగా పని చేసిందన్నారు. ఈ పోరాట క్రమంలో అనేక మంది అమరులయ్యారని అమరుల త్యాగాలను శతాబ్ది ఉత్సవాల సందర్భంగా మననం చేసుకోనున్నామని, వారి త్యాగాలను స్మరించుకుంటూ భవిష్యత్తు పోరాటాలకు పునరంకితం కానున్నామని హేమంతరావు తెలిపారు. 18న జరిగే బహిరంగ సభకు వేలాదిగా తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయకార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, మేకల శ్రీనివాసరావు, ఏనుగు గాంధీ, బిజి క్లైమెంట్, శింగు నర్సింహారావు, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, సిహెచ్.సీతామహాలక్ష్మి , యానాలి సాంబశివరెడ్డి,ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మి నారాయణ, ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నాన బాల రామకృష్ణ, తాటి నిర్మల, నూనె శశిధర్, వరదా నర్సింహారావు, బోడా వీరన్న, జ్వాలా నర్సింహారావు పాల్గొన్నారు.

# శతాబ్ది సభకు తరలిరండి

### రైతు సంఘం ఆధ్వర్యంలో ఖమ్మంలో ట్రాక్టర్ ర్యాలీ

**ప్రజాపక్షం/ఖమ్మం :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఈనెల 18న జరిగే ముగింపు సభకు రైతులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు రైతులను కోరారు. పార్టీ ఆవిర్భావం నుంచి రైతాంగ సమస్యలపై పోరాడిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని ఆయన తెలిపారు. శతాబ్ది ఉత్సవాల ప్రచార కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం ఖమ్మం నగరంలో భారీ ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. సిపిఐ కార్యాలయం వద్ద గోవిందరావు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీ బైపాస్ రోడ్డు, బస్‌డిపో, మయూరిసెంటర్, వైరా రోడ్డు, జెడ్పి సెంటర్, ఇల్లందు క్రాస్ రోడ్డు, ఎన్‌టిఆర్ విగ్రహం, బైపాస్ మీదుగా పార్టీ కార్యాలయానికి చేరుకుంది. ఈసందర్భంగా గోవిందరావు మాట్లాడుతూ వ్యవసాయ రంగ పరిరక్షణకు, రైతాంగ శ్రేయస్సుకు పోరాడిన సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను ఖమ్మంలో జరుపుకుంటుందని ఈసందర్భంగా రైతుల ప్రత్యేక ప్రదర్శన ఉంటుందని ఆయన తెలిపారు. రైతాంగ సమస్యల పరిష్కారం, వ్యవసాయ రంగ పరిరక్షణ కమ్యూనిస్టుపార్టీ పోరాటాలతోనే సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. ర్యాలీ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మిడికంటి వెంకటరెడ్డి, బానోత్ రాంకోటి, బాగం ప్రసాద్, ఏలూరి భాస్కర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



## మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ సారథి

### సిపిఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ముగ్గులపోటీలు

**ప్రజాపక్షం/మహబూబాబాద్ :** మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సిపిఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి అన్నారు. సిపిఐ వంద ఏండ్ల శతాబ్ది ఉత్సవాల సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సిపిఐ, భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐ డబ్ల్యు) ఆధ్వర్యంలో సిపిఐ జిల్లా కార్యాలయం ఎదుట సంక్రాంతి పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వంద మంది విద్యార్థినులు, మహిళలు పాల్గొని రంగురంగుల ముగ్గులు వేశారు. బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి విజయసారథి హాజరయ్యారు. మొదటి బహుమతి రూ.5000 కె.భవాని, రెండవ బహుమతి రూ.3000 అర్షం ఇందు, మూడవ బహుమతి దొంతమల్ల స్రవంతి రూ.2000, నాల్గవ బహుమతి కావ్యశ్రీ రూ.1000 అందుకున్నారు. కార్యక్రమంలో సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్‌సారథిరెడ్డి, న్యాయనిర్ణేతలు నూకల గీతారెడ్డి, టీ.మమత, మామిండ్ల సాంబలక్ష్మి , పెరుగుకుమార్, చింతకుంట్ల వెంకన్న, వెలుగు శ్రావణ్, తోట రాజకుమారి, చిదిరాల జ్ఞానేశ్వర్, ఎర్రోజు పద్మ, నాగేల్లి యాకమ్మ, ఉప్పల శ్రావణి, మాధవి, అలిమా, ఆబోతు అశోక్, మేక వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# సంస్కృతిపై మనువాద దాడుల్ని తిప్పికొట్టాలి





### సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్‌రావు

### హనుమకొండలో మహిళా సమాఖ్య ముగ్గుల పోటీలు

**ప్రజాపక్షం/హనుమకొండ :** మహిళల సంస్కృతి, సాంప్రదాయాలపై మనువాద దాడులను తిప్పికొట్టాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్‌రావు అన్నారు. మంగళవారం హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయం తమ్మెర ఎదుట మహిళా సమాఖ్య జిల్లా సమితి ఆద్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు పోటీలలో పాల్గొన్న మహిళలందరికీ కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. బహుమతుల పంపిణీ కార్యక్రమంలో తక్కళ్లపల్లి శ్రీనివాస్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మహిళలను గౌరవించే సంస్కృతిని పెంపొందించాలని, కార్పొరేట్ శక్తుల కనుసన్నల్లో మహిళలను మార్కెట్ వస్తువులుగా చిత్రీకరిస్తూ మహిళలపై చేస్తున్న దాడులను తిప్పికొట్టాలన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత కార్పొరేట్ శక్తుల విష సంస్కృతి పెరిగి మహిళలపై దాడులు నిత్యకృత్యంగా మారాయన్నారు. అనాదిగా జరుపుకుంటున్న పండుగలను కూడా బిజెపి తన స్వార్థ రాజకీయాలకు ఉపయోగించుకుంటూ మతం రంగును పులిమే ప్రయత్నం చేస్తున్నదన్నారు. ప్రజల విశ్వాసాలపై, నమ్మకాలపై, తీసుకునే ఆహారం, కట్టుకునే బట్టలపై జరుపుతున్న నియంతృత్వ చర్యలను వ్యతిరేకించాలన్నారు. ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి మాట్లాడుతూ ముగ్గులు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలుగా నిలుస్తాయని, మహిళల్లోని సృజనాత్మకతను వెలికి తీసి మహిళలను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ ముగ్గుల పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, మహిళా సమాఖ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మండ సదాలక్ష్మి , జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాసమల్ల దీనా, మంచాల రమాదేవి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, జిల్లా నాయకులు ఎన్.అశోక్ స్టాలిన్, ఏదునూరి వెంకట్రాజం, మునిగాల బిక్షపతి, కొట్టెపాక రవి, గోపాల్ పూర్ సర్పంచ్ కర్రె లక్ష్మి , నాయకులు గిన్నారపు రోహిత్, కుడి స్వామి, లావుద్య రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



## సమాజ మార్పులో మీడియా పాత్ర కీలకం

నాగారం గ్రామ సర్పంచ్ సందరాజ్ లావణ్య సంతోష్

**ప్రజా పక్షం/హసన్ పర్తి :** సమాజ మార్పులో మీడియా పాత్ర కీలకమని నాగారం గ్రామ సర్పంచ్ సంద రాజ్. లావణ్య సంతోష్ తెలిపారు. హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం నాగారం గ్రామంలో మంగళవారం ప్రజా పక్షం దినపత్రిక 2026 క్యాలెండర్ ను తన చిన్ననాటి స్నేహితులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ సమాచారాన్ని చేరవేయడంలో మీడియా ముఖ్య భూమిక పోషిస్తుంది అని తెలిపారు. నిజాలను నిర్భయంగా రాయాలని సూచించారు. ప్రజాపక్షం దినపత్రిక నిత్యం ప్రజల కోసం ప్రజల పక్షం పనిచేస్తుందని, ప్రజా సమస్యలను వెలికితీస్తూ విద్యా, వైద్యం, ఉపాధి రంగాలపై సంక్షిప్త సమాచారం సేకరిస్తూ ప్రజలకు, ప్రభుత్వ అధికారులకు వారధిగా పనిచేస్తుందన్నారు. ప్రజా సమస్యలను తెలియజేయడంలో ప్రజాపక్ష దినపత్రిక పోషిస్తున్న పాత్ర అభినందనీయమని కొనియాడారు. ప్రజాపక్షం హసన్ పర్తి మండల రిపోర్టర్ ఎర్ర కుమారస్వామి తన చిన్ననాటి స్నేహితులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలి

అవగాహన కల్పించిన ఎమ్మెల్యే నాగరాజు

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా పాటించి రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని వర్ధన్నపేట శాసనసభ్యులు కె.ఆర్.నాగరాజు ప్రజలకు పిలుపునిచ్చారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 14వ డివిజన్ బాలాజీ నగర్ జంక్షన్ వద్ద మంగళవారం రోజున అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక పోలీస్ స్టేషన్ సిఐ జువాజీ సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించగా, వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపిఎస్ అధికారి కే.ఆర్. నాగరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు గారు మాట్లాడుతూ, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం తప్పనిసరిగా పాటించాలని, మద్యం సేవించి వాహనం నడపరాదని, అతివేగం రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య, డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, డివిజన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అలంకానిపేటలో మృతుడి కుటుంబానికి భరోసా

**ప్రజాపక్షం/నెక్కొండ :** నెక్కొండ మండలంలోని అలంకానిపేట గ్రామం బిసి కాలనీకి చెందిన కొమ్ము ఉపేందర్ ఇటీవల మృతి చెందగా గ్రామ సర్పంచ్ రాంపెల్లి నిరోషా శ్రావణ్ కుమార్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. పదవ రోజు కార్యక్రమానికి తమ వంతు సహాయంగా 50 కిలోల బియ్యం అందజేసి కుటుంబానికి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజల కష్టసుఖాల్లో గ్రామ పాలకులు ముందుండాలని, అవసరమైన సమయంలో అండగా నిలవడం తమ బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఇడంపాక ప్రకాశం, బిసి సెల్ అధ్యక్షులు కోలా నరేష్, రామాలయ కమిటీ వైస్ చైర్మన్ చీకటి సుమన్, వార్డు సభ్యులు చీకటి వెంకన్నతో పాటు సీనియర్ నాయకులు ఎడ్ల సురేందర్, చిదిరాల నరేష్, రామస్వామి, బిక్షపతి, వేణు, హనుమంతు, అశోక్, యాకయ్య, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/లింగాలఘణపురం :** మంగళవారం రోజు లింగాలనుపురం మండలంలోని వనపర్తి గ్రామ సిపిఐ కార్యకర్తల సమావేశానికి మండలసిపిఐపార్టీ కార్యదర్శి రావుల సదానంద్ హాజరై పార్టీ 100 సంవత్సరాల శతజయంతి ఖమ్మంలో జరిగే మహాసభ వాల్ పోస్టర్ను ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వంద సంవత్సరాల పోరాటంలో దేశవ్యాప్తంగా లక్షల ఎకరాల భూములను పేదలకు పంచిన ఘనత భూమికోసం భూమికి కోసం వెట్టి జాకీరి విముక్తి కోసం ఆనాటి దేశ స్వతంత్రం పోరాటం నుంచి మరి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వరకు నిరంతరం ప్రజా సమస్యల కోసమే పోరాటం చేస్తూనే ఉంది ప్రజల కోసం నిరంతరం ప్రజల హక్కుల కోసం ఇప్పటికి పోరాటం చేస్తూనే ఉంటుంది ఈ ఎర్రజెండా సిపిఐ అని ఆయన అన్నారు. కాబట్టి మండల వ్యాప్తంగా సిపిఐ నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున18వ తారీఖున మహాసభకు హాజరుకావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కౌడ వెంకన్న, గజరాజు, సిద్ధులు, బాధ బిక్షపతి, గవ్వల అబ్బ, సాయిలు, జుట్ట ఐలయ్య, ఆసర్ల సోమయ్య దాసరి వెంకన్న పద్మ జిట్ట రాములు పాల్గొన్నారు.

## ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

**ప్రజాపక్షం/జనగామ :** ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెండింత్ వేతనాలు చెల్లించకపోవడంతో ఉద్యోగులు పండగ పూట పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. నెలల తరబడి వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నేరుగా వేతనాలు అందిస్తామని, దళారీ వ్యవస్థను రద్దు చేస్తామని, గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న వారి పేర్లను ఆన్‌లైన్ చేస్తామని, నూతన మున్సిపాల్టీల్లో పనిచేస్తున్న వారికి వేతనాలు ఇస్తామని చెప్పి ఇవ్వడం లేదన్నారు. ఎంసిహెచ్ చంపక్‌హిల్స్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు రెండు మాసాలుగా వేతనాలు ఎండింగ్‌లో ఉన్నాయన్నారు. వెంటనే ఇవ్వాలని రాపర్తి రాజు డిమాండ్ చేశారు.

## ప్రజల జీవితాల్లో కొత్త కాంతులు నింపాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** సంక్రాంతి పర్వదిన సందర్భంగా జిల్లా ప్రజలందరికీ జీవితాల్లో కొత్త కాంతులు నింపాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకాంక్షించారు. జిల్లా ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ భోగి, సంక్రాంతి మరియు కనుమ పండుగలను పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగువారి అతి పెద్ద పండుగ అయిన సంక్రాంతి ప్రతి ఇంటిలో సిరిసంపదలు, ఆయురారోగ్యాలు నింపాలని ఆకాంక్షించారు. ప్రకృతిని ప్రేమించే, రైతన్నను గౌరవించే గొప్ప పండుగ సంక్రాంతి అని ఆయన తెలిపారు. కొత్త ఆశలు, కొత్త వెలుగులతో ప్రజలు జీవితాలను ప్రారంభించాలని కోరారు. పంట చేతికి వచ్చిన ఆనందంలో రైతులు జరుపుకునే ఈ పండుగ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు మరింత పునరుత్తేజాన్ని అందించాలని ఆకాంక్షించారు. పండుగను కుటుంబ సభ్యులు, స్నేహితులతో ఆనందంగా జరుపుకుంటూనే భద్రతా నియమాలు పాటించాలని సూచించారు.

# దోపిడీపై తిరుగుబాటు నుండే సిపిఐ ఆవిర్భావం

ఎఐటియుసి వరంగల్ జిల్లా అధ్యక్షుడు కందిక చెన్నకేశవులు



**ప్రజాపక్షం/నెక్కొండ :** భారతదేశంలో కార్మికులు, రైతులు, బడుగు బలహీన వర్గాలపై జరుగుతున్న దోపిడికి వ్యతిరేకంగా తిరుగుబాటు స్వరంగా పుట్టిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా అని సిపిఐ అనుబంధ ఎఐటియుసి వరంగల్ జిల్లా అధ్యక్షుడు కందిక చెన్నకేశవులు అన్నారు. బ్రిటిష్ వసల పాలన కాలంలో కార్మికుల రక్తాన్ని పీల్చే మిల్లు యజమానులపై, భూమిలేని రైతులపై జరుగుతున్న అణచివేతకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు ఉద్యమం దేశంలో ఊపిరి పోసుకుందని ఆయన గుర్తు చేశారు. దేశ స్వాతంత్ర్యం ఉద్యమానికి బలం చేకూర్చిన పోరాటాల్లో కమ్యూనిస్టులు ముందుండి నడిచారని, భూమి, భుక్తి, అన్నం కోసం జరిగిన ఎన్నో ఉద్యమాలకు సిపిఐ దిశానిర్దేశం చేసిందని తెలిపారు. ప్రజల కోసం పోరాటడం కమ్యూనిస్టులు నినాదం కాదని జీవన విధానం అని చెన్నకేశవులు స్పష్టం చేశారు. ఏ ప్రభుత్వమైనా ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తే ప్రశ్నించిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకే ఉందన్నారు. అందుకే వందేళ్ల కాలంలోనూ ప్రజల విశ్వాసాన్ని నిలుపుకున్న పార్టీ సిపిఐ అని వ్యాఖ్యానించారు. సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభగా ఈనెల 18న ఖమ్మం ఎస్ఆర్‌బిజిఎన్ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో లక్షలాది మందితో నిర్వహించనున్న బహిరంగ సభ భారత రాజకీయ చరిత్రలో ఒక మైలురాయిగా నిలవనుందని తెలిపారు. ఈ సభకు సిఎం రేవంత్‌రెడ్డి, వామపక్ష అగ్రనేతలు, సుమారు 40 దేశాల ప్రతినిధులు హాజరు కానున్నారని చెప్పారు. వరంగల్ జిల్లా నెక్కొండ మండలం నుండే వేలాది మంది తరలి వచ్చిన ఈ చారిత్రాత్మక సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# జంక్షన్‌ల సుందరీకరణ పనులు వేగవంతం చేయాలి

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**ప్రజాపక్షం/హనుమకొండ :** జంక్షన్‌ల సుందరీకరణ పనులు వేగవంతం చేయాలని, భవిష్యత్తులో ట్రాఫిక్, వరదల సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని గోకుల్ నగర్ జంక్షన్‌లో జంక్షన్ సుందరీకరణ, ట్రాఫిక్ నిర్వహణ, వర్షాకాలంలో వరదల వల్ల భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలపై శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్, విద్యుత్తు శాఖ, టౌన్ ప్లానింగ్, పోలీస్ శాఖ అధికారులతో కలిసి జంక్షన్ పరిసరాల పరిస్థితులను సమీక్షించారు. ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ పనితీరు, ట్రాఫిక్ రద్దీకి కారణాలు, వర్షాకాలంలో వరద నీరు రోడ్లపైకి చేరకుండా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై విస్తృతంగా చర్చించారు. నాలాల వెడల్పు తక్కువగా ఉండటం వల్ల రోడ్లు దెబ్బతినే ప్రమాదం ఉందని అధికారులు వివరించగా, దీనికి శాశ్వత పరిష్కారం దిశగా సమగ్ర ప్రణాళిక రూపొందించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఇ.వి. శ్రీనివాస్ రావు,పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ,డివిజన్ అధ్యక్షులు బంక సతీష్,నాయకులు నాయిని లక్ష్మి రెడ్డి, అశ్విన్ రాథోడ్,మండల సమ్మయ్య పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**ప్రజాపక్షం/ధర్మసాగర్ :** ధర్మసాగర్ మండలం మల్లక్కపల్లి గ్రామానికి చెందిన చల్లా అశోక్ రెడ్డి తల్లి చల్లా కళావతి (80) ఇటీవల మరణించగా మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం అదే గ్రామానికి చెందిన కొలిపాక సిద్దమ్మ (85) మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గిన్నారపు లత, మాజీ సర్పంచ్ రమేష్, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.అనంతరం చిల్పూర్ మండలం వెంకటాద్రిపేట గ్రామానికి చెందిన గాదె అండమ్మ, వడాల ఓదెలు, పోతుల పుష్పనీల గార్లు మరణించగా మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వారి పార్థివా దేహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆర్థిక సహాయం అందజేశారు.



## జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఎన్‌హెచ్‌ఎం క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఎన్‌హెచ్‌ఎం) ఉద్యోగుల హనుమకొండ జిల్లా క్యాలెండర్ 2026 ను జిల్లా కలెక్టర్ స్నేహ శభరీష్ చేతుల మీదగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటియుసి అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా , జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఏలిమినేట్ గణేష్, హనుమకొండ జిల్లా ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు...

# పెండింగ్ బకాయిలు తక్షణమే చెల్లించాలి

వరంగల్ రీజియన్ ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు డిమాండ్




**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆర్టీసీ డిపోలలో వివిధ హోదాలలో పనిచేసి రిటైర్డ్ అయిన ఉద్యోగుల బకాయిలు చెల్లించాలని ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులు కోరారు. మంగళవారం ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించి డిపో అభివృద్ధిలో, ఆర్టీసీ అభివృద్ధిలో తమ పాత్ర సింహభాగం ఉండే విధంగా పోషించి ఆర్టీసీని నిలబెట్టామని,అయితే మేము రిటైర్ అయిన తర్వాత 2017 నుండి ఇప్పటివరకు (09 సంల కాలం) రిటైర్మెంట్ సెటిల్మెంట్లు సంస్థ ద్వారా రావలసినవి రాకపోవడం మూలంగా రకరకాల ఇబ్బందులు పడుతున్నామన్నారు. ముఖ్యంగా ఆర్పీఎస్ 2017 అరియర్స్ , 2017 ఏప్రిల్ నుండి 2024 ఏప్రిల్ వరకు రావాల్సిన గ్రాట్యుటి, లీవ్ ఎన్కాష్మెంట్ డిఫరెన్స్, 2024 అక్టోబర్ నుండి 2025 డిసెంబర్ వరకు రావాల్సిన లీవ్ ఎన్కాష్మెంట్ డబ్బులు, సీసీఎస్ సెటిల్మెంట్లు, ఆగస్టు2025 నుండి డిసెంబర్2025 వరకు రావలసిన గ్రాట్యుటీ లాంటి బకాయిలు చట్ట ప్రకారం తక్షమే ఉండగా, సమయభావంతో తాత్సారం చేసుకుంటూ, ఇప్పటివరకు చెల్లించలేదన్నారు.

ఈ ప్రెస్ మీట్ లో వరంగల్ రీజియన్ విశ్రాంత ఉద్యోగులు పట్టాభి లక్ష్మయ్య, పాసికంటి మనోహర్, అశోక్ రావు, వెంకటయ్య, ఎం.ఎస్.రావు, సదానందం, గూడెల్లి బిక్షపతి, విశ్వనాథం, సోమయ్య, పెద్ది రవీందర్, శివాజీ కోటగిరి, వీరన్న, యాదగిరి స్వామి, ఎల్లయ్య, హయగ్రీవ చారి, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## పండుగల ద్వారా కుటుంబ అనుబంధాలు బలపడతాయి

మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

బిఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కైట్స్ ఫెస్టివల్

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతికని, పండగల ద్వారా కుటుంబా అనుబంధాలు మరింత పెరుగుతాయని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి అని అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భూపాలపల్లి సుభాష్ కాలనిలోని మున్సిపల్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన కైట్స్ ఫస్టివల్ కార్యక్రమంలో పాల్గొన్ని పిల్లలతో కలిసి గాలిపటాలు ఎగురవేశారు. అనంతరం జంగేడు భూపాలపల్లి గెట్ టు గెదర్ క్రికెట్ టోర్నమెంట్ టీషర్ట్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పండుగల ద్వారా కుటుంబ అనుబంధాలు మరింత బలపడతాయని, గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడంలో ఇలాంటి పండుగల పాత్ర ఎంతో ముఖ్యమని, పిల్లలు ఆనందంగా గడపాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించామని, ఇందులో పిల్లలతో గడిపిన ఈ క్షణం చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేశాయని తెలిపారు. ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపి, ఈ సంక్రాంతి మీ జీవితాల్లో కొత్త కాంతి నింపాలని కోరుతూ అందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని సందడి చేశారు.

# జాతీయ సీనియర్ ఖోఖోలో మహారాష్ట్ర, రైల్వేస్ ముందంజ

లీగ్ మ్యాచ్‌లోనే నిష్క్రమించిన తెలంగాణ మహిళల జట్టు

నేడు క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లు



**ప్రజాపక్షం/కాజీపేట :** కాజీపేట రైల్వే స్టేడియంలో జరుగుతున్న 58వ జాతీయ సీనియర్ నేషనల్ ఖోఖో ఛాంపియన్షిప్ లో నిరుటి విజేతలు రైల్వేస్, మహారాష్ట్రలు ముందంజలో నిలుస్తున్నాయి. మంగళవారం జరిగిన లీగ్ మ్యాచ్ లో మహిళల డిఫెండింగ్ ఛాంపియన్ మహారాష్ట్ర 4410 స్కోర్ తేడాతో ఉత్తరప్రదేశ్ పై,పురుషుల డిఫెండింగ్ ఛాంపియన్ రైల్వేస్ 39 12 స్కోర్ తేడాతో పుదుచ్చేరిపై గెలిచి ప్రీ క్వార్టర్ ఫైనల్ కు చేరాయి. మహిళల విభాగంలో కొల్హాపూర్ 234 తో హర్యానాపై, గుజరాత్ 26 21 తో కేరళపై, కర్ణాటక 2718తో పశ్చిమ బెంగాల్ పై,తమిళనాడు 1912 తో ఆంధ్ర ప్రదేశ్‌పై, ఒడిశా 3018 తో విధర్భపై,ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా 2512 తో పంజాబ్ పై ఢిల్లీ 35 16 తో రాజస్థాన్ పై గెలిచి ప్రీ క్వార్టర్ ఫైనల్ చేరాయి.

**పురుషుల విభాగంలో....**కర్ణాటక 24 19తో ఆతిథ్య తెలంగాణపై గెలుపొందింది. తొలి అర్ధ భాగంలో కర్ణాటక 15 9 స్కోర్ సాధించింది.కర్ణాటక జట్టులోని జి.సునిల్ 2.30 టైమింగ్ ఇవ్వడమే కాకుండా నాలుగు పాయింట్లు సాధించాడు.తెలంగాణ జట్టులోని టి.నిరీక్షణ్ 2.40, జై కుమార్ 1.40 , జీ దినేష్ 50 సెకండ్స్ ఆడారు.కెప్టెన్ రాకేష్ సైతం 4పాయింట్లు చేజింగ్ లో సాధించాడు.క్వార్టర్ ఫైనల్ లో తెలంగాణ జట్టు ఆంధ్రప్రదేశ్‌తో తలపడనుంది. మిగతా లీగ్ మ్యాచ్‌లో కేరళ 28 23తో ఢిల్లీ పై,పశ్చిమబెంగాల్ 27 21తో చత్తీస్‌గడ్‌పై, ఆంధ్రప్రదేశ్ 28 25తో తమిళనాడు పై, మహారాష్ట్ర 24 15తో ఉత్తరప్రదేశ్ పై, 0 కొల్హాపూర్ 29 22తో గుజరాత్ పై, ఒడిశా 2511 తో విదర్భపై విజయాలు సాధించి ప్రీ క్వార్టర్ ఫైనల్ కీ చేరాయి. క్వార్టర్ ఫైనల్ మ్యాచ్లు బుధవారం ఉదయం నుండి జరగనున్నాయి.

**ముగిసిన మహిళల పోరాటం....**

తెలంగాణ ఖోఖో అసోసియేషన్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జాతీయ సీనియర్ ఖోఖోఛాంపియన్షిప్‌లో ఆతిథ్య మహిళల జట్టు పోరాటం ముగిసింది. తెలంగాణ జట్టులోని క్రీడాకారుల సమన్వయ లోపం, కీలక దశలో రాణించకపోవడంతో లీగ్ దశలో నిష్క్రమించింది. గ్రూప్ డి విభాగంలో మొత్తం మూడు మ్యాచ్లు ఆడిన తెలంగాణ కేవలం ఒక మ్యాచ్ గెలిచింది. మంగళవారం ఉదయం పుదుచ్చేరితో జరిగిన మ్యాచ్లో 364 స్కోర్ సహా ఇన్నింగ్స్ తేడాతో తెలంగాణ మహిళల జట్టు విజయం సాధించింది. జట్టులోని కె.రుక్మిణి డిపెండింగ్లో 4.10 టైమింగ్ ఇవ్వడమే కాకుండా రెండు పాయింట్లు సాధించింది. కే మహేశ్వరి రెండు టర్న్ లలో 3.30,2.50, ఎం శ్రీలక్ష్మి 3.30 టైమింగ్ ఇచ్చారు. అయితే అంతకుముందు తెలంగాణ,రాజస్థాన్ తో 2022 స్కోర్ తో కేవలం రెండు పాయింట్లు తేడాతో ఓటమి పొందింది.

సమాఖ్య ప్రధాన కార్యదర్శి ఉప్కార్ సింగ్,తెలంగాణ ఖోఖో అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జంగా రాఘవరెడ్డి నాతి కృష్ణమూర్తి, హనుమకొండ హైదరాబాద్ జిల్లాల క్రీడల యువజన శాఖ అధికారులు గుగులోతు అశోక్ కుమార్,నడిపెల్లి సుధాకర్ రావు, సీనియర్ ఖో ఖో కోచ్ యతిరాజ్,వరంగల్ జిల్లా ఖోఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తోట శ్యాం ప్రసాద్‌లు ప్రారంభించారు.



## సిపిఐ వందేళ్ళ శతాబ్ది ఉత్సవాల ముగింపు పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల అఖిల భారత స్థాయి ముగింపు ఉత్సవాలు జనవరి 18న 2026 ఖమ్మంలో బిజిఎన్ఆర్ డిగ్రీ కాలేజి గ్రౌండ్‌లో జరిగే భారీ బహిరంగసభను జయప్రదం చేయాలని వరంగల్ మండలం ఆధ్వర్యంలో మంగళవారం పోచమ్మ మైదాన్ సెంటర్‌లో గుండె బద్రి పోస్టర్ ఆవిష్కరించారు. వరంగల్ జిల్లా నుండి కార్మికులు రైతులు, ఉద్యోగులు, వ్యాపారులు, ఉద్యోగ శ్రేణులు అన్ని వర్గాల ప్రజలు భారీ సంఖ్యలో రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్ మండల సహాయ కార్యదర్శులు జన్ను రవి, పరికిరాల రమేష్, మస్క సుదీర్, షబానా, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తకొండ వీరభద్ర స్వామిని దర్శించుకున్న కేంద్రమంత్రి బండి సంజయ్

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి :** కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం ను కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మంగళవారం నాడు దర్శించుకున్నారు. ఆలయ అధికారులు పురోహితులు డప్పు చప్పుళ్ళతో ఘన స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయ అభివృద్ధికి తన సహాయ సహకారాలు అందిస్తానని, అభివృద్ధికి తోడ్పడుతానని హామీ ఇచ్చారు. ఆలయ చైర్మన్ అశోక్ ముఖర్జీ సర్పంచ్ సిద్దమల్ల రమరమేష్, ఆలయ ఈవో కిషన్ రావు, అర్చకులు మొగిలిపాలెం రాంబాబు, కంచర్ల రాజయ్య, శ్రీనివాస్ శ్రీరామోజు, పైడిపల్లి పృథ్వీరాజ్ గౌడ్, దొంగల కొమురయ్య, తీగల రాజు, దొంగల వేణు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** హనుమకొండ రాంనగర్‌లోని నివాసంలో అటవీ పర్యావరణ దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ మురళీధర్ రావు చేతుల మీదుగా 34వ డివిజన్ నగర కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీరాం రాజేష్ ప్రచురించిన నూతన సంవత్సర 2026 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ రాజేష్‌తో పాటు రాష్ట్ర పిసిసి కార్యదర్శి మీసాల ప్రకాష్, సీనియర్ నాయకులు పగడాల సతీష్, రాజమళి, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి అక్షరం ప్రజలపక్షాన నిలిపే పత్రిక ప్రజాపక్షం

వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్ సుధీర్ కుమార్




**వర్ధన్నపేట/ప్రజాపక్షం :** ప్రతి అక్షరం ప్రజల పక్షాన రాస్తున్న పత్రిక కేవలం ప్రజాపక్షం పత్రిక మాత్రమేనని వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్ సుధీర్ కుమార్ అన్నారు. సోమవారం వర్ధన్నపేట మున్సిపల్ కార్యాలయంలో ప్రజాపక్షం ప్రతినిధి బిర్రు కరుణాకర్ కమిషనర్ సుధీర్ కుమార్ లు ప్రజాపక్షం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం కమిషనర్ సుధీర్ కుమార్ మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రజల కోసం నిలబడుతూ ప్రతి అక్షరాన్ని ఆయుధంగా మలిచి నిక్కొచ్చుగా సమస్యలపై సమర శంఖం మోగిస్తున్న పత్రిక ప్రజాపక్షం పత్రిక అన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన ఇంటర్మీడియట్ అధికారులు

**ప్రజాపక్షం/జనగామ :** జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్‌ను మంగళవారం స్పెషల్ ఆఫీసర్ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ అధికారులు వసుందరదేవి, జితేందర్‌రెడ్డిలు జిల్లా కలెక్టర్‌లో సమావేశం అయ్యారు. 2025–26 సంవత్సరం ప్రారంభంలోనే జిల్లాలోని ఏడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో మొత్తం 32 టిఎస్ఎస్‌పిసి నయమించడం జరగిందని, విద్యార్థులు అందరికీ ఉచిత విద్యను, నాణ్యమై బోధన అందించడంతో అడ్మిషన్లు మెరుగు అయ్యాయని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం కళాశాలకు మైనర్ రిపేర్లకు సుమారు 5.60 కోట్లు మంజూరైనందున ఇంటిగ్రేటెడ్ సిసి కెమెరాలు ప్రతి గదిలో అమర్చడం జరిగిందన్నారు. ఫిజిక్స్ వాలా ద్వారా డిజల్ క్లాసెస్, ఎంసెట్, జెఈ కోచింగ్ ఇవ్వడం, కంట్రోట్ రూం ఏర్పాటు, కంట్రోల్ రూం ద్వారా పర్యవేక్షణ, నూతన పద్ధతిలో డిజిటల్ క్లాసెస్ భోధనకై ప్రతి కళాశాలకు రెండు ఐఎఫ్‌బి, రెండు ఐడిఎఫ్ బోర్లులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రతి కళాశాలకు 50వేల సైన్స్ ల్యాబ్ పరికరాల కొనుగోలు, ప్రతి విద్యార్థికి స్టడీ అవర్స్ వంటివి ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వ కళాశాలలకు మరెన్నో వసతులు కల్పిస్తున్నామని, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్లు పొంది ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు.

# అరుణ వర్ణం పులుముకుంటున్న ఖమ్మం






## సిపిఐ శతాబ్ది ఉత్సవ ముగింపు సభకు ముస్తాబు

### గ్రామగ్రామాన పండుగ వాతావరణం

**ప్రజాపక్షం/ఖమ్మం:** సంక్రాంతి పండుగతో పాటు ఖమ్మం జిల్లాలో జరుగుతున్న సిపిఐ శతాబ్ది ఉత్సవ ముగింపు సభ కొత్తశోభను తీసుకు వచ్చింది. ఈనెల 18న జరగనున్న సిపిఐ శతాబ్ది ఉత్సవ ముగింపు సభను పురస్కరించుకుని ఖమ్మం నగరాన్ని తోరణాలతో అలంకరిస్తున్నారు. ఇప్పటికే ప్రధాన కూడళ్లను ఎర్ర తోరణాలతో అందంగా అలంకరించారు. నగరంలోని వైరా రోడ్డు, బైపాస్ రోడ్డు, గాంధీచౌక్, ఇల్లందు క్రాస్ రోడ్డు, ఇల్లందు రోడ్డు, జెడ్పిసెంటర్, ముస్తఫానగర్, రోటరీనగర్ తదితర ప్రాంతాలలో భారీ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. నగరంలో ఎటుచూసినా అరుణ పతాక రెపరెపలే కనిపిస్తున్నాయి. మరో పక్క ప్రదర్శనలో పాల్గొనే ప్రతి కార్యకర్త చేతిలో జెండా ఉండేవిధంగా 50వేల జెండాలను వారం రోజులు గా సిపిఐ కార్యకర్తలు సిద్ధం చేస్తున్నారు. బహిరంగ సభకు హాజరయ్యే సిపిఐ జాతీయ నాయకులు రాష్ట్ర బాధ్యులకు స్వాగతం తెలుపుతూ భారీ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. సభకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరుకానుండడంతో రేవంత్‌రెడ్డి ప్రత్యేక స్వాగత ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. కమ్యూనిస్టు పార్టీ ప్రారంభం నుండి పనిచేసి ప్రజా పోరాటాల్లోనూ, ప్రభుత్వ నిర్బంధంల్లోనూ ప్రత్యర్థుల చేతుల్లోనూ ప్రాణాలు కో ల్పోయిన సిపిఐ అమరుల పేరిట ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. వందేళ్ల కమ్యూనిస్టు ఉద్యమంలోని చారిత్రక ఘట్టాలను నేటితరానికి తెలియజేసే విధంగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. నిర్బంధాలకు వ్యతిరేకంగా సాగిన పోరాటాల చిహ్నంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు ఆకట్టుకుంటున్నాయి. ఖమ్మం నగరంతో పాటు పల్లెపల్లెకు సిపిఐ శతాబ్ది ఉత్సవ సంబురం పాకింది. కమ్యూనిస్టు పార్టీ ఉన్న ప్రతి గ్రామంలోనూ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. గడిచిన 15 రోజులుగా శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభ జయప్రదం కోరుతూ గ్రామ గ్రామాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. పల్లెల్లో పండుగ శోభతో పాటు సిపిఐ శతాబ్ది ఉత్సవ సంబురం కూడా చర్చనీయాంశమైంది. బుధవారం ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఇంటింటిపై అరుణ పతాకాలను ఆవిష్కరిం చనున్నారు. వాహనాల ఏర్పాటు, ఫ్లెక్సీలు, జెండాలు, తోరణాల హడావుడిలో పార్టీ కార్యాలయాల్లో తిరునాళ్ల హడావుడి కనిపిస్తుంది. ఇప్పటికే పల్లెలు అరుణ వర్ణాన్ని పులుముకుంటున్నాయి. గత ప్రచార పద్ధతులను పాటిస్తూనే మారి న శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని డిజిటల్ ప్రచారానికి సైతం తెర లేపారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఆండ్రాయిడ్ సెల్ ఫోన్ కలిగిన ప్రతి ఒక్కరికి మహాసభల సందేశాన్ని చేరవేస్తున్నారు.



## 18న వందేళ్ల సిపిఐ సభ : దొండపాటి

**ప్రజాపక్షం/కొణిజర్ల :** భూమి కోసం భుక్తి కోసం సమసమాజ స్థాపన కోసం సుదీర్ఘ పోరాటాల ద్వారా ప్రజలకు ఫలాలు అందించిన సిపిఐ ఈనెల 18న ఖమ్మంలో వందేళ్ల సిపిఐ చారిత్రక సభజరుగుతుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దొండపాటి రమేష్ పేర్కొన్నారు. మంగళవారం ఉప్పలచలక గ్రామంలో జరిగిన సిపిఐ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో నిరుద్యోగం ఉపాధి అవకాశాలు కూలిపోయి పేదప్రజలు తీవ్రమైన సంక్షోభంలో ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా, వైద్యం, మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. ప్రచారాలే ప్రాణాపాయమని భావించి పరిపాలన సాగించడం దురదృష్టకరమన్నారు. రైతులు గిరిజనులు మహిళలు విద్యార్థులు యువతీయువకులు కార్మికులు పెద్ద ఎత్తున కదిలి జనవరి 18న ఖమ్మంలో జరిగే సిపిఐ సభకు కదిలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు బాణోత్ భరత్, తోటపల్లి సీతారాములు, గుగులోత్ రమేష్, భూక్యా సక్రు, భద్ర, నాగుల్‌మీరా తదితరులు పాల్గొన్నారు.

## శత వసంతాల సభను జయప్రదం చేయండి



**ప్రజాపక్షం/రఘునాథపాలెం :** ఖమ్మంలో ఈనెల 18న జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా నాయకులు చింతల రమేష్ పిలుపునిచ్చారు. మంగళవారం రఘునాథపాలెం మండల కేంద్రంలో శత వసంతాల సభను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలను పంచుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. చింతల రమేష్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వందేళ్లు పూర్తయిన సందర్భంగా ఖమ్మంలో జరిగే బహిరంగ సభ ఓ మైలురాయిగా నిలవనుందన్నారు. వందేళ్ల కాలంలో అనేక పోరాటాలు సాగించిందని భూమి కోసం భుక్తి కోసం ఉద్యమాలను నిర్వహించిందన్నారు. ఉద్యమ ఖిల్లా అయిన ఖమ్మంలో శత వసంతాల ముగింపు సభ జరగడం ఎంతో సంతోషకరమన్నారు. ఈ సభకు భారీ సంఖ్యలో మండలం నుంచి తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిమ్మపుడి ఉప సర్పంచ్ జూల వెంకటేశ్వర్లు, నాయకులు బోడా చిన్న, బానోత్ నాగేశ్వరరావు, గుగులోత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ శతాబ్ది ఉత్సవాల సభ విజయవంతానికి విస్తృత ప్రచారం



**ప్రజాపక్షం/ బోనకల్ :** 18న ఖమ్మంలో జరుగనున్న సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను విజయవంతం చేయాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో బోనకల్ మండలంలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఇంటింటికి తిరుగుతూ సిపిఐ శతాబ్ధి ఉత్సవాల ముగింపు సభను విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రాలను పంచుతూ విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు మాట్లాడుతూ భారత గడ్డపై సిపిఐ వందేళ్లు దిగ్విజయంగా పూర్తి చేసుకుని 101 సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా ఖమ్మంలోని ఎస్ఆర్అండ్‌బిజిఎన్ఆర్ కళాశాల ఆవరణంలో జరుగనున్న భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. సిపిఐ ఏర్పడిన వందేళ్లల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటాలు చేసిందని, శతాబ్ధి ఉత్సవాల ముగింపు సభలో దేశవిదేశాల నుండి ప్రతినిధులు, సిపిఐ జాతీయ, రాష్ట్ర, జిల్లా నేతలు పాల్గొని భవిష్యత్ కార్యాచరణపై దిశా నిర్ధేశం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు మాతంగి శ్రీనివాసరావు, మెకానిక్ సంఘం మండల నాయకులు సాంబత్తి వంశీ, ధనేకుల కోటి, చింతలచెర్వు కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## సాధారణ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**ప్రజాపక్షం/బోనకల్ :** సాధారణ వ్యాధులైన షుగర్, బిపి తదితర వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వరరావు, డాక్టర్ ఏడుకొండలు తెలిపారు. మంగళవారం బోనకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు శ్రీ కృష్ణం రాజు మెమోరియల్ యునైటెడ్ కింగ్డమ్ ఇండియా డయాబెటిక్ ఫుడ్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. జనవరి 20వ తేదీన మధిర పట్టణంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ నందు సాధారణ వ్యాధులపై వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు, ఈశిబిరంలో ఉచిత స్క్రీనింగ్ పరీక్షలు, డయాబెటిక్ ఫుడ్ కేర్‌పై అవగాహన, అవసరమైన వారికి డాప్లర్ టెస్ట్, మందులు పంపిణీ చేయనున్నట్లు, ఈ అవకాశాన్ని పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి సూపర్వైజర్, ఎఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సిబ్బంది సమయ పాలన పాటించాలి: జిల్లా వైద్యాధికారి



**ప్రజాపక్షం/భద్రాచలం:** వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలని జిల్లా వైద్యాధికారి డా.తుకారామ్ రాథోడ్ అన్నారు. మంగళవారం దుమ్ముగూడెం మండల పరిధిలోని పర్ణశాల, దుమ్ముగూడెం ప్రాథమి ఆరోగ్య కేంద్రాలను జిల్లా వైద్యాధికారి తుకారామ్ రాథోడ్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రి పరిసరాలను పరిశీలించిన ఆయన సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. సిబ్బంది రోగులకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందంచాలని సూచించారు. ఆపరేషన్ థియోటర్, రక్తపరీక్షా కేంద్రాలను పరిశీలించిన ఆయన ఆపరేషన్ థియోటర్లలోకి అసరమైన అత్యవసర మందులను ఆదుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ల్యాబ్‌లలో పరీక్షలు చేసే సిబ్బంది నిర్ధిష్టిమైన నిబంధనలు అనుసరించి రిపోర్టులు విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రుల వైద్యులు, సూపర్వైజర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## స్వీయ క్రమశిక్షణతోనే రోడ్డు ప్రమాదాల నివారణ

### 10 రోజుల పాటు రోడ్డు భద్రతపై అవగాహన : ఎస్‌పి




**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** రోడు ప్రమాదాల నివారణకు స్వీయ క్రమ శిక్షణ ఎంతో అవసరమని ఎస్‌పి రోహిత్ రాజ్ అన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా మంగళవారం కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని సుజాతనగర్‌లో పోలీస్, రవాణా, ఆరోగ్యశాఖ సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరైవ్, అలైవ్ కార్యక్రమంలో భాగంగా ప్రజలు స్వీయ రక్షణ ద్వారా రోడ్డు ప్రమాదాల భారిన పడకుండా ఉండొచ్చన్నారు. రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించడం ఎంతో ముఖ్యమని, వాహనాలు నడిపే సమయంలో నియమాలు ప్రతీ ఒక్కరూ పాటించాలన్నారు. ఇలా పాటించడం ద్వారా మన ప్రణాలతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా రక్షణ కల్పించినట్లు అవుతుందని చెప్పారు. వేగంగా వాహనాలు నడపడం, సెల్‌ఫోన్ మాట్లాడుతూ నడపడం, సిగ్నల్ దాటి వెళ్లిపోవడం, అధిక లోడ్‌తో వెళ్లడం వల్ల అనే నష్టాలు ఉంటాయని, ఇలాంటి సమయంలో ప్రమాదాలు జరిగినప్పుడు విలువైన ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులు రోడ్డు ప్రమాద నియమాలపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి రెహమాన్, ట్రైనీ ఆర్‌డిఓ మురళీ, జిల్లా రవాణాధికారి భూషితారెడ్డి, ఆర్‌టిసి డిఎం రాజ్యలక్ష్మీ , తహశిల్దార్ కృష్ణ, మోటార్ వాహనాల అధికారి వెంకట రమణ, వెంకట పుల్లయ్య, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిఐలు ప్రతాప్,శ్రీలక్ష్మీ , వెంకటేశ్వర్లు, సుజాతనగర్ ఎస్ఐ రమాదేవి, ఎస్ఐలు రమణారెడ్డి, ప్రవీణ్, రవి తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలు జీవిత భవిష్యత్తును నిర్దేశిస్తాయి

### సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం : దండి సురేష్

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** విద్య ఏ విధంగానైతే భవిష్యత్తుకు బాలు వేస్తుందో క్రీడలు సైతం ఆ సరసనసే నిలుస్తాయని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ అన్నారు. మంగళవారం ఏదులాపురంమున్సిపాలిటీపరిధిలోని తాళ్లేసితండలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పాలేరునియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...క్రీడలతో ఏర్పడిన స్నేహాలను జీవితంలో మంచి వైపు ప్రయాణం చేసేలా వినియోగించుకోవాలన్నారు. అంతేకానీ ఘర్షణల వైపు పోకుండా స్పోర్టీవ్‌గా తీసుకొని పోరాట పటిమను చూపించాలన్నారు. గ్రామీణ స్థాయి నుంచి కన బరిచే ప్రతిభ రాష్ట్ర, దేశ స్థాయికి తీసుకువెలుతుందన్నారు. అలాగే టోర్నమెంట్ ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కర్, వెంపటి సురేందర్, ఏఐవైఎఫ్ జిల్లా నాయకుడు మొహ్మద్ గౌస్‌పాషా, శాఖ సెక్రటరీ ధరావత్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అప్రమత్తతతోనే రోడ్డు ప్రమాదాల నివారణ

**ప్రజాపక్షం/చండ్రుగొండ :** అప్రమత్తతోనో రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని ఎస్ఐ శివ రామకృష్ణ, ఎంవిఐ అశోక్ అన్నారు. అరైవ్, అలైవ్ కార్యక్రమాల్లో మంగళవారం రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన రోడ్డు భద్రతా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపేవారు స్వీయ నిబంధనలు పాటించాలని చెప్పారు. రాష్‌డ్రైవింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, ఓవర్ లోడ్, ట్రాఫిక్ సిగ్నల్ జంప్ వంటివి చేయడం ద్వారా ప్రమాదాలు అధికంగా చోటు చేసుకుని ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని, తద్వారా కుటుంబాల్లో విషాదం నిండుకుంటుదని చెప్పారు. ట్రాఫిక్ నియమనిబంధనలపై వాహనదారులు అవగాహన పెంచుకోవాలని, రోడ్డుభద్రతను పాటించడం ద్వారా తమతో పాటు ఇతరులకు జరిగే ప్రమాదాలు అరికట్టవచ్చని చెప్పారు. వాహనాలకు తప్పని సరిగా నెంబరు ప్లేట్లు లైసెన్సు, ఇతర పేపర్లు ఉండాలని, తప్పని సరిగా హెల్మెట్, సీట్ బెల్టు పెట్టుకుని వాహనాలు నడపాలని సూచించారు. అనంతరం హాజరైన వారితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో రేపల్లెవాడ సర్పంచ్ ఇర్పా స్రవంతి, భోజ్యానాయక్, తుమ్మలపల్లి సురేష్, కాశీ, కొదుమూరి దయాకర్ రావు, వెంకట నారాయణ, గోవింద రెడ్డి, సత్తి నాగేశ్వరరావు, బుంగా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకునేలా గిరిజన మ్యూజియం

### ఆస్ట్రేలియా దేశస్తురాలు రాబిన్ జెపరి




**ప్రజాపక్షం/భద్రాచలం :** ఐటిడిఏ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గిరిజన మ్యూజియం ఆకట్టుకనేలా ఉందని ఆస్ట్రేలియా దేశస్తులు రాలు రాబిన్ జెపరి అన్నారు. మంగళవారం మ్యూజియాన్ని సందర్శించేందుకు స్థానికులతో కలిసి వచ్చిన ఆమె మ్యూజియం ఏర్పాటును చూసి ఆనందాన్ని వ్యక్తం చేశారు. గిరిజనుల సంస్కృతి సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు కట్టుబాట్లు పర్యాటకులను ఆకట్టుకునే విధంగా ఉన్నాయని, మూజియం రూపకల్పన, అమరిక బాగుందన్నారు. ఇక్కడ అమరిక ఆచార వ్యవహారాలు ఇట్టే కనులను ఆకట్టుకుంటున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మ్యూజియం నిర్వాహకులు వీరస్వాఇ, మాధవి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు శిక్షణ, ఉపాధి

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం:** జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు పలు రంగాల్లో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్స్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణను అందించి ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు న్యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ కే.వెంకటరాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 18 నుండి 35 సం.లు కలిగిన యువతీ యువకులు ఈ ఉచిత శిక్షణకు అర్హులన్నారు. సర్వేయర్, కన్‌స్ట్రక్షన్, ఎలక్ట్రీషన్, ప్లంబర్ జనరల్, పెయింటర్, డెకరేటర్ వంటి వాటిపై 90 రోజుల పాటు శిక్షణను అందించి నూటికి నూరు శాతం ఉపాధి కల్పిస్తామన్నారు. సర్వేయర్‌కు ఇంటర్ పాస్, ఐటిఐ పాసై ఉండాలని, కన్‌స్ట్రక్షన్, ఎలక్ట్రీషన్‌కు పదో తరగతి ఆ పైన, మిగతా వాటికి 7వ తరగతి ఆ పై చదువులున్న వారు అర్హులని తెలిపారు. శిక్షణా కాలంలో ఉచిత యూనిఫాం, షూ, హెల్మెట్, స్టేషనరీ ఇస్తారని, శిక్షణ అనంతరం న్యాక్ సర్టిఫికెట్ ఇస్తారని, ఉచిత భోజనంతో పాటు హాస్టర్ సదుపాయం ఉంటుందని చెప్పారు. అదే విధంగా గల్ఫ్ దేశాల్లో ఉద్యోగాలు చేసుకునేందుకు కూడా అవకాశం ఉంటుందన్నారు. శిక్షణా కాలంలో స్పోకెన్ ఇంగ్లీష్, సాఫ్ట్ స్కిల్స్, కంప్యూటర్ ట్రైనింగ్ కూడా ఇస్తారని, పూర్తి వివరాల కోసం యూత్ ట్రైనింగ్ సెంటర్, కొత్తగూడెం రోడ్, సుదిమళ్ల, ఇల్లెందు, 9849248650,98074674319 నెంబర్లను సంప్రదించాలని సూచించారు. ఆసక్తి గల వారు ఈనెల 9వ తేది లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## ఆయిల్‌పామ్ సాగు

# అగ్రస్థానంలో నిలవాలి




### సాగునీటి ఆకాంక్ష తీర్చాం


### పిల్లలను బాగా చదివించాలి

### సబ్ స్టేషన్, మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించిన మంత్రి తుమ్మల

**ప్రజాపక్షం/రఘునాథపాలెం :** జిల్లా అభివృద్ధితో పాటు రాష్ట్ర రైతాంగానికి అండగా ఉంటూ పలు కార్యక్రమాలను చేపడుతున్నామని మూడేళ్లలో ఆయిల్ పాం సాగులో తెలంగాణ అగ్రస్థానంలో నిలవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని వి.వెంకటాయపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన 33/11 కెవి సబ్ స్టేషన్, మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని సిపి సునీల్ దత్, అదనపు కలెక్టర్లు డా॥ పి. శ్రీజ, పి. శ్రీనివాసరెడ్డి లతో కలిసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించి జాతికి అంకితం చేశారు. అనంతరం మంచుకొండలో ప్రాజెక్టు నీటి డెలివరీ సిస్టం వద్ద పూలతో కృష్ణా నీటికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఘన స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సభలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ గతేడాది ఇదే రోజు మంచుకొండ ఎత్తిపోల పథకానికి శంకుస్థాపన చేశామని హామీ ఇచ్చిన మేరకు ఏడాది నాటికి సాగునీటిని విడుదల చేశామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌ల సహకారంతో లిఫ్ట్ పనులు సకాలంలో పూర్తి చేశామన్నారు. రఘునాథపాలెం మండలంలో అధికంగా గిరిజనులు, చిన్న, సన్నకారు రైతులు ఉన్నారని నాగార్జున సాగర్ ఎడమ కాలువపై లిఫ్ట్ ఏర్పాటు చేసి కృష్ణా జలాల ద్వారా సాగునీటి ఆకాంక్షను తీర్చామన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం పూర్తి చేసుకుంటే గోదావరి జలాలు పుష్కలంగా లభిస్తాయన్నారు. బుగ్గవాగు ప్రాజెక్టు పనులు పూర్తి చేసి గ్రావిటి ద్వారా మండలంలోని చెరువులను నింపుతామన్నారు. కృష్ణాజలాలు, బుగ్గవాగు జలాలు, వర్షాధార నీళ్లు, సీతారామ ప్రాజెక్టు ద్వారా మండలానికి నీళ్లు వస్తాయన్నారు. ఖమ్మం అర్బన్ ప్రాంతంలో ఉన్న ఈ ప్రాంతాన్ని ప్రత్యేకంగా రఘునాథపాలెం కేంద్రంగా మండలాన్ని ఏర్పాటు చేశామన్నారు. మండలంలో ఎంపిడివో, పోలీస్ స్టేషన్, తహసీల్దార్ ఇతర కార్యాలయాలను ఏర్పాటు చేశామన్నారు. మండలంలోనే యంగ్ ఇండియా స్కూల్, స్వామినారాయణ్ పాఠశాల, వైద్య కళాశాల నిర్మాణం చేపడుతున్నామన్నారు. రైతులు పంటల సాగుతో పాటు తమ పిల్లలను మంచిగా చదివించాలని సూచించారు. రాజమండ్రి, నాగపూర్, అమరావతి, హైదరాబాద్ ఎక్కడికి వెళ్లాలన్న రఘునాథపాలెం మండలం చుట్టు పక్కల ఉన్న జాతీయ రహదారుల మాత్రమే వెళ్లాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు,మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం కార్పోరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, ఎఎంసి ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, మాజీ ఎంఎల్‌సి బాలసాని లక్ష్మి నారాయణ, రైతు సంఘం నాయకులు నల్లమల వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మానుకొండ రాధాకిషోర్, కాంగ్రెస్ నగర అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, ఇరిగేషన్ ఎస్ఈ ఎం. వెంకటేశ్వర్లు, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాసాచారి, ఖమ్మం ఆర్డివో నర్సింహారావు, తహసీల్దార్ శ్వేత, ఎంపిడివో అశోక్‌కుమార్, ఆయా గ్రామాల సర్పంచులు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లను మంత్రి తుమ్మల సమక్షంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణగౌడ్ శాలువలతో సన్మానించారు.

## నియోజకవర్గ అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

### రూ.15కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన పొంగులేటి



**ప్రజాపక్షం/అశ్వారావుపేట :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మున్సిపాల్టీలో పట్టణాభివృద్ధిని మరింత వేగవంతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసిందని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. అశ్వారావుపేట మున్సిపాల్టీలో రూ.15 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు రామసహాయం రఘురామిరెడ్డి, ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో కలిసి మంగళవారం ఘనంగా భూమిపూజ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తోందన్నారు. పట్టణాలు, గ్రామాలు అన్న తేడా లేకుండా అన్ని ప్రాంతాలకు సమానంగా నిధులు కేటాయిస్తూ మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. మౌలిక వసతుల అభివృద్ధి ప్రాధాన్యతలో భాగంగా అశ్వారావుపేటలో అంతర్గత రహదారుల విస్తరణ, సిసి రోడ్ల నిర్మాణం, డ్రైనేజి వ్యవస్థ ఆధునీకరణ, తాగునీటి సరఫరా తదితర అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని మంత్రి వివరించారు. ఈ పనులు పూర్తయితే ప్రజలకు మరింత సౌకర్యవంతమైనజీవనం లభిస్తుందని పేర్కొన్నారు.

**సమన్వయంతో అభివృద్ధి : ఎంపి రామసహాయం**

ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు రామసహాయం రఘురామిరెడ్డి మాట్లాడుతూ.. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయంతోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. అశ్వారావుపేట ప్రాంతానికి అవసరమైన అదనపు నిధులు, అభివృద్ధి పథకాలు తీసుకురావడానికి తనవంతు కృషి చేస్తామని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండే అభివృద్ధి పనులే ప్రభుత్వ విజయానికి కొలమానం అని అన్నారు.

**ప్రజలకు ఇచ్చిన హామీలు నెరువేర్చుతున్నాం : ఎమ్మెల్యే జారే**

ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చి ప్రతి హామీని దశలవారీగా అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. అశ్వారావుపేట మున్సిపాల్టీ అభివృద్ధికి గతంలో ఎన్నడూలేనంతగా నిధులు మంజూరు చేయించామని తెలిపారు. భవిష్యత్‌లో కూడా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు తీసుకువచ్చి ప్రాంతాన్ని అన్ని రంగాల్లో ముందుకు నడిపిస్తామని తెలిపారు.

**అధికార పార్టీ సర్పంచ్‌లకు ఘన సన్మానం**

ఈ సందర్భంగా ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన అధికార పార్టీ సర్పంచ్‌లను మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపి రామసహాయం రఘురామిరెడ్డి, ఎమ్మెల్యే జారే ఆదినారాయణలు శాలువాలు కప్పి పుష్పగుచ్చాలు అందచేసి ఘనంగా సన్మానించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుని గ్రామాల అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, కార్పొరేషన్ చైర్మన్ మువ్వ విజయ్‌బాబు, గ్రంథాలయ చైర్మన్ వీరబాబు, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రం, మండల అధ్యక్షులు తుమ్మ రాంబాబు, కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్‌బాబు, బత్తుల అంజి, బొజ్జ నాయక్ పరుష వెంకట్, కోల లక్ష్మీ నారాయణ, ప్రమోద్, రమేష్, సత్యనారాయణ, పలువురు ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల ప్రతినిధులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

> బాలీవుడ్ నటి తాప్సీ పన్ను ఇటీవల హిందీ చిత్ర పరిశ్రమలో పెరుగుతున్న పబ్లిసిటీ సంస్కృతిపై తన అభిప్రాయాన్ని బహిరంగంగా వ్యక్తం చేశారు. గత రెండేళ్లలో బాలీవుడ్‌లో పిఆర్ వ్యూహాలు పూర్తిగా మారిపోయాయని, ఇప్పుడు ప్రమోషన్ అనేది కేవలం తమ సినిమా గురించి మాట్లాడటానికే పరిమితం కాకుండా, ఇతరులను తక్కువగా చూపించే స్థాయికి వెళ్లిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

# రీల్



## వెంకీతో అనిల్ సంబురాలు

చిరంజీవి హీరోగా వెంకటేష్ అతిథి పాత్రలో అనిల్ రావిపూడి దర్శకత్వంలో వచ్చిన చిత్రం ఇటీవల విడుదలై ఘన విజయం సాధించిన నేపథ్యంలో హీరో వెంకటేష్ ఇంట్లో సక్సెస్ సంబురాలు మొదలయ్యాయి. వెంకటేష్‌ను కలిసిన దర్శకుడు అనిల్ రావిపూడి, నిర్మాతలు సుస్మిత కొనిదెల, సాహు గారపాటి సంబరాలు జరుపుకున్నారు. ఒకరికొకరు కంగ్రాట్యులేషన్స్ చెప్పుకున్నారు. గతేడాది వెంకటేష్ తో సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో హిట్ కొట్టిన నేను ఈ సారి ఇద్దరు స్టార్స్‌తో కలిపి సినిమా హిట్ కొట్టడం చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా అనిల్ రావిపూడి అన్నారు. విడుదలైన అన్ని కేంద్రాల్లో విజయవంతంగా ప్రదర్శించబడుతోందని చెప్పారు. నా కెరీర్‌లో ఇదొక స్పెషల్ సక్సెస్ అని అన్నారు. అందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన వెంకటేష్ ఈ సినిమా సూపర్ సూపర్ హిట్ కావడం హ్యాపిగా ఉందని చెప్పారు. ప్రేక్షకులకు వినోదాన్ని పెంచడమే ప్రధానంగా ఈ సినిమా తీశారని అన్నారు.



## అందరినీ హ్యాపీగా నవ్వించాలనే తీశాం

– శర్వానంద్

శర్వానంద్ హీరోగా సంక్రాంతి ఎంటర్‌టైనర్ నారి నారి నడుమ మురారితో అలరించబోతున్నారు. నేడు గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కానుంది. ఈ సినిమా ట్రైలర్‌ను ఆత్రేయ పురంలో రిలీజ్ చేశారు. శర్వానంద్ రెండు డిఫరెంట్ టైమ్‌లైన్లలో, రెండు ప్రేమకథల్లో రెండు స్టైలిష్ లుక్స్‌లో కనిపించి తన కామిక్ టైమింగ్, డైనమిక్ షేడ్స్‌తో అదరగొట్టారు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో శర్వా మాట్లాడుతూ.. 'నారి నారి నడుమ మురారి' మంచి ఆత్రేయపురం పూతరేకులు లాంటి సినిమా అనే ట్యాగ్‌లైన్ పెట్టాలనిపించింది. ఇది నాకు చాలా ఇష్టమైన ఊరు. శతమానం భవతి ఇక్కడ చేశాను. దాదాపు మూడు నెలలు ఇక్కడే ఉన్నాను. మీ అందరి ప్రేమాభిమానానికి ధన్యవాదాలు. నేను మంచి సినిమాలు చేస్తానని నమ్మకం ఆడియన్స్‌లో వుండటం నాకు ఎంతో ఆనందాన్ని ఇస్తుంది. ఇది మీ అందరిని హ్యాపీగా నవ్వించాలని తీసిన సినిమా. అన్నిట్లోకి అద్భుతమైనది నవ్వు. ప్రతి ఇంట్లో నవ్వు ఎప్పటికీ ఇలానే ఉండాలి. అందరూ కూడా మా సినిమాకు వచ్చి ఆనందంగా నవ్వితే అదే మాకు పండగ. ఈ సినిమా టికెట్ ధరలని మేము పెంచడం లేదు. అందరికీ అందుబాటులో వున్న ధరలే వుంటాయి. అందరూ హ్యాపీగా వెళ్లి చూడండి. అందరికీ హ్యాపీ సంక్రాంతి అని చెప్పారు. హీరోయిన్ సాక్షి వైద్య మాట్లాడుతూ మా టీమ్ అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఇది మెమొరబుల్ జర్నీ. డైరెక్టర్ అబ్బరాజు అద్భుతమైన క్యారెక్టర్ రాశారు. నిత్య క్యారెక్టర్ చాలా స్పెషల్. షూటింగ్‌లో చాలా ఎంజాయ్ చేశాం.శర్వాతో నటించడం చాలా ఆనందంగా ఉంది. తప్పకుండా ఈ సినిమా మీ అందరిని ఎంటర్టైన్ చేస్తుంది. హీరోయిన్ సంయుక్త మాట్లాడుతూ ట్రైలర్ మీ అందరికీ నచ్చినందుకు చాలా హ్యాపీ. థియేటర్లో ఫ్యామిలీతో పాటు అందరూ ఎంజాయ్ చేసేలాగా ఈ సినిమా ఉంటుంది. నాకు దియా అనే క్యారెక్టర్ ఇచ్చినందుకు థాంక్యూ. ఇందులో ప్రతి సీన్ హిలేరియస్‌గా వుంటుందన్నారు.
రామ జోగయ్య శాస్త్రి మాట్లాడుతూ.. ఆత్రేయ పురంలో ఈ వేడుక జరగడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమా కథ విభిన్నంగా అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది. శర్వానంద్ గతంలో రెండుసార్లు సంక్రాంతికి వచ్చి మంచి విజయాలు నమోదు చేసుకున్నారు. ఈ సినిమాతో గట్టిగా ఒక హ్యాట్రిక్ కొట్టబోతున్నారని చెప్పారు.



డైరెక్టర్ మారుతి

## ప్రభాస్‌ను కొత్తగా చూపించా..

రెబల్ స్టార్ ప్రభాస్, మారుతీ కాంబినేషన్‌లో వచ్చిన 'రాజా సాబ్' మూవీ. ఈ నేపథ్యంలో 'రాజా సాబ్' సక్సెస్ హ్యాపీనెస్‌ను మారుతి ఇంటర్వ్యూలో షేర్ చేసుకున్నారు. ఈ సినిమాకు అన్ని వర్గాల ప్రేక్షకుల ఆదరణ దక్కుతోంది. సంక్రాంతి హాలీడేస్ బిగిన్ కాకముందే ఈ సినిమా 200కోట్ల రూపాయల మార్క్ టచ్ చేయడం హ్యాపీగా ఉంది. మా సినిమా ప్రేక్షకులకు నచ్చడం వల్లే బాక్సాఫీస్ వద్ద ఇంత హ్యూజ్ నెంబర్స్ క్రియేట్ చేస్తోంది. ఈ సంక్రాంతి హాలీడేస్‌లో మరింతగా మా మూవీకి ప్రేక్షకాదరణ దక్కుతుందని ఆశిస్తున్నాం. రీసెంట్‌గా ఓల్డ్ గెటప్ సీన్స్ యాడ్ చేశాక ఆయనకు మెసేజ్ చేశా, ఆ సీన్స్ అన్నీ పర్ఫెక్ట్‌గా సెట్ అయ్యాయని చెప్పారు. సంక్రాంతి మూడ్‌లో ఉంటారు కాబట్టి ప్రేక్షకులు అలాంటి ఒక లైటర్ వేన్ సినిమా ఎక్స్ పెక్ట్ చేసి ఉంటారు. ఈ కథలో బొమన్ ఇరానీ పాత్ర ఎంటరైనప్పటి నుంచి సైకలాజికల్‌గా టర్న్ అవుతుంది. ఆ సీన్స్ వెనక మేము అనుకున్న కాన్సెప్ట్ కొందరికి సులువుగా అర్థం కాకపోయి ఉండొచ్చు. హారర్ మూవీస్‌లో దెయ్యాన్ని చంపడం ఈజీ. ఎలాగైనా చంపొచ్చు. కానీ ప్రభాస్ లాంటి పాన్ ఇండియా హీరోతో ఒక క్యారెక్టర్ డిజైన్ చేసి సాదా సీదా హారర్ కామెడీ చేయొద్దనే ఇలా ఫాంటసీ, సైకలాజికల్ ఎలిమెంట్స్ యాడ్ చేసి బిగ్ స్కేల్ మూవీ చేశాం. రాజా సాబ్ సినిమాకు ఇంత భారీ కలెక్షన్స్ వస్తున్నాయంటే ప్రభాస్‌ని కొత్త జానర్‌లో యాక్సెప్ట్ చేసినట్లే కదా. బీ,సీ సెంటర్స్‌లో కూడా హౌస్ ఫుల్స్ పడుతున్నాయి. ఈ మూవీలో ప్రభాస్ క్యారెక్టర్‌నులో ఎక్స్ పెక్టేషన్స్‌లో ఉంచాలనే ఇంట్రో సీన్ నుంచి ప్రయత్నించాం. చిరంజీవితో సినిమా చేసే అవకాశం వస్తే నా లైఫ్ సర్కిల్ ఫుల్ అయినట్లు భావిస్తా అన్నారు.



## జపాన్‌లో 'పుష్ప 2' విడుదల

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కెరీర్‌లోనే అతిపెద్ద బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన 'పుష్ప 2: ది రూల్'. చిత్రం జపాన్‌లో సందడి చేయనుంది. ఈ సినిమాలో పుష్ప ఎంట్రీ ఫైట్ సీన్ జపాన్ నేపథ్యంలో సాగుతుంది. ఇందులో అల్లు అర్జున్ స్వయంగా జపనీస్‌లో డైలాగ్స్ చెప్పటం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ ఎలిమెంట్స్ ఇప్పుడు జపాన్ ప్రేక్షకుల్లో పుష్ప 2పై మరింత ఆసక్తిని పెంచాయి. పుష్ప 2 సినిమాను జపాన్‌లో 'పుష్ప కునిన్'గా 16న విడుదలవుతోన్న సందర్భంగా అల్లు అర్జున్ తన కుటుంబ సభ్యులతో కలిసి టోక్యో చేరుకున్నారు. తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ అందమైన నగరం ఉన్న ఫొటోను తీసి పోస్ట్ చేశారు. దీనికి సింపుల్‌గా టోక్యో అనే క్యాప్షన్ పెట్టారు. గీక్ పిక్చర్స్, షోచికు సంస్థలు మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్‌తో కలిసి పుష్ప మ్యాడ్‌నెస్‌ను జపాన్ సిల్వర్ స్క్రీన్స్ మీదకు తీసుకు వస్తున్నారు. ఇప్పటికే జపాన్ ప్రేక్షకులకు ఇండియన్ బ్లాక్ బస్టర్స్ సినిమాలకు మంచి ఆదరణ చూపారు. ఈ నేపథ్యంలో పుష్ప కునిన్ ఘన విజయం సాధిస్తుందని నిర్మాతలు నమ్మకంగా ఉన్నారు. ఈ చిత్రం ఈ నెల 15న జపాన్ థియేటర్లలో ప్రీమియర్స్‌గా ప్రదర్శితం కానుంది.



## అంతర్జాతీయ చలన-చిత్రోత్సవం

రెండు రోజుల పాటు హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో జరిగాను నిరి9 అంతర్జాతీయ చలన చిత్రోత్సవం మూడవ ఎడిషన్ ముగిసింది. ఈ ఫిలిం ఫెస్టివల్‌లో ఫీచర్ ఫిల్మ్స్, షార్ట్ ఫిల్మ్స్, డాక్యుమెంటరీ చిత్రాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిషోర్ హాజరయ్యారు. తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ సి.ప్రియాంక ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఇతర ప్రముఖులలో జాతీయ చలనచిత్ర అవార్డుల సీనియర్ డైరెక్టర్, చైర్మన్ వివిఎన్ ఆదిత్య; నటుడు, డైరెక్టర్ అశోక్ కుమార్, అజిత సురభి ఉన్నారు.

**ఫీచర్ ఫిల్మ్‌లు**

ఉత్తమ ఫీచర్ ఫిల్మ్: జుయ్‌ఫూల్
రెండవ ఉత్తమ ఫీచర్ ఫిల్మ్: ఘర్
మూడవ ఉత్తమ ఫీచర్ ఫిల్మ్: దాహిని – ది విచ్
జ్యూరీ ప్రత్యేక అవార్డు: కుహిపాత్
ఉత్తమ నటుడు (పురుషుడు): బిష్ణుఖర్గోరియా (ఆకాష్తేనునోదిర్ నామ్)
ఉత్తమ నటి(మహిళ): ఆకాంక్షయాదవ్ (ఘర్)
ఉత్తమ బాలనటులు: నిహార్కశ్యప్, సానిదుల్ ఇస్లాం, మణిక్ అలీ (కుహిపాత్)
ఉత్తమ దర్శకుడు: రాజేష్ టచ్‌రివర్ (దాహిని – ది విచ్) అవార్డులు అందజేశారు.

**లఘు చిత్రాలు**

ఉత్తమ లఘు చిత్రం: క్యారెక్టర్
రెండవ ఉత్తమ లఘు చిత్రం: అబశేషోత్
మూడవ ఉత్తమ లఘు చిత్రం: మనితశుభ్రం
జ్యూరీ ప్రత్యేక అవార్డు: చోరి
ఉత్తమ దర్శకుడు: హిమ జ్యోతితలుక్దార్ (ఇలిష్)
ఉత్తమ నటుడు (పురుషుడు): సన్నీ కవాలే (చోరి)
ఉత్తమ నటి (మహిళ): సీమా బారువా (అబశేషోత్) లకు అవార్డులను ప్రదానం చేశారు.

## 'వెంకీ పింకీ జంప్' ఆడియో రిలీజ్



విక్రమ్, రమ్య హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా 'వెంకీ పింకీ జంప్'. ఈ చిత్రాన్ని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఫిలింస్ బ్యానర్‌పై వెంకట్, బాబా నిర్మిస్తున్నారు. యూత్ ఫుల్ రొమాంటిక్ లవ్ స్టోరీతో దర్శకుడు అజయ్. యన్ రూపొందిస్తున్నారు. ఈ సినిమా ఆడియో రిలీజ్ ఈవెంట్ హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ దర్శకుడు వి.సముద్ర, బెజవాడ బేబక్క, ప్రముఖ దర్శకనిర్మాత సాయివెంకట్ ముఖ్య అతిథిలుగా హాజరై ఆడియో రిలీజ్ చేశారు. నటుడు సతీష్ మాట్లాడుతూ నేను ఈ చిత్రంలో తండ్రి పాత్రలో నటించాను. ఈ సినిమా నటుడిగా నాకు మంచి పేరు తెస్తుందన్నారు. బిగ్‌బాస్ ఫేమ్ బేబక్క మాట్లాడుతూ హీరో విక్రమ్ మాటల్లో నిజాయితీ కనిపిస్తోంది. ఈ మూవీకి ఆనంద్ రాజా చేసిన సాంగ్స్ చాలా బాగున్నాయి. హీరోయిన్ రమ్య బ్యూటిఫుల్‌గా ఉందన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ ఆనంద్ రాజా మాట్లాడుతూ.. ఈ చిత్రానికి మ్యూజిక్ అందించడంతో పాటు సాంగ్స్‌కు లిరిక్స్ రాశాను. వన్ టు త్రీ అనే సాంగ్ మీ అందరికీ బాగా నచ్చుతుంది. ఈ సినిమాను మీరంతా ఆదరిస్తారని కోరుకుంటున్నా అన్నారు.

## ఇది అసలు సిసలైన పండుగ సినిమా



మూడు వరుస ఘన విజయాలతో ప్రేక్షకుల హృదయాలలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న స్టార్ నవీన్ పొలిశెట్టి. సంక్రాంతికి వినోదాల విందుని అందించడానికి నేడు విడుదలకు సిద్ధమైన నేపథ్యంలో హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ కళాశాలలో ప్రీ రిలీజ్ వేడుకను ఘనంగా నిర్వహించారు. మిక్కీ జె మేయర్ స్వరకర్తగా వ్యవహరిస్తున్న 'అనగనగా ఒక రాజు' చిత్రం నుంచి మూడవ గీతంగా 'ఆంధ్ర టు తెలంగాణ'ను ఈ ప్రీ రిలీజ్ వేడుకలో ఆవిష్కరించడం విశేషం. 'ఆంధ్ర టు తెలంగాణ.. నువ్వు రమ్మంటే నేను రానా' అంటూ చంద్రబోస్ రాశారు. ఈ సందర్భంగా నవీన్ పొలిశెట్టి మాట్లాడుతూ.. 'జాతిరత్నాలు ప్రీ రిలీజ్ వేడుక కూడా ఈ వరంగల్ ప్రాంతంలోనే జరిగింది. ఇప్పుడు 'అనగనగా ఒక రాజు' ప్రీ రిలీజ్ వేడుక ఇక్కడ జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంది. నా ప్రతి సినిమాకి ప్రేక్షకులే మార్కెటింగ్ చేస్తుంటారు. ఈ క్రమంలోనే 'అనగనగా ఒక రాజు' కథ రాయడం జరిగింది. టీంలో ప్రతి ఒక్కరూ సినిమా కోసం ఎంతో కష్టపడ్డారు. మీరు ఏ నమ్మకంతో అయితే నా సినిమాలకు వచ్చి, వాటిని హిట్ చేశారో.. అదే నమ్మకంతో 'అనగనగా ఒక రాజు'కి టికెట్స్ బుక్ చేసుకోండి. మీనాక్షి చౌదరి మాట్లాడుతూ.. గత సంక్రాంతికి 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రంలో నేను పోషించిన 'మీను' పాత్రను మీరు ఎంతగానో ప్రేమించారు. అలాగే ఈ సంక్రాంతికి మీరు 'చారులత' పాత్రపై ప్రేమను కురిపిస్తారని ఆశిస్తున్నాను. మీ అందరిలాగే నేను కూడా ఈ సినిమా కోసం ఎంతగానో ఎదురుచూస్తున్నాను. సితార సంస్థ నాకు కుటుంబం లాంటిది. ఈ బ్యానర్ లో సినిమా చేయడం సంతోషంగా ఉంది. దర్శకుడు మారితో కలిసి పని చేయడం ఆనందంగా ఉంది.

## రెండేళ్లలో 9,572 ఉద్యోగాలు

(మొదటి పేజీ తరువాయి)

నియామక ప్రక్రియను ఇంత వేగంగా ఎప్పుడూ చేయలేదన్నారు. 2024 సెప్టెంబర్ 11న నోటిఫికేషన్ విడుదల చేయగా, 2025 నవంబర్ నాటికి నియామక ప్రక్రియను పూర్తి చేశామన్నారు. మొత్తం 23,323 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకాగా, 1257 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారని మంత్రి తెలిపారు. డిఎంఈ పరిధిలో 764, డిపిహెచ్‌లో 300, టివివిపిలో 180, ఎంఎన్‌జెలో 13 మందికి పోస్టింగ్స్ ఇచ్చామన్నారు. 'ఒకప్పుడు రోగి లక్షణాలను బట్టి వైద్యం చేసేవారు. కానీ నేడు రోగ నిర్ధారణ జరిగిన తర్వాతే చికిత్స ప్రారంభిస్తున్నారు. ల్యాబ్ టెక్నీషియన్లు ఇచ్చే రిపోర్టులే డాక్టర్లకు ప్రామాణికమని, వైద్య వ్యవస్థకు ల్యాబ్ టెక్నీషియన్లలే కళ్లు, చెవుల్లాంటి వారని, ఆఈ రిపోర్టుల్లో కచ్చితత్వం ఎంతో ముఖ్యమన్నారు. ఎన్‌ఎబిఎల్ ప్రమాణాలకు అనుగుణంగా ప్రభుత్వ ల్యాబ్స్‌ను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ల్యాబ్ టెక్నీషియన్లు తీసుకోవాలి' అని మంత్రి పేర్కొన్నారు.

### త్వరలోనే నూతన హెల్త్ పాలసీ

తెలంగాణను ఆరోగ్య రాష్ట్రంగా మార్చేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని మంత్రి పేర్కొన్నారు. త్వరలోనే నూతన హెల్త్ పాలసీని రూపొందించి, అమలు చేయబోతున్నామన్నారు. నిరుద్యోగుల ఆకాంక్షలను నెరవేరుస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం గత రెండేళ్లలో 70 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేసిందని మంత్రి గుర్తుచేశారు. ఒక్క ఆరోగ్య శాఖలోనే ఇప్పటి వరకు 9,572 పోస్టులను భర్తీ చేశామని, మరో 7,267 పోస్టుల నియామక ప్రక్రియ వివిధ దశల్లో ఉందని తెలిపారు. ఆర్థిక శాఖ అనుమతి ఉన్న మరో 996 పోస్టులకు త్వరలోనే నోటిఫికేషన్ విడుదల చేస్తామని, అదనంగా 2,344 పోస్టుల భర్తీకి ప్రతిపాదనలు పంపామని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలకు సేవ చేసే అవకాశం ఉన్న ఆరోగ్యశాఖను సిఎం రేవంత్ రెడ్డి తనకు ఇచ్చారని, ఈ శాఖకు మంత్రిగా ఉన్నందుకు తనకు చాలా ఆనందంగా ఉందని మంత్రి వెల్లడించారు.



గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో రూపొందించిన 'క్యాలెండర్-2026'ను హైదరాబాద్‌లోని మఖ్దూం భవన్‌లో సిపిఐ ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమావత్ అంజయ్య నాయక్, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు టంగుటూరి నరసింహారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటరాజ్యం, సంగారెడ్డి జిల్లా ఎఐటియుసి అధ్యక్షులు ఎం.ఎ రెహ్మాన్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి పిట్టల మల్లయ్య, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి సూదిని రంగారెడ్డి, ఖమ్మం జిల్లా సమితి సభ్యులు బానోతు మంగీలాల్, మేళ్లచెరువు రాజగోపాల్, ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వలీ ఉల్లా ఖాద్రీ, ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. ప్రజాపక్షం/హైదరాబాద్:

## మున్సిపల్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

### తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్, ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి)



ప్రజాపక్షం/హైదరాబాద్: జిహెచ్‌ఎంసి మున్సిపల్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్, ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ప్రధాన కార్యదర్శి కె.ఏసురత్నం డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే ఫిబ్రవరి నెలలో ఆందోళన కార్యక్రమాలను చేపడుతామన్నారు. రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్, ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ముఖ్య కార్యకర్తల అత్యవసర సమావేశం హైదరాబాద్‌లోని లోయర్ ట్యాంక్‌బండ్ ఎఐటియుసి కార్యాలయంలో మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పి.వెంకటయ్య అధ్యక్షత వహించగా,కె. ఏసురత్నం, యూనియన్ రాష్ట్ర కార్యదర్శులు వనంపల్లి జైపాల్ రెడ్డి, బొడ్డుపల్లి కిషన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏసురత్నం మాట్లాడుతూ.. జిహెచ్‌ఎంసి కార్పొరేషన్‌లో వివిధ మున్సిపాలిటీల నుంచి విలీనమైన కార్మికులకు జిహెచ్‌ఎంసి వేతనాలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిహెచ్‌ఎంసి కార్పొరేషన్‌లో పనిచేస్తున్న కార్మికులు పారిశుధ్యం, మలేరియా, ఇంజనీరింగ్, వివిధ విభాగాల్లో పని చేస్తున్న కార్మికులను స్కిల్డు, సెమీస్కిల్డ్, అని స్కిల్‌గా గుర్తించి కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు 11వ పిఆర్‌సి కాలం 2025 జూలై 22 వరకు కాల పరిమితి అయిపోయిందన్నారు. వేతన సవరణను వెంటనే చేయాలని, వేతన సవరణ జరిగే వరకూ తాత్కాలిక భృతి కింద రూ 6వేలను ఇవ్వాలని కోరారు. మరణించిన కార్మికుని కుటుంబానికి దహన సంస్కారాల ఖర్చుల నిమ్మితం రూ.30వేలను ఇవ్వాలన్నారు. వయసు పైబడి, అనారోగ్యానికి గురైన కార్మికులకు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌ను రూ.10 లక్షలు ఇవ్వాలని, ఎంటమాలజీ విభాగంలో చనిపోయిన వారి స్థానంలో వారి వారసులతో భర్తీ చేయాలని, కార్మికులకు అటెండెన్స్ ఎఫ్ ఆర్ ఎస్ తీసుకునే మొబైల్‌లను ఎస్.ఎఫ్.ఎ, ఈ.ఎఫ్.ఎలకు జిహెచ్‌ఎంసి సంస్థ నుండి ఫోను, బిల్లులు కూడా చెల్లించాలని అన్నారు. చనిపోయిన కార్మికులకు కోటి రూపాయల ఇన్సూరెన్స్ ఇస్తామని సిఎం ప్రకటించారని, దీనిని జిహెచ్‌ఎంసి సంస్థలో పనిచేసే వారికి కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్, ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ జిహెచ్‌ఎంసి హైదరాబాద్ అధ్యక్షులు కె.రవి కిషోర్, నాయకులు మద్దిలేటి, టి.ఆనంద్, లడ్డ లాల్, ఎ.రాజు, రంజిత్, రాజేష్, సుదర్శన్, ధర్మపురి, భూమేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో బిల్లు

(మొదటి పేజీ తరువాయి)

దోహదం చేస్తుందన్నారు. ఈ ఏడాది నవంబరులో ఎన్నికలు జరుగనున్న తరుణంలో ట్రంప్ అంతర్గతంగా ఎదుర్కొంటున్న సమస్యలను పక్కతోవ పట్టించేందుకే ఈ విధమైన చర్యలకు పాల్పడుతున్నారని డెమోక్రాట్లు విమర్శిస్తున్నారు. ఇదిలా ఉండగా గ్రీన్‌లాండ్ విలీనం బిల్లుపై రిపబ్లికన్ సెనేటర్ సన్నాహాలపై టాస్‌వార్తాసంస్థ ఒక కథనం ప్రచురించింది. బిల్లును అమెరికా కాంగ్రెస్ ఆమోదించే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయని తెలిపింది. గ్రోవ్ ట్రాక్ పోర్టల్ నివేదికను టాస్ ఉటంకించింది. విదేశీ వ్యవహారాల హౌస్ కమిటీ ఈ బిల్లును ఆమోదించే అవకాశాలు 10 శాతం కంటే తక్కువగా ఉన్నాయని ఆ పోర్టల్ తెలిపింది. ఫ్లోరిడాకు చెందిన రిపబ్లికన్ రాండీ ఫైన్ సోమవారం ఈ బిల్లును ప్రవేశపెట్టారు. దిగువసభ ఈ బిల్లును ఆమోదించే అవకాశాలు రెండూశాతం కంటే తక్కువగా ఉన్నాయని నివేదిక తెలిపింది. ఒకవేళ ఆమోదం పొందితే, అమెరికా అధ్యక్షుడికి విశేషాధికారాలు లభిస్తాయి. గ్రీన్‌లాండ్‌ను స్వాధీన చర్యలతోపాటు డెన్మార్క్ నాయకత్వంతో చర్చలకు కూడా ఆయనకు పూర్తి అధికారాలుంటాయి. ఈ దీవి స్వాధీనాన్ని ఎవ్వరూ అడ్డుకోలేరనీ, సైనిక బలాన్ని ఉపయోగిస్తామని కొద్దిరోజులుగా ట్రంప్ పదే పదే ప్రకటనలు చేస్తున్నారు.

## 25% అదనపు సుంకాలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రతినిధి మావో నింగ్ బీజింగ్‌లో పాత్రికేయులతో మాట్లాడుతూ, సుంకాలపై చైనా వైఖరి చాలా స్పష్టంగా ఉందన్నారు. ఈ సుంకాల యుద్ధంలో విజేతలంటూ ఎవరూ ఉండరని, చైనా తన స్వీయ ప్రయోజనాలను, చట్టబద్ధమైన హక్కులను దృఢంగా కాపాడుకుంటుందని ఆమె అన్నారు. వాస్తవం చెప్పాలంటే కొత్తగా విధించిన టారిఫ్‌ల ప్రకారం అమెరికాకు చెందిన కొనుగోలు దారులు చైనా వస్తువులకుగాను 72.5 శాతం సుంకాలు కట్టాల్సి వస్తుంది. అదేవిధంగా అమెరికాలో ఉన్న చైనా రాయబార కార్యాలయ ప్రతినిధి లియూ పెంగ్యూ ఎక్స్ వేదికగా పోస్టింగ్ పెడుతూ, ఎలాంటి చట్టవిరుద్ధమైన, ఏకపక్ష దీర్ఘకాలిక అక్రమ ఆంక్షలనైనా చైనా తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. చైనాకు ఉన్న చట్టబద్ధమైన హక్కులను, ప్రయోజనాలను కాపాడుకోవడానికి అన్ని చర్యలూ తీసుకుంటుందని పేర్కొన్నారు. బలవంతపు చర్యలు, ఒత్తిడి చర్యలు సమస్య పరిష్కారానికి పనిచేయవని, రక్షణవాదం ఈ చట్రంలో ఉన్న అందరికీ హాని కలిగిస్తుందని తన పోస్టింగ్‌లో పేర్కొన్నారు.

## మళ్లీ ఎదురుదెబ్బ

(మొదటి పేజీ తరువాయి)

నుండి ఎగుమతులు చేసే వ్యాపారులు అనేక సమస్యల్లో పడ్డారు. ఎగుమతి వ్యాపారం ఇప్పటికే నష్టాల్లో పడింది. భారతీయ సంప్రదాయ టీ ఉత్పత్తులకు ఇరాన్ మార్కెట్‌లలో మంచి గిరాకీ ఉంది. పులిమీద పుట్రలా ఇప్పుడు ఇరాన్‌కు టీ, బియ్యం ఎగుమతి చేసే భారత్ వ్యాపారులు కష్టాల్లో పడ్డారు. ఇరాన్‌లో డిసెంబరు 28వ తేదీ నుండీ ప్రారభమైన ప్రజాందోళన మహోధృతరూపం దాల్చి రాజకీయ సమస్యగా మారడంతో ఇరాన్‌కు ట్రంప్ సైన్యాన్ని కూడా తరలించాలనే ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచన చేసినప్పటికీ మళ్ళీ పునరాలోచనలో పడి ఈ విధంగా సుంకాల భారం వేశారు. టెహ్రాన్‌లో భారత రాయబార కార్యాలయం చెప్పిన సమాచారం ప్రకారం, బియ్యం, టీ, పంచదార, ఫార్మాస్యూటికల్స్, మానవ తయారీ స్టేపుల్ ఫైబర్స్ వంటి ఎగుమతులపై ఈ అదనపు సుంకాలభారం పడుతుంది. ఎకనామిక్ కాంప్లెక్సిటీ అబ్జర్వేటరీ ఇచ్చిన ఆన్‌లైన్ డేటా ప్రకారం, 2023లో భారత్ నుండి ఇరాన్‌కు మొత్తం 1.19 బిలియన్ డాలర్ల విలువైన ఎగుమతులు జరిగాయి. అదేసమయంలో భారత్‌కు ఇరాన్ నుండి 1.02 బిలియన్ డాలర్ల విలువైన దిగమతులు వచ్చాయి. 2023లో భారత్ నుండి ఇరాన్‌కు ప్రధానంగా బియ్యం,సోయాబీన్ ఆహారం, అరటిపళ్ళు ఎగుమతయ్యాయి. భారత్–ఇరాన్ మధ్య పురాతన చారిత్రక నాగరికతా సంబంధాలు ఉన్నాయి. రెండు దేశాల ప్రభుత్వాల మధ్య ఉన్నతస్థాయిలో సంబంధాలు కొనసాగుతూ ఉండటమే కాకుండా ప్రజలమధ్య కూడా సంబంధాలు కొనసాగుతున్నాయి. ఈ రెండు దేశాలు ఉమ్మడిగా అత్యంత ప్రతిష్టాత్మకమైన ఛాబహార్ ఓడరేవును అభివృద్ధిచేశాయి. ఇరాన్ దక్షిణతీరంలో ఇంధనపరంగా ఎంతో సంపద్వంతమైన ప్రాంతంలో ఈ ఓడరేవు అభివృద్ధి జరిగింది. 2015 మే నెలలో భారత్–ఇరాన్ మధ్య ఛాబహార్ ఓడరేవు అభివృద్ధి చేసేందుకు అవగాహనా ఒప్పందంపై సంతకాలు జరిగాయి. ఆ మేరకు ఈ రేవును అభివృద్ధి చేశారు. ఆ తర్వాత 2016లో భారత్–ఇరాన్–ఆఫ్గానిస్థాన్ మధ్య అంతర్జాతీయ రవాణా,రహదారి కారిడార్ ఒప్పందం జరిగింది. 2018 డిసెంబరులో ఇండియా పోర్ట్స్ గ్లోబల్ లిమిటెడ్ అనే భారతీయ కంపెనీ కూడా ఛాబహార్ పోర్టు కార్యనిర్వహణా బాధ్యతలు తీసుకుంది. 2024 మే నెలలో ఈ కంపెనీ పదేళ్ళకాలానికిగాను ఇరాన్‌లో రేవులు, సముద్ర సంస్థల కాంట్రాక్టు సంపాదించింది. అధికారిక గణాంకాల ప్రకారం ఈ రెండు దేశాలమధ్యా 2025 ఆర్థిక సంవత్సరంలో 1.6 బిలియన్ డాలర్ల విలువైన ద్వైపాక్షిక వస్తువాణిజ్యం జరిగింది. కానీ కరోనాకు ముందు ఈ వాణిజ్యం 15 బిలియన్ డాలర్ల వరకూ జరిగింది. 2019లో ఇరాన్ నుండి 12 బిలియన్ డాలర్ల ముడి చమురు దిగుమతికాగా, నాలుగు బిలియన్ డాలర్ల మేరకు ఎగుమతులు జరిగాయి.




Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at Plot No 302, Venkata Sai Towers, Nehrunagar, KHAMMAM 507 002 Telangana State. RNI TELTEL /2018/76759, **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com